
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-9-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 213, పేజీలు : 10+4 వెల : 6.50


విశ్వాస పరీక్షలో నెగ్గిన కేజ్రీవాల్
వాణిజ్య ఎల్పీజి ధర తగ్గింపు
5లో

## నాయకత్వంపై ఎన్నికల వేళ
# నిర్ణయం
## దాడులు ఆగాలంటే సిబిఐకి ఇచ్చిన అనుమతిని ఉపసంహరించాలి


పాట్నాలో సిఎం కెసిఆర్, బీహార్ సిఎం నితీష్ కుమార్

### దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్న కేంద్రం
### బీహార్‌లో అమరవీరుల కుటుంబాలకు చెక్కులను అందజేసిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు1:** కేంద్రంలోని బిజెపి సర్కార్‌ను సాగనంపాల్సి ఉందని తెలంగాణ సిఎం కెసిఆర్ అన్నారు. బిహార్ పర్యటనలో భాగంగా పట్నాలో సిఎం నితీశ్‌కుమార్‌తో కలిసి కెసిఆర్ మీడియాతో మాట్లాడారు.8 ఏళ్ల ప్రధాని మోడీ పాలనలో దేశం పూర్తిగా నష్టపోయిందని విమర్శించారు. భారత్ ఏ రంగంలోనూ ప్రగతి సాధించలేదని... డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ దారుణంగా పతనమైందన్నారు. రూపాయి విలువ ఈ స్థాయిలో ఎన్నడూ పతనం కాలేదని చెప్పారు. దేశంలోని రైతులు,పేదలు,మహిళలు... ఇలా ఏ ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వం చేసేందేమీ లేదన్నారు. దేశంలోని నదుల్లో 70వేల టిఎంసీల నీరు అందుబాటులో ఉందని, సమృద్ధిగా జలాలు ఉన్నా జల యుద్ధాలు అగడం లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, ధరలు పెరిగి పేదల ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. దేశంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయని, దేశ ప్రజలకు కనీసం తాగునీళ్లు ఇవ్వడం లేదన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోనూ తాగునీరు,విద్యుత్ సమస్యను పరిష్కరించలేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల హామీ ఏమైందన్నారు. సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని, దేశంలో వనరులు సమృద్ధిగా ఉన్నా.. వినియోగించుకోవడం లేదన్నారు. బేటీ బచావో.. బేటీ పడావో.. నినాదం ఉన్నా.. అత్యాచారాలు ఆగడం లేదన్నారు. దేశాన్ని ఏం చేయాలనుకుంటున్నారు? అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం మంచి చేస్తే రైతులు ఎందుకు ఉద్యమిస్తారు? మంచి దేశాన్ని నాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు. మేక్ ఇన్ ఇండియా నినాదం పేరుకు మాత్రమే, వస్తువులు ఇతర దేశాల నుంచి దిగుమతి చేస్తున్నారని సిఎం కెసిఆర్ అన్నారు. బిజెపి వ్యతిరేక శక్తులు ఏకం కావాలని, రొటీన్ ప్రభుత్వాలు వద్దని, భారత్‌ను మార్చే ప్రభుత్వం కావాలని పిలుపునిచ్చారు. బిజెపి పాలనలో దేశం తీవ్రంగా నష్టపోయిందని,అబద్దాలతో పాలన సాగిస్తున్నారని,విపక్షాలను ఏకం చేసే విషయమై నీతీశ్‌తో చర్చించానని, విద్వేషాలు సృష్టించే శక్తులు దేశానికి క్షేమకరం కాదన్నారు. చైనాతో పోలిస్తే,మనం ఎక్కడ ఉన్నాం,విద్వేషం పెరిగితే దేశానికి నష్టమని చెప్పారు. ప్రతిష్ఠాత్మక సంస్థ ఎల్ఐసీని ప్రైవేటీకరణ చేస్తారా? రైల్వే ఎయిర్‌పోర్టులు... ఇలా అన్నీ ప్రైవేటీకరిస్తున్నారని రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు... చేశారా? నితీశ్ కూడా బిజెపి ముక్త్ భారత్ ≫2

### పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్న ఒకే ఒక్కడు కెసిఆర్: నితీష్
7లో

# దైన్యంలో రైతులు

### రైతు ఆత్మహత్యల్లో తెలంగాణ నాలుగోస్థానం
### ప్రాజెక్టుల పేరిట వారి భూములు లాక్కొంటున్నారు
### ఎదిరించిన రైతులను జైళ్లలోకి తోస్తున్నారు
### కెసిఆర్ మాటలు నితీష్‌కుమార్ వినలేకపోయారు
### కెసిఆర్ పాలనపై నిర్మలా సీతారామన్ ధ్వజం


గురువారం కామారెడ్డిలో కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్

**కామారెడ్డి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలుచేస్తున్న రైతాంగ వ్యతిరేక విధానల వల్లే నేడు తెలంగాణలో రైతులు అత్యంత దైన్యస్థితిలో ఉన్నారని, అప్పుల బాధలు తట్టుకోలేక అత్మహత్యలు చేసుకుంటున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి, జహీరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త నిర్మలా సీతారామన్ అన్నారు. రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే తెలంగాణ నాల్గవ స్థానంలో ఉందంటే ఇక్కడ రైతులు ఎదుర్కొంటున్న దీనావస్థ అర్థం చేసుకోవచ్చని ఆమె అన్నారు. మూడు రోజుల పర్యటన కోసం జిల్లాకు వచ్చిన మంత్రి సీతారామన్ పలు గురువారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమె ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పనితీరుపై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అత్యంత దుర్భర పరిస్థితులను రైతులు ఎదుర్కొంటూ ఉంటే సమాధానం ఇవ్వలేక దేశం పట్టుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీని పూర్తి చేయకపోవడం, అమలులో అనేక లోపాలు ఉండటంతో రైతులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో వేలాది ఎకరాలను బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నారని, దీనిని ఎదిరిస్తే రైతులపై కేసులు పెట్టి జైళ్లకు తరలిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. భూనిర్వాశితులకు అందాల్సిన ఆర్థిక సహాయం అందడం లేదని, పరిహారం కోసం రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆమె వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం పెద్ద కుంభకోణమని ఆమె విమర్శించారు. ఈ ప్రాజెక్ట్‌ను 38 వేల 500 కోట్ల రూపాయలతో నిర్మించడానికి అంచనా వ్యయం రూపొందించారని. అనంతరం కమీషన్ల కోసం నిర్మాణ వ్యయం గణనీయంగా పెంచుకుంటూ వెళ్లారని అన్నారు. దీనితో నిర్మాణానికి ఏకంగా లక్షా 20 వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వినియోగించారని ఆమె విచారం వ్యక్తం చేశారు. ఇందులో అధిక భాగం కేవలం కమీషన్ల కోసమే ఖర్చు చేశారని ఆమె వివరించారు. కేంద్రం నిరుపేదల కోసం, రైతుల కోసం ఎన్నో పథకాలు అమలుచేస్తోందని, రాష్ట్రాలకు వేల కోట్ల రూపాయలు అందిస్తోందని ఆమె అన్నారు. అయితే తెలంగాణలో ఈ నిధులను సక్రమంగా వినియోగించుకోవడం లేదని ఆమె విమర్శించారు. కేంద్ర పథకాల పేర్లను మార్చి వాటిని రాష్ట్రం అమలుచేస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేసి మోసం చేస్తోందని ఆమె అన్నారు. గత 8 సంవత్సరాల్లో కేంద్రం తెలంగాణకు ఉపాధి హామీ పథకం అమలుకోసం సుమారు 20 వేల ≫2

## కెసిఆర్ కుటుంబాన్ని ఎవరూ
# రక్షించలేరు
### మునుగోడు ఉపఎన్నిక ఎప్పుడు వచ్చినా సిద్ధమే
### తెలంగాణ సంపద బీహార్‌కు దోచిపెడుతున్నారు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ తెలంగాణ డబ్బులు తెచ్చి ఇతర రాష్ట్రాల్లో పంచుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబం చేతిలో 15 శాఖలు ఉన్నాయని, ఆ కుటుంబం మారితేనే తెలంగాణ బాగుపడుతుందని అన్నారు. తెలంగాణ సంపదను బిహార్‌కు దోచిపెడుతున్నారని, సిఎం కెసిఆర్‌ఏ ముఖం పెట్టుకుని బిహార్‌లో పర్యటించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మట్లాడారు. పలు రాష్ట్రాల్లో సిఎం కెసిఆర్ పర్యటిస్తూ కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. దేశానికి కల్వకుంట్ల కుటుంబమే దిక్కని గొప్పలు చెబుతున్నారన్నారు. కెసిఆర్ ఏ ప్రచారం చేసినా ఏ ఒక్క రాష్ట్రం కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఆయన వ్యవహారం చూసిన నాయకులు నవ్వుకుంటున్నారన్నారు. బిహార్ సిఎం నితీశ్ లేని వెళ్తుంటే కూర్చోమని కెసిఆర్ ప్రాధేయపడ్డారన్నారు. నాయకులందరిని కెసిఆర్ ఏవిధంగా ఏకం చేస్తారో తెలియడం లేదన్నారు. తెలంగాణ పూర్తిగా అభివృద్ధి చెందినట్లు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ నమూనా దేశానికి ఆదర్శమని చెబుతున్నాన్నారు. తెలంగాణలో కెసిఆర్ నియంతృత్వ కుటుంబపాలన సాగిస్తున్నారన్నారు. కెసిఆర్ నియంతృత్వ పాలన దేశమంతా అమలు చేస్తారా? సమస్యలు చెప్పుకునేందుకు సిఎం అందుబాటులో ఉండదన్నారు. నెలలో 15 రోజులు ఫాంహౌజ్‌లో ఉండడమే తెలంగాణ మోడలా? బిజెపిని విమర్శించే నైతిక హక్కు కెసిఆర్‌కు లేదు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత మతకలహాలు తగ్గాయన్నారు. కెసిఆర్ తెలంగాణను వదిలేసి ఇతర రాష్ట్రాల్ల ఎందుకు పర్యటిస్తున్నారు చెప్పాలన్నారు. గతంలో బిహారం గురించి కెసిఆర్ విమర్శలు చేశారన్నారు. ఇప్పుడేమో తెలంగాణ సంపదను దోచిపెడుతున్నారన్నారు. పావలా పన్ను కట్టి రూపాయి దోచుకుంటున్నారని విమర్శించారు. కెసిఆర్ ఏ ముఖం పెట్టుకుని బిహార్ పర్యటించారో స్పష్టం చేయాలన్నారు. మేకిన్ ఇండియాకు కేంద్రం ప్రాధాన్యత ఇస్తుందని, వైద్య పరికరాల దిగుమతి తగ్గించి ఎగుమతికి కృషి చేస్తున్నామన్నారు. బొమ్మల దిగుమతి తగ్గించి తగ్గించి దేశీయ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇతర రాష్ట్రాలతో పాటు మునుగోడు ఉప ఎన్నిక ఉంటుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఎప్పుడు ఎన్నిక వచ్చినా సిద్ధమేనని అన్నారు. హామీల విషయంలో కేంద్రాన్ని ప్రశ్నిస్తున్న కెసిఆర్ ఎనిమిది సంవత్సరాలలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎన్ని కట్టారని ప్రశ్నించారు. హిందూ దేవుళ్లను కించపరిచినా మునావర్ షోలను అనేక రాష్ట్రాలు నిషేదిస్తే కెసిఆర్ సర్కార్ మాత్రం రాష్ట్రానికి ప్రత్యేకంగా ఆహ్వానించడం సిగ్గు చేటు అన్నారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకుందాం అంటే సిఎం అందుబాటులో ఉండరన్నారు. మోడీ ది ≫2

# కు.ని ఆపరేషన్లకు బ్రేక్
### డిపిఎల్ కాకుండా ఇతర విధానాల్లో కొనసాగింపు
### జిల్లా ఆసుపత్రులు, అనుబంధ మెడికల్ కాలేజీల్లో ఓకే
### ఇబ్రాహీంపట్నం ఘటనపై నివేదిక కోరిన గవర్నర్ తమిళిసై



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు1:** కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సల సమయంలో వైద్యులు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నలుగురు మహిళలు ప్రాణాలు కోల్పోవడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఇక రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ శస్త్రచికత్సల క్యాంపులను తాత్కాలికంగా నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని సివిల్ ఆసుపత్రి(సామాజిక ఆరోగ్య,పౌష్టికాహార కేంద్రంలో డబుల్ పంక్చర్ లాప్రోసోకపీ(డీపీఎల్) విధానంలో ఈనెల 25న 34 మందికి మహిళలకు శస్త్రచికిత్సలు నిర్వహించారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్న నలుగురు మహిళలు మృతి చెందడంతో పాటు పలువురు అస్వస్థతకు గురైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. మృతులకు సంబంధించిన పోస్టుమార్టం రిపోర్డుతో పాటు ఘటనపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ నివేదికతో పాటు ఈ ఘటనపై సమగ్ర నివేదిక వచ్చే వరకు ప్రత్యేక క్యాంపుల్లో డీపీఎల్ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను నిలిపివేయాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. నివేదికల ఆధారంగా భవిష్యత్తులో క్యాంపుల నిర్వహణపై నిర్ణయం తీసుకోనున్నట్లు పేర్కొంది. అయితే రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను నిలిపివేయలేదని వైద్య, ఆరోగ్య శాఖ ప్రకటించింది. డీపీఎల్ విధానంలో కాకుండా ఇతర విధానాల్లో కుటుంబ నియంత్రణ సర్జరీలు యధావిధిగా కొనసాగుతాయని తెలంగాణ వైద్య, విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ చెప్పారు. ఇదిలా ఉండగా, జిల్లా ఆసుపత్రుల్లో, అనుబంధ మెడికల్ కాలేజీల్లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల నిర్వహణకు అనుమతిఇ ఇచ్చినట్లు సమాచారం. ఒక్కో ఆసుపత్రిలో రోజుకు 15కు మించి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయకూడదని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలిసింది.కాగా, ఇబ్రాహీంపట్నం ఘటనపై ప్రభుత్వం నుంచి గవర్నర్ తమిళిసై సౌందరాజన్ సమగ్ర నివేదిక కోరినట్లు సమాచారం.

## వ్యవసాయ, అనుబంధ విభాగాల్లో
# పోస్టుల భర్తీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుతం ఉద్యోగాల భర్తీ జాతర జరుగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో వరుసగా నోటిఫికేషన్లు విడుదలవుతున్నాయి. ఇప్పటికే పలు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. తాజాగా వ్యవసాయ శాఖ, దాని అనుబంధ శాఖల్లో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను భర్తీ చేసేందుకు ఆర్థిక శాఖ గురువారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల కానుంది. ప్రధానంగా వ్యవసాయ శాఖలో 199 గ్రేడ్-2 ఏఈఓ పోస్టులు, 148 ఏఓ పోస్టుల భర్తీకి అనుమతి ఆర్థిక శాఖ ≫2


## 50 మందికి ఉత్తమ ఉపాధ్యాయ
# అవార్డులు
### 10 మంది హెడ్మాస్టర్లు, ప్రిన్సిపాల్స్
### 19 మంది స్కూల్ అసిస్టెంట్లు, పిఇటిలు

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 50 మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. వారిఒ 10 మంది హెడ్మాష్టర్లు, ప్రిన్సిపాల్స్ ఉన్నారు. 19 మంది స్కూల్ అసిస్టెంట్లు(ఎస్ఏ), ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్(పీఈటీ) ఉన్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. హెడ్మాష్టర్లు, ఎస్ఏలతోపాటు ≫2

# టీఆర్ఎస్‌కు సిపిఎం మద్దతు
### మునుగోడుపై నిర్ణయం: తమ్మినేని


గురువారం హైదరాబాద్‌లో మీడియాతో తమ్మినేని


**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకే మద్ధతు ఇవ్వాలని నిర్ణయించినట్టు సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఈ మద్ధతు కేవలం మునుగోడు ఉప ఎన్నిక వరకు మాత్రమేనని స్పష్టం చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడించడం కోసమే పార్టీ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను తమ్మినేని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డితో కలిసి సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో గురువారం మీడియాతో మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికపై రాష్ట్ర కమిటీ, కార్యదర్శివర్గంలో చర్చించి పార్టీ పొలిట్‌బ్యూరోతో సంప్రదించి టీఆర్ఎస్‌కు మద్ధతు ఇవ్వాలని నిర్ణయించినట్టు తమ్మినేని తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించడం లేదని, నియోజకవర్గ అభివృద్ధి కోసమే రాజీనామా చేస్తున్నట్టు రాజగోపాల్‌రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. కానీ అసలు కారణం అది కాదని.. కేవలం సాకు మాత్రమేనని తమ్మినేని విమర్శించారు. మునుగోడు సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అసలు విషయాన్ని ప్రకటించారని.. రాజగోపాల్‌రెడ్డి గెలిచిన నెల రోజుల్లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొడ తామన్నారని తమ్మినేని గుర్తుచేశారు. పూర్తి మెజారిటీతో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎలా ≫2


## కరోనా సమాచారం
**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 60.83 కోట్లు
మరణాలు-64.96 లక్షలు
**దేశంలో**
తాజా కేసులు - 7,946
మరణాలు - 37
**రాష్ట్రంలో కొత్తగా**
**159 కేసులు**
మృతులు జీరో
2లో

### సోవియట్ సంస్కరణల రూపశిల్పి మిఖాయిల్ గోర్బచేవ్ కన్నుమూత
5లో

## డిస్కంల మొండి బకాయిలు
# రూ.25 వేల కోట్లు!
### ఎగవేతకు పాల్పడుతున్న ప్రభుత్వ శాఖలు
### వసూళ్లపై విద్యుత్ ఉన్నతాధికార్ల ఉదాశీనత

**హైదరాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) వ్యవహరిస్తున్న తీరు విమర్శల పాలవుతోంది. సామాన్యులకు ఒక రూలు, ప్రభుత్వ శాఖలకు ఇంకో రూలు అమలు చేస్తూ విద్యుత్ పంపిణీ సంస్థలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నాయి. నిర్థిష్ట సమయానికి కరెంట్ బిల్లు చెల్లించకపోయినట్లయితే ఎటువంటి నోటీసులు లేకుండానే వారి కనెక్షన్ కట్ చేసి విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్న అధికారులు వివిధ ప్రభుత్వ శాఖలు వేల కోట్ల రూపాయల మేర మొండి బకాయిలు పడుతున్నా వాటిపై ఎటువంటి చర్యలూ తీసుకోకుండా ఉన్నతాధికారులు ఉదాశీన వైఖరి అవలంబిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నష్టాల్లో మునిగిపోతున్నా, సంస్థ ఉద్యోగులకు వేతనాలు సకాలంలో చెల్లించలేని దుస్థితి ఉన్నా వివిధ ప్రభుత్వ శాఖలు చెల్లించాల్సిన కరెంట్ బకాయిలను మాత్రం వసూలు చేయకుండా చోద్యం చూస్తున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల నుండి సుమారు 25వేల కోట్ల రూపాయల వరకూ డిస్కంలకు బకాయిల రావాల్సి ఉన్నట్లుఅంచనా. ప్రధానంగా మున్సిపల్, వాటర్ బోర్డు, నీటిపారుదల, పంచాయితీరాజ్‌ల నుండే భారీగా సుమారు 17 వేల కోట్ల రూపాయల చొప్పున తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు కరెంట్ ≫7


కేరళలోని కొచ్చిలో గల శంకరాచార్య జన్మభూమి క్షేత్రంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రధాని మోడీ

## రాజాసింగ్‌కు మరికొంత వ్యవధి!
### బిజెపి క్రమశిక్షణ కమిటీకి భార్య ఉషాబాయి లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు1:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వివరణ ఇచ్చేందుకు మరికొంత సమయం ఇవ్వాలని ఆయన సతీమణి ఉషాభాయి బిజెపి అధిష్ఠానానికి లేఖ రాశారు.. బిజెపి క్రమశిక్షణ కమిటీ.. రాజాసింగ్‌ను సస్పెండ్ చేస్తూ ఎందుకు బహిష్కరించకూడదో పది రోజుల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఈ గడువు రేపటితో ముగియనున్నందున బిజెపి క్రమశిక్షణ కమిటీకి ఉషాభాయి లేఖ రాశారు. రాజాసింగ్ జైలులో ఉన్నారని, ఆయన సమాధానం చెప్పేందుకు ఇచ్చిన 10 రోజుల సమయం శుక్రవారం(సెప్టెంబర్ 2)తో ముగియనుండగంతో ఇంకా సమయం ఇవ్వాలని కోరారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను ఇటీవల పీడీ చట్టం కింద ≫2



వినాయక చవితి సందర్భంగా కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ నివాసంలో గణేశ పూజలు చేస్తున్న ప్రధాని మోడీ

## మంత్రి పీయూష్ గోయెల్ ఇంట్లో ప్రధాని మోడీ గణేశపూజలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రధానిమోడీ గణపతిపూజల్లో పాల్గొన్నారు. కేంద్ర వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్ నివాసానికివెళ్లి ఆయన స్వయంగా పూజల్లో పాల్గొన్నారు. మంత్రి నివాసంలో ఏర్పాటుచేసిన వినాయకుడిని దర్శించి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా లంబోదరునికి ప్రధాని స్వయంగా తన చేతులతో హారతి ఇచ్చారు. లేతపసుపు, కాషాయ రంగును పోలిన కుర్తా, తెల్లటి ధోవతిని ప్రధాని ధరించారు. కాషాయరంగు అంగవస్త్రాన్ని భుజంపై ధరించారు. పూజలో పాల్గొనడానికి ముందు పియూష్‌గోయల్ నివాసం వద్దకు చేరుకున్న ప్రధాని పండుగ శుభాకాంఓలు తెలిపారు. పూజకు సంబంధించిన ఫోటోలను ప్రధాని స్వయంగా తన ట్విట్టర్ పేజీలో పోస్టుచేసారు. గణేశ్‌చతుర్థి పర్వదినం నాడు తన సహచరుడు పియూష్ గోయల్ నివాసంలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యానని, భగవాన్ శ్రీగణేశ్ ఆశీస్సులు ఎల్లవేళలా మనకు ఉండాలని ప్రధాని ట్వీట్ చేసారు.

# టిఆర్‌ఎస్‌కు సిపిఎం మద్దతు

≫ పడగొడతారని తమ్మినేని వీరభద్రం ప్రశ్నించారు. ఈడీ, సీబీఐని ప్రయోగించి ఎమ్మెల్యేలను లొంగదీసుకుంటారని విమర్శించారు. దేశవ్యాప్తంగా వక్రమార్గంలో బీజేపీ పాలన సాగుతోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను రాజ్యాంగ సంస్థలైన సీబీఐ, ఈడీ, ఐటీ, సుప్రీంకోర్టును సైతనం రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం వాడుకుంటుందని తమ్మినేని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్, టీఆర్‌ఎస్ మధ్యే పోటీ ఉందని తమ్మినేని చెప్పారు. రాజకీయ పరిస్థితుల్లో మార్పు రావాలని టీఆర్‌ఎస్, బీజేపీ మధ్య పోటీ ఉండాలంటూ కాషాయ పార్టీ కోరుకుంటున్నదని అన్నారు. అయితే ప్రస్తుతం మునుగోడులో రెండోస్థానంలో ఉన్న కాంగ్రెస్ మూడో స్థానానికి పడిపోయే అవకాశముందన్నారు. టీఆర్‌ఎస్, బీజేపీ మధ్య పోటీ ఉన్నందున తాము ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. బీజేపీ వ్యతిరేక శక్తులన్నింటినీ సీఎం కేసీఆర్ ఏకం చేస్తున్నారని అన్నారు. తమకు బీజేపీయే ప్రధాన రాజకీయ శత్రువని తమ్మినేని స్పష్టం చేశారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ.. మత విద్వేషాలను పెంచుతున్నదని విమర్శించారు. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు బీజేపీ ప్రమాదాన్ని తక్కువగా అంచనా వేస్తున్నాయని అన్నారు. మునుగోడు ఉప ఎన్నిక వ్యూహంపై సీపీఐతో చర్చించినట్టు తమ్మినేని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికతోపాటు రాబోయే సాధారణ ఎన్నికల్లోనూ సీపీఐ టీఆర్‌ఎస్‌తో కలిసి పనిచేస్తామని చెప్పిందని గుర్తు చేసిన తమ్మినేని.. తాము మాత్రం కేవలం మునుగోడు ఉప ఎనినక వరకే టీఆర్‌ఎస్‌కు మద్ధతు ఇస్తామని స్పష్టం చేశారు. సాధారణ ఎన్నికల నాటికి అప్పటి రాజకీయ పరిణామాలు, బీజేపీ ప్రమాదం వంటి అంశాలను బట్టి అప్పుఢు నిర్ణయం తీసుకుంటామని తమ్మినేని తెలిపారు. టీఆర్‌ఎస్‌కు మద్ధతు ఇచ్చినంత మాత్రాన ప్రజా సమస్యలపై పోరాటం ఆగదని స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, వీఆర్‌ఏల సమస్యలు, ఆర్టీసీ కార్మికుల సమస్యలు, దళితబంధు, మూడెకరాల భూమి, పోడు భూమి, ఉద్యోగ ఖాళీల భీర్తి, మూసి ప్రక్షాళన వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తామన్నారు. పోడు సమస్య పరిష్కారం కోసం భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు పోడు పాదయాత్ర చేపడతామన్నారు.

## పోస్టుల భర్తీ

≫ అనుమతి ఇచ్చింది. ఇందులో భాగంగా ఉద్యానవన శాఖలో 21 హార్టీకల్చర్ ఆఫీసర్ పోస్టుల భర్తీ చేయనుంది. అలాగే సహకార శాఖలో 63 అసిస్టెంట్ రిజిస్ట్రార్, 36 జూనియర్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు ఉన్నాయి. అంతేకాకుండా పశుసంవర్ధక శాఖలో 183 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, 99 వెటర్నరీ అసిస్టెంట్‌తో సహా 294 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చింది. ఇక విత్తన ధృవీకరణ సంస్థలో 19 సీడ్ సర్టిఫికేషన్ అధికారులు, 6 ఆర్గానిక్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి మంజూరు చేసింది.

## ఉపాధ్యాయ అవార్డులు

≫ 10 మంది ఎస్‌జీటీలు, టీజీటీలు ఉన్నారు. లెక్చరర్ విభాగంలో ఒకరు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. 10 మందికి పోర్ రన్నర్స్ ప్రత్యేక కేటగిరీలో అవార్డులను ప్రకటించారు. వీరికి ఉపాధ్యాయ దినోత్సవం అయిన సెప్టెంబర్ 5న అవార్డులను ప్రధానం చేయనున్నారు.

## ఎవరు రక్షించలేరు

≫నీతివంతమైన పాలన అని కెసిఆర్ గజ్వేల్‌లో పొగిడారని, అయితే హుజురాబాద్‌లో గెలవగానే అవినీతి పాలన అయిందా? అంటూ ప్రశ్నించారు. కెసిఆర్‌లాంటి వాళ్లకు బిజెపి భయపడదన్నారు. మోడి పాలన దేశంలో శాంతి భద్రతలు మెరుగ్గా ఉన్నాయన్నారు. తమ సమస్యలు తీర్చే ప్రభుత్వం రావాలనికోరుకుంటున్నారని, రానున్న ఎన్నికల్లో కెసిఆర్‌కి వారే తగిన బుద్ది చెప్తారన్నారు.

## మరికొంత వ్యవధి!

≫ పోలీసులు అరెస్ట్ చేసి చెర్లపల్లి జైలుకు తరలించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన జైలులోనే ఉన్నారు. కాగా, రాజాసింగ్ భార్య తన అభ్యర్థనను బిజెపి క్రమశిక్షణ కమిటీకి గురువారం మెయిల్ పంపించారు.

# దైన్యంలో రైతులు

≫ కోట్ల రూపాయలు అందించిందని ఆమె వివరించారు. రాష్ట్రంలో ఎక్కడా ఈ పథకం అమలు సరిగ్గా జరగలేదని అనేక ఆరోపణలు వచ్చాయని ఆమె అన్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదికను ఇవ్వడానికి కేంద్రం నుంచి ప్రత్యేక అధికారుల బృందం కూడా పంపించామని ఆమె అన్నారు. ఇష్టారాజ్యంగా అప్పులు చేసుకుంటూ వెళుతున్నారని, పైగా అప్పులు అందకుండా కేంద్రం అడ్డంకులు పెడుతోందని అసత్య ప్రచారం చేస్తూన్నారని ఆమె ఆరోపించారు. బడ్జెట్‌లో పెట్టకుండా అప్పులు చేసే అవకాశం ఉండదని ఆమె అన్నారు. ఈ విషయాన్ని కేంద్రం ప్రశ్నిస్తే దానిని కేసీఆర్ తప్పుపడుతున్నారని అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డపై కూడా అప్పు ఉండే విధంగా కేసీఆర్ పాలన సాగుతోందని ఆమె అన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు నిధులతో ఉన్న తెలంగాణను కేసీఆర్ పూర్తిగా అప్పుల్లో నెట్టివేశారని ఆమె ఆరోపించారు. ప్రతి శిశువుపై లక్షా 25 వేల రూపాయలు అప్పు ఉందని ఆమె వివరించారు. మూడు రోజుల పర్యటనకు వచ్చిన కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌ను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బీజేపీ శ్రేణులు హారతి ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. పెద్దసంఖ్యలో మహిళా నేతలు, కార్యకర్తలు విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం ఆమె రోడ్డు మార్గం ద్వారా జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కామారెడ్డికి చేరుకున్నారు. తెలంగాణాలోని పలు పార్లమెంటు నియోజకవర్గాలకు బిజెపి అధిష్ఠానం కేంద్ర మంత్రులను కో ఆర్డినేటర్లుగా నియమించింది. ఇందులో భాగంగా నిర్మాలా సీతారామన్‌ను జహీరాబాద్‌కు కేటాయించారు. దీనితో ఆమె మూడు రోజుల పాటు పార్లమెంటు పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించనున్నారు.

## నాయకత్వంపై ఎన్నికల వేళ నిర్ణయం

≫ కోరుకుంటున్నారు' అని చెప్పారు. బిజెపికి వ్యతిరేకంగా అందరం ఏకతాటిపై ఉన్నామని, ఎవరు నాయకత్వం వహిస్తారనేది ఎన్నికల వేళ నిర్ణయిస్తామని, విస్తృత చర్చల ద్వారా నాయకత్వంపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రజల మద్దతుతో బిజెపి ముక్త్ భారత్ నిర్మాణం కోసం కలిసి రావాలని నితీశ్ కోరామన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిందేనని, బిజెపి ముక్త్ భారత్ కోసం కలిసి పనిచేస్తామని కెసిఆర్ పేర్కొన్నారు. సిబిఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారాలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందన్న తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. రాజకీయంగా కక్ష సాధింపుల కోసం కేంద్రంలోని బిజెపి సర్కార్ వీటిని ఉపయోగిస్తుందని దుయ్యబట్టారు. ఈ తరహా దాడులు ఆగాలంటే సీబికిచ్చిన సమ్మతిని అన్ని రాష్ట్రాలూ ఉపసంహరించుకోవాలన్నారు. పోలీసింగ్ అంశం రాష్ట్రాల పరిధిలోనిదని, బిహార్‌లో అధికారంలో ఉన్న మహా కూటమి నేతలు సైతం ఇదే తరహా డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో కెసిఆర్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 1946 సెక్షన్ ప్రకారం... ఏదైనా రాష్ట్రంలో దర్యాప్తు నిర్వహించాలంటే సిబిఐ ఆ రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని, ఒకవేళ రాష్ట్రాలు తమ సాధారణ సమ్మతిని ఉపసంహరించుకుంటే ఆ రాష్ట్ర పరిధిలో ఏదైనా కేసు నమోదు చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తప్పనసరి అని, ఇప్పటికే పశ్చిమ బెంగాల్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, పంజాబ్, మేఘాలయ సహా 9 రాష్ట్రాలు ఈ తరహా సమ్మతిని ఉపసంహరించుకున్నాయని చెప్పారు. గతంలో ఏపీ ప్రభుత్వం సైతం సమ్మతిని ఉపసంహరించుకుంది. తాజాగా సిఎం కెసిఆర్ సైతం వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. గాల్వాన్ అమరవీరుల కుటుంబాలకు పాట్నాలో సిఎం కెసిఆర్ ఆర్థిక సాయం అందజేశారు. బిహార్ సిఎం నితీశ్‌కుమారన, డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్ సమక్షంలో ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున చెక్కును అందజేశారు. తెలంగాణలో ప్రమాదంలో చనిపోయిన 12 మంది బిహార్ వలస కూలీల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

# కెసిఆర్, నితీశ మధ్య సఖ్యత సయోధ్య లేదా!

### కెసిఆర్ మాట్లాడుతుండగా, అనేకసార్లు లేచిన నితీశ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 1:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మధ్య సఖ్యత లేదా అనే విధంగా ఓ ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. బిహార్ పర్యటనకు వెళ్లిన సిఎం కెసిఆర్ బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌తో కలిసి ఆయన ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. కెసిఆర్ మాట్లాడుతుండగా పలుమార్లు నితీశ్ సమావేశం ముగించాలని సూచించారు. అయినా కెసిఆర్ ఆయనను కూర్చోమంటూ విలేకరుల ప్రశ్నలకు దీటుగా సమాధానమిచ్చారు. వారు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన తనదైన శైలిలో సమాధానాలిచ్చారు. కెసిఆర్ సమాధానాలు సమావేశంలో నవ్వులు పూయించాయి. అయితే ఆ ప్రెస్‌మీట్‌పై బిజెపి వ్యంగ్యంగా వాగ్బాణాలు సంధించింది. కెసిఆర్-నితీశ్ కుమార్ మధ్య సఖ్యత లేదనడానికి ప్రెస్‌మీట్‌ను చూస్తే తెలుస్తోందని బిజెపి సీనియర్ నేత సుశీల్ మోడీ విమర్శించారు. కెసిఆర్ మాట్లాడుతున్న సమయంలో నితీష్ ప్రెస్‌మీట్ నుంచి వెళ్లిపోయేందుకు అనేకసార్లు ప్రయత్నించారని ఆయన విమర్శించారు. దీనికి సంబంధించిన వీడియోను పలువురు బిజెపి నేతలు ట్వీట్ చేశారు.

## వారం - వర్జ్యం

**2-9-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ
షష్ఠి ఉ.11-09; విశాఖ రా.10-13
వర్జ్యం రా.2-01 ల 3-32
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు. కుటుంబంలో స్వల్ప మనస్పర్థలు.

**వృషభం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** వృథా ఖర్చులను నియంత్రిస్తారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. చిరు వ్యాపారులకు సామాన్యం.

**సింహం:** ప్రముఖులతో పరిచయం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**కన్య:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆరోగ్య సలహాలు పాటించండి.

**తుల:** దూర ప్రాంత ప్రయాణ సూచనలు. భూ వివాదాలు తీరుతాయి.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. విద్యార్థులకు శుభ యోగం.

**ధనుస్సు:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. గృహ ప్రాప్తి.

**మకరం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**కుంభం:** నూతన వ్యక్తులతో పరిచయం. క్రయ-విక్రయాల్లో లాభం.

**మీనం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. శత్రువులు మిత్రులవుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:31/08/22

DAY - SINGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 248664
2nd Prize Rs.7000/- 79485
3rd Prize Rs.3500/-
10658 18024 27383 37341 59978
62908 67056 69621 83608 87365
4th Prize Rs.200/-
0895 4124 4134 4693 4880 5526 7107
7527 7793 9608
5th Prize Rs.100/-
1044 1946 2653 3086 4538 4600 5503
7461 8885 9757
6th Prize Rs.50/-
0011 1324 2337 4148 5589 7512 9173
0039 1341 2459 4184 5657 7634 9248
0079 1369 2462 4230 5709 7689 9449
0118 1388 2483 4241 5800 7901 9501
0254 1394 2539 4340 5928 8022 9562
0299 1415 2646 4400 6145 8027 9669
0328 1450 2702 4431 6199 8151 9745
0372 1654 2739 4883 6421 8159 9778
0451 1956 2961 4976 6444 8247 9961
0497 1988 3135 4990 6479 8433 9996
0578 2024 3207 5175 6662 8475
0763 2055 3230 5274 6816 8480
0819 2164 3255 5379 6862 8943
0835 2175 3307 5409 6865 9068
1047 2291 3755 5470 7349 9090

DAY - KUIL SERIES Dr No:150
1st Prize Rs.100000/- 331495
2nd Prize Rs.7000/- 89155
3rd Prize Rs.3500/-
06590 12125 25475 35754 45910
57010 61790 73950 88450 92945
4th Prize Rs.200/-
0417 1017 1748 1902 3305 3867 4754
5214 5476 7755
5th Prize Rs.100/-
1828 2409 3502 4824 6923 7167 7480
8040 9078 9224
6th Prize Rs.50/-
0148 1514 3057 4507 6381 7626 8949
0341 1642 3167 4884 6412 7778 8972
0350 1712 3357 5227 6501 7835 8977
0476 1764 3443 5420 6713 7927 9008
0577 1841 3453 5424 6869 7951 9253
0579 2053 3457 5448 6884 8084 9328
0581 2254 3625 5677 6905 8357 9411
0622 2408 3713 5682 6942 8400 9840
0896 2426 3737 5749 7089 8426 9871
1124 2429 3756 5897 7106 8495 9882
1168 2532 3933 5903 7117 8533
1303 2535 3957 6014 7163 8590
1411 2545 4034 6250 7225 8643
1458 2650 4103 6306 7229 8816
1479 2813 4232 6358 7294 8895

### ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:31/08/22

DAY - ROSA SERIES Dr No:150
1st Prize Rs.100000/- 847119
2nd Prize Rs.7000/- 33874
3rd Prize Rs.3500/-
04670 04779 11765 16376 16909
29242 40296 52057 63910 89272
4th Prize Rs.200/-
0381 0392 2912 3069 3589 4146 5226
6732 9340 9608
5th Prize Rs.100/-
0946 1118 1281 2924 3434 3870 5501
8165 8720 9267
6th Prize Rs.50/-
0042 0954 2356 3982 5020 6366 8217
0090 1059 2549 4204 5029 6730 8442
0198 1219 2586 4255 5115 7349 8448
0270 1255 2789 4271 5130 7376 8750
0327 1440 2836 4318 5270 7385 8781
0460 1566 3093 4461 5398 7413 8919
0517 1583 3105 4483 5641 7498 8930
0565 1588 3156 4502 5755 7624 9058
0567 1738 3179 4513 5865 7671 9070
0696 1762 3238 4618 5883 7705 9920
0786 1891 3566 4656 5886 7723
0816 2035 3691 4740 6055 7963
0831 2081 3730 4837 6195 8114
0886 2224 3912 4867 6249 8134
0894 2292 3963 4934 6293 8163

DAY - DEER SERIES Dr No:150
1st Prize Rs.100000/- 185912
2nd Prize Rs.7000/- 87380
3rd Prize Rs.3500/-
11631 20433 23139 27409 29654
43574 45478 45911 75545 97664
4th Prize Rs.200/-
0817 3369 3604 4750 4895 6600 8183
8860 9167 9662
5th Prize Rs.100/-
0245 0891 0941 4090 5176 5358 6641
8433 8545 9606
6th Prize Rs.50/-
0079 2217 3507 4243 5161 7194 9088
0142 2493 3514 4267 5195 7238 9134
0192 2495 3520 4291 5312 7488 9159
0496 2619 3554 4466 5501 7662 9367
0685 2642 3589 4519 5885 7667 9627
0901 2652 3618 4533 5997 7697 9748
0920 2695 3621 4601 6198 7735 9807
1357 2759 3696 4663 6202 7817 9853
1432 2822 3830 4785 6238 7852 9867
1525 2835 3973 4796 6319 7961 9980
1785 2903 4048 4813 6509 8486
1817 2913 4054 5023 6611 8710
1849 2918 4072 5062 6778 8744
1937 3022 4131 5110 6957 8949
2102 3404 4209 5132 6995 9026

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:31/08/22

DAY - THANGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 682653
2nd Prize Rs.7000/- 16873
3rd Prize Rs.3500/-
09870 17881 44756 45412 52707
55283 66638 75506 75627 95725
4th Prize Rs.200/-
2178 3185 3838 3954 4772 7833 8230
8237 8915 9300
5th Prize Rs.100/-
0015 2009 2829 2874 6204 8474 8597
8836 8940 9017
6th Prize Rs.50/-
0018 1337 2860 3751 5308 7173 9155
0060 1426 2924 3953 5513 7246 9288
0149 1440 2943 4045 5565 7542 9318
0216 1501 2999 4054 5607 7559 9393
0218 1529 3006 4081 6219 7601 9513
0417 1671 3038 4151 6306 7753 9607
0431 1792 3094 4360 6382 7787 9688
0478 1799 3106 4562 6411 8099 9741
0697 1938 3156 4702 6489 8286 9746
0731 1979 3332 4730 6659 8300 9899
0813 1981 3448 4737 6679 8315
1144 2180 3487 5015 6702 8466
1176 2196 3616 5147 6727 8830
1185 2505 3660 5233 6816 8891
1246 2616 3669 5275 7001 8989

DAY - VAIRAM SERIES Dr No:9
1st Prize Rs.50000/- 717849
2nd Prize Rs.7000/- 46809
3rd Prize Rs.3500/-
03603 03824 12107 23847 24507
42827 58450 79050 79641 97467
4th Prize Rs.200/-
1042 1157 1256 2366 4685 4751 6616
6637 8266 9644
5th Prize Rs.100/-
0248 0315 0546 2174 5473 6134 6303
8372 8707 9745
6th Prize Rs.50/-
0037 1930 2525 4129 6150 7715 9086
0181 1949 2582 4149 6196 7900 9186
0225 1968 2665 4405 6281 7963 9239
0325 2193 2720 4434 6472 8043 9519
0551 2209 2779 4438 6633 8055 9552
0667 2235 2917 4474 6655 8147 9615
0705 2240 2930 4796 6665 8235 9624
1014 2306 3046 4806 6720 8436 9654
1189 2338 3189 5172 6731 8499 9860
1226 2367 3344 5367 6754 8547 9892
1379 2394 3736 5479 6834 8591
1566 2497 3748 5811 6856 8800
1641 2502 3944 5816 7035 8990
1789 2512 4055 5911 7340 9022
1856 2515 4057 6024 7620 9036

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:31/08/22

DAY - NALLANERAM SERIES Dr No:150
1st Prize Rs.50000/- 419965
2nd Prize Rs.7000/- 90061
3rd Prize Rs.3500/-
10068 32156 37582 45241 48673
51236 70472 75434 84096 84900
4th Prize Rs.200/-
1921 4004 4008 4188 4589 5043 5631
6197 6887 9707
5th Prize Rs.100/-
0455 0593 1009 1312 1596 2311 5081
5730 8689 8704
6th Prize Rs.50/-
0109 1573 2714 3603 5346 7207 8982
0175 1661 2874 3949 5432 7266 9043
0309 1662 2894 3971 5636 7281 9251
0321 1704 2899 4157 5832 7418 9277
0442 1709 2910 4218 5957 7481 9296
0492 1787 2949 4297 6074 7837 9360
0583 1851 2976 4463 6099 7983 9478
0860 1999 3080 4470 6357 8060 9825
0881 2097 3128 4479 6385 8271 9841
0950 2266 3224 4733 6498 8502 9879
0999 2306 3284 4734 6522 8540
1013 2372 3362 4774 6818 8558
1080 2451 3461 5113 6930 8615
1101 2481 3506 5151 6936 8649
1418 2607 3592 5304 7115 8678

DAY - MANI SERIES Dr No:9
1st Prize Rs.50000/- 435170
2nd Prize Rs.7000/- 03416
3rd Prize Rs.3500/-
06467 26309 37441 41772 48306
51806 53569 73231 87344 90548
4th Prize Rs.200/-
2563 3428 3680 4782 5384 6015 6712
7928 8120 8853
5th Prize Rs.100/-
0175 0860 1343 1498 5959 6194 6302
6622 8869 9425
6th Prize Rs.50/-
0139 1023 2580 4188 5647 7356 9085
0143 1099 2591 4249 5773 7399 9100
0187 1124 2770 4279 5838 7418 9314
0234 1304 3159 4357 5855 7567 9356
0474 1348 3341 4403 5885 7580 9389
0496 1377 3398 4523 5901 7956 9434
0606 1392 3475 4557 6267 8043 9515
0783 1676 3568 4810 6295 8373 9625
0796 1777 3595 4843 6364 8392 9642
0857 1816 3598 4927 6369 8493 9982
0864 1891 3717 5123 6509 8683
0916 1933 3821 5368 6687 8688
0975 1994 4022 5474 6706 8737
1013 2201 4039 5481 6841 8811
1020 2418 4048 5646 6894 8997

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:31/08/22

DAY - KUMARAN SERIES Dr No:150
1st Prize Rs.50000/- 736281
2nd Prize Rs.7000/- 42598
3rd Prize Rs.3500/-
11637 28831 28937 30167 40829
47080 50171 79249 95580 96372
4th Prize Rs.200/-
0178 1394 2372 2898 3564 5184 5197
5479 6543 8575
5th Prize Rs.100/-
1006 1096 1719 3227 4534 5389 5686
6750 7188 9611
6th Prize Rs.50/-
0084 1288 2287 3852 5788 6968 9204
0134 1312 2312 4024 5807 6982 9254
0204 1427 2380 4177 5865 7215 9286
0213 1441 2430 4511 5911 7312 9387
0306 1445 2678 4602 6041 7889 9429
0363 1457 2852 4704 6121 7957 9452
0372 1458 3159 4779 6125 8073 9507
0389 1537 3187 4889 6157 8093 9624
0434 1649 3460 5061 6330 8097 9712
0819 1708 3598 5062 6355 8249 9760
0886 1746 3635 5356 6382 8586
0989 1915 3649 5395 6539 8980
1133 2017 3700 5420 6807 9025
1193 2192 3715 5578 6856 9120
1228 2255 3851 5768 6875 9150

DAY - VISHNU SERIES Dr No:150
1st Prize Rs.50000/- 635386
2nd Prize Rs.7000/- 52776
3rd Prize Rs.3500/-
11971 16909 18219 33487 38239
41745 46293 55569 62561 62873
4th Prize Rs.200/-
0626 0957 0967 1455 1774 4147 4242
4596 6568 7996
5th Prize Rs.100/-
0438 1637 1789 2852 3398 3798 4422
7456 7977 8425
6th Prize Rs.50/-
0042 2257 3350 5379 6581 7845 9076
0263 2307 3425 5516 6656 7885 9112
0548 2465 3809 5551 6852 7952 9145
0603 2495 4377 5691 7004 8040 9266
0654 2531 4388 5792 7024 8063 9414
0655 2532 4475 5879 7042 8075 9428
0780 2732 4478 5889 7097 8282 9440
0991 2805 4549 5913 7098 8283 9749
1094 2924 4602 5950 7141 8392 9843
1253 3080 4846 6211 7295 8429 9854
1408 3136 4884 6228 7417 8615
1852 3239 5002 6234 7455 8752
2003 3256 5006 6274 7490 8876
2203 3298 5124 6463 7708 8994
2227 3335 5229 6526 7818 9012

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:31/08/22

SWARNALAXMI SERIES Dr No:150
1st Prize Rs.50000/- 843840
2nd Prize Rs.7000/- 76162
3rd Prize Rs.3500/-
19220 21547 32802 43132 54475
65336 76405 87533 87938 98342
4th Prize Rs.200/-
2312 2603 3954 4285 4459 4981 5069
5220 7342 9985
5th Prize Rs.100/-
1428 1697 3648 4128 4854 5616 5824
6044 6557 7676
6th Prize Rs.50/-
0037 1918 2983 4335 5715 7590 8971
0082 1963 2994 4356 5862 7664 9025
0301 1987 3036 4638 5947 7672 9188
0405 2021 3542 4804 6074 7871 9388
0528 2055 3547 4812 6091 7876 9458
0584 2118 3554 5137 6424 7961 9561
0691 2166 3689 5263 6676 8034 9661
0704 2259 3755 5267 6720 8250 9752
0964 2265 3781 5375 6805 8266 9781
1059 2462 3964 5444 6890 8382 9967
1118 2521 3968 5479 6909 8426
1228 2529 4027 5550 6977 8488
1359 2875 4193 5584 7322 8761
1657 2895 4224 5627 7359 8805
1897 2902 4258 5633 7553 8854

DAY - LION SERIES Dr No:9
1st Prize Rs.50000/- 929527
2nd Prize Rs.7000/- 64383
3rd Prize Rs.3500/-
18705 29647 31542 42395 53257
64194 75185 75890 86636 97855
4th Prize Rs.200/-
0349 0570 2843 4101 5574 6026 6210
8467 8533 9992
5th Prize Rs.100/-
0164 1006 2309 2681 3798 5151 6540
7123 8501 8884
6th Prize Rs.50/-
0007 1377 2866 5207 6233 7665 9155
0042 1434 3122 5303 6465 7724 9250
0106 1622 3173 5412 6570 7809 9264
0133 1658 3176 5488 6610 7876 9278
0194 1739 3335 5531 6717 7925 9355
0260 1842 3349 5544 6786 8109 9520
0434 1857 3360 5550 6908 8347 9575
0794 1987 3379 5604 6922 8723 9659
0844 1998 3868 5679 6965 8730 9713
1046 2041 3872 5792 6996 8824 9766
1081 2057 3932 5911 7091 8844
1147 2161 4267 5953 7165 8890
1206 2221 4448 6109 7492 8978
1262 2366 4907 6148 7615 9015
1303 2864 4937 6166 7634 9145

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:01/09/22

DAY - SINGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 224675
2nd Prize Rs.7000/- 54605
3rd Prize Rs.3500/-
01005 07886 30934 32121 40591
54729 65033 66634 79199 86079
4th Prize Rs.200/-
0166 2543 3289 6144 6161 7601 7897
8178 8965 8999
5th Prize Rs.100/-
0061 0404 0922 1123 1237 2120 3370
3420 6246 9037
6th Prize Rs.50/-
0042 1182 2758 4091 5742 7164 8737
0175 1592 2778 4139 6104 7251 8800
0184 1599 2827 4197 6130 7280 8905
0216 1681 3020 4243 6268 7754 9092
0377 1706 3135 4276 6348 7778 9129
0530 1811 3445 4419 6404 8021 9201
0536 1844 3597 4462 6438 8030 9538
0614 1945 3684 4629 6439 8187 9591
0650 2005 3699 4866 6486 8221 9721
0692 2084 3807 4930 6539 8327 9794
0764 2359 3853 4934 6637 8353
0865 2361 3987 5299 6784 8358
0975 2438 4041 5366 6930 8401
0985 2462 4052 5446 6992 8638
1108 2731 4070 5556 7045 8668

DAY - KUIL SERIES Dr No:150
1st Prize Rs.100000/- 146743
2nd Prize Rs.7000/- 85095
3rd Prize Rs.3500/-
21474 39440 62472 65006 65227
69487 72807 84328 89556 93500
4th Prize Rs.200/-
0451 0825 1113 3235 3505 4766 5241
5310 7713 8894
5th Prize Rs.100/-
3256 3453 4237 4751 5875 6186 6292
6523 8797 9935
6th Prize Rs.50/-
0152 1254 2248 3609 5468 7101 8717
0241 1255 2357 3828 5632 7143 8824
0243 1263 2364 3927 5757 7223 8915
0254 1268 2484 3952 5813 7373 9005
0271 1401 2512 3990 5959 7560 9272
0383 1436 2564 4353 6056 7603 9422
0528 1599 2674 4390 6106 7767 9449
0579 1900 2896 4565 6121 7854 9509
0646 1925 3010 4653 6154 7873 9657
0805 1943 3105 4666 6240 7890 9734
0846 2046 3131 5024 6575 8266
0854 2054 3169 5046 6607 8452
0934 2114 3366 5119 6630 8528
1013 2192 3405 5209 6753 8671
1208 2229 3429 5237 7036 8685

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:01/09/22

DAY - ROSA SERIES Dr No:150
1st Prize Rs.100000/- 924276
2nd Prize Rs.7000/- 57639
3rd Prize Rs.3500/-
06485 26146 34488 37643 39485
44016 72586 80729 83484 87588
4th Prize Rs.200/-
0431 0509 1012 4130 6543 6841 7301
8219 8822 9082
5th Prize Rs.100/-
0314 0457 0555 1188 1360 2511 2962
3706 8001 8172
6th Prize Rs.50/-
0082 1216 3349 4630 6364 7654 9176
0098 1246 3455 4721 6534 7772 9256
0272 1252 3686 4750 6568 7833 9446
0341 1259 3734 4787 6741 7994 9593
0462 1484 3850 4812 6813 8049 9632
0476 1619 3877 5408 6859 8166 9663
0544 1756 3968 5476 6875 8357 9666
0567 1793 4036 5493 6943 8417 9783
0761 1998 4068 5664 6954 8539 9900
0772 2410 4114 5682 7075 8787 9937
0781 2575 4235 5821 7241 8841
0966 2698 4314 6056 7270 8912
1040 2756 4372 6210 7273 8938
1068 3106 4530 6256 7283 9084
1103 3245 4552 6337 7619 9122

DAY - DEER SERIES Dr No:150
1st Prize Rs.100000/- 316438
2nd Prize Rs.7000/- 47347
3rd Prize Rs.3500/-
07412 13911 23080 24226 25107
31369 38950 55292 74040 90111
4th Prize Rs.200/-
1992 2213 2235 3400 4627 4942 7040
7854 8674 8914
5th Prize Rs.100/-
0227 3302 4814 5071 5546 6981 7521
8464 9009 9752
6th Prize Rs.50/-
0234 2199 3316 4518 5354 6587 8381
0430 2247 3381 4545 5389 6617 8456
1160 2365 3429 4565 5413 6834 8752
1174 2443 3520 4614 5437 6858 8767
1190 2465 3568 4662 5498 7186 8815
1362 2516 3572 4737 5761 7224 9449
1536 2588 3592 4764 5825 7345 9477
1669 2597 3593 4826 5857 7435 9755
1707 2640 3738 4873 5947 7514 9793
1862 2728 3825 5000 5994 7837 9803
1884 2785 4041 5036 5997 7853
1886 2800 4183 5085 6113 7898
1897 2899 4213 5143 6116 8067
2132 2909 4429 5290 6241 8141
2163 3272 4439 5304 6580 8322

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:01/09/22

DAY - THANGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 486251
2nd Prize Rs.7000/- 61890
3rd Prize Rs.3500/-
34268 37544 60004 61559 68132
68749 85069 89440 91778 98862
4th Prize Rs.200/-
0086 1785 1803 2466 3371 4889 6607
7200 7317 7810
5th Prize Rs.100/-
0001 0713 0939 1468 2249 2990 5411
6801 6906 7641
6th Prize Rs.50/-
0019 1465 3339 4784 6160 7907 9077
0324 1678 3388 4853 6258 8047 9213
0447 1896 3729 4901 6383 8169 9416
0575 1928 3937 4967 6419 8201 9451
0612 2237 4185 4970 6439 8247 9468
0836 2302 4290 4973 6663 8275 9560
0866 2410 4340 5089 6673 8334 9636
0918 2670 4347 5113 6731 8337 9649
0926 2673 4364 5426 6986 8389 9680
0931 2718 4367 5442 6990 8533 9951
0997 2919 4488 5642 7187 8713
1042 2992 4500 5755 7438 8799
1043 3039 4521 5776 7564 8839
1107 3072 4539 5994 7599 8971
1172 3089 4764 6093 7900 9029

DAY - VAIRAM SERIES Dr No:9
1st Prize Rs.50000/- 395869
2nd Prize Rs.7000/- 89714
3rd Prize Rs.3500/-
14653 20862 37649 43516 57195
57686 68631 75732 86203 95929
4th Prize Rs.200/-
0108 1969 2323 3460 4733 4829 5125
6489 8360 8947
5th Prize Rs.100/-
1900 3452 3543 4372 7252 7413 8534
9455 9516 9866
6th Prize Rs.50/-
0022 1199 3054 5296 6337 7721 9142
0144 1249 3391 5336 6430 7906 9194
0246 1288 3521 5347 6504 7913 9292
0303 1488 3523 5421 6543 8007 9305
0307 1588 4032 5611 6573 8132 9316
0431 1694 4056 5645 6626 8201 9419
0564 1920 4327 5667 6684 8225 9421
0710 2136 4338 5714 6690 8251 9475
0749 2146 4480 5759 6726 8311 9486
0847 2317 4570 5797 6943 8353 9774
0888 2362 4925 5971 7079 8369
0915 2473 4964 6001 7272 8377
0959 2662 5126 6229 7499 8752
1070 2823 5177 6290 7624 8868
1166 2874 5223 6310 7706 9014

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:01/09/22

DAY - NALLANERAM SERIES Dr No:150
1st Prize Rs.50000/- 217287
2nd Prize Rs.7000/- 43095
3rd Prize Rs.3500/-
31476 32826 33091 55885 57738
60491 65980 67044 72608 95900
4th Prize Rs.200/-
1193 1601 1849 2724 3759 4264 4803
8594 8721 9429
5th Prize Rs.100/-
0615 2846 2875 4398 5966 7053 8657
9041 9659 9843
6th Prize Rs.50/-
0533 1937 3412 5293 6052 7429 9451
0549 2039 3511 5399 6077 7619 9480
0566 2562 3682 5517 6086 7931 9535
0597 2564 3943 5530 6194 8001 9556
0619 2592 3997 5562 6582 8049 9572
0709 2707 4059 5610 6865 8122 9580
0754 2940 4109 5611 6982 8163 9707
1095 2978 4249 5759 7038 8208 9801
1276 2988 4257 5918 7118 8286 9807
1288 3142 4350 5932 7124 8611 9923
1336 3161 4561 5948 7196 8617
1486 3188 4642 5967 7221 8621
1619 3290 4744 6025 7309 8655
1652 3313 4847 6045 7343 8865
1696 3367 5034 6047 7398 9262

DAY - MANI SERIES Dr No:9
1st Prize Rs.50000/- 514604
2nd Prize Rs.7000/- 25453
3rd Prize Rs.3500/-
00316 06228 14328 37844 43243
68993 82032 83591 94108 99803
4th Prize Rs.200/-
1249 2007 2068 3818 4179 7444 7652
7829 7956 9604
5th Prize Rs.100/-
0110 0132 0680 3082 3977 4917 5191
6709 8417 9421
6th Prize Rs.50/-
0141 1835 2966 5201 6645 8098 9222
0173 1890 3099 5377 6725 8123 9230
0269 2140 3224 5414 6786 8151 9455
0357 2169 3393 5681 6799 8153 9566
0416 2242 3496 5695 6843 8312 9697
0603 2392 3703 5874 6952 8371 9705
0746 2443 3786 5904 7145 8618 9810
0986 2523 4189 5909 7340 8624 9891
1100 2545 4364 5918 7520 8662 9917
1189 2548 4404 5959 7632 8727 9988
1287 2602 4541 5972 7637 8799
1398 2738 4571 6013 7692 8897
1436 2749 4890 6107 7707 8988
1688 2862 4981 6134 7929 9052
1761 2937 5076 6587 8043 9111

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:01/09/22

DAY - KUMARAN SERIES Dr No:150
1st Prize Rs.50000/- 734656
2nd Prize Rs.7000/- 55561
3rd Prize Rs.3500/-
13007 30000 41184 43466 73018
73302 83200 84277 93948 99917
4th Prize Rs.200/-
0357 1776 2731 3852 6340 6865 7805
9079 9496 9615
5th Prize Rs.100/-
0296 0475 1518 1763 2032 3328 6031
6638 7438 8510
6th Prize Rs.50/-
0009 1751 3349 5062 6145 7642 9410
0044 1832 3447 5066 6269 7696 9483
0347 1948 3581 5159 6385 7824 9531
0426 1970 3783 5165 6646 7867 9577
0486 2200 3793 5184 6777 8065 9617
0698 2233 3885 5241 6855 8137 9640
0822 2499 4134 5550 7016 8167 9683
1132 2525 4177 5612 7097 8532 9849
1175 2817 4325 5700 7111 8559 9896
1314 2833 4381 5744 7125 8748 9978
1330 3017 4720 5863 7299 8853
1409 3080 4771 5883 7318 9060
1420 3106 4884 5975 7465 9077
1563 3111 4910 6020 7556 9214
1743 3218 4942 6049 7595 9270

DAY - VISHNU SERIES Dr No:150
1st Prize Rs.50000/- 532947
2nd Prize Rs.7000/- 82813
3rd Prize Rs.3500/-
04428 18643 25220 29354 37009
52773 70373 71382 72569 90829
4th Prize Rs.200/-
0989 1782 2186 3004 3219 6398 6624
6945 7998 9845
5th Prize Rs.100/-
0436 0945 2399 2807 3632 4449 5208
6971 7150 9551
6th Prize Rs.50/-
0015 1181 2367 3998 5569 6970 8932
0028 1228 2452 4179 5877 7246 9165
0228 1259 2494 4378 5881 7467 9267
0240 1291 2733 4461 5950 7549 9529
0283 1338 2918 4637 6086 7705 9610
0300 1543 2966 4649 6087 7818 9658
0410 1563 3178 4689 6095 7844 9756
0421 1574 3186 4740 6181 7911 9869
0538 1619 3231 4777 6358 7945 9962
0663 1632 3316 4828 6414 8298 9981
0707 1715 3387 5067 6635 8553
0731 1755 3442 5118 6703 8745
0910 1975 3596 5195 6712 8804
0937 2183 3732 5409 6734 8907
1132 2265 3780 5547 6750 8908

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:01/09/22

SWARNALAXMI SERIES Dr No:150
1st Prize Rs.50000/- 468306
2nd Prize Rs.7000/- 79449
3rd Prize Rs.3500/-
13357 24125 24734 35505 46532
57336 68737 79918 81915 92221
4th Prize Rs.200/-
1758 2074 2236 2956 3311 4151 4376
4807 5022 7168
5th Prize Rs.100/-
0127 0232 0259 0986 1894 4221 4551
6963 7768 7779
6th Prize Rs.50/-
0025 1190 2676 4615 6408 7619 8950
0105 1272 2692 4672 6567 7623 8952
0150 1343 2708 4870 6639 7706 9260
0163 1377 2944 4949 6715 7764 9280
0177 1586 2951 5291 6730 7840 9305
0243 1588 3485 5510 6736 7961 9366
0257 1639 3500 5668 6839 7986 9718
0285 1728 3581 5694 6920 7993 9724
0324 1777 3638 5719 7029 8246 9886
0449 2071 4003 5751 7065 8257 9960
0467 2181 4036 5789 7081 8428
0634 2193 4064 5839 7409 8547
0800 2233 4088 5851 7444 8568
1079 2315 4154 6051 7476 8786
1136 2471 4436 6244 7544 8812

DAY - LION SERIES Dr No:9
1st Prize Rs.50000/- 178617
2nd Prize Rs.7000/- 67993
3rd Prize Rs.3500/-
12816 23711 34439 45283 45919
56265 67504 78520 89112 91109
4th Prize Rs.200/-
1837 1892 2740 3449 5522 7336 7565
9050 9182 9871
5th Prize Rs.100/-
0370 0497 1749 3165 4256 5247 5420
5482 6481 7623
6th Prize Rs.50/-
0094 2064 3703 5168 6505 8530 9281
0113 2450 3758 5230 6635 8574 9383
0443 2496 3769 5340 6723 8579 9471
0556 2660 3824 5388 7004 8637 9578
0615 2707 3845 5426 7014 8656 9752
0780 2785 3907 5467 7236 8764 9773
0878 2938 3925 5502 7288 8855 9809
1007 2992 4016 5509 7465 8897 9955
1126 3015 4089 5528 7502 8980 9958
1168 3100 4169 5531 7711 9021 9961
1181 3103 4537 5783 7869 9086
1446 3336 4986 5850 8185 9098
1535 3554 5061 5865 8257 9156
1603 3579 5064 6015 8448 9157
1840 3631 5145 6298 8526 9217

# మునుగోడులో గెలుపు బిజెపిదే

- అమరుల కుటుంబాలను ఎందుకు ఆదుకోవడం లేదు?
- వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తుంది
- ఆంధ్రప్రదేశ్‌లో జనసేనతో కలిసి పోటీ
- బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డా.కె.లక్ష్మణ్



**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బిజెపి ఒంటిరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్ అన్నారు. గురువారం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్‌తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తామని స్పష్టం చేయగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం జనసేనతో కలిసి పోటీ చేస్తామన్నారు. ఎన్‌డిఏలోకి టిడిపి వస్తుందన్నది కేవలం ప్రచారమేనని స్పష్టం చేశారు. అలాంటిది ఏమైనా ఉంటే చెప్తామన్నారు. ఏపి సిఎం జగన్ పట్ల ప్రజావ్యతిరేకతను తాము అను కూలంగా మలుచుకుంటామన్నారు. దక్షిణాదిలో కర్నాటక తరువాత తెలంగాణలోనే బిజెపి అధికారంలో వస్తుందన్నారు. బీహార్ సిఎం నితీష్, తెలంగాణ సిఎం కెసిఆర్ మధ్య జరిగిందని పచ్చి అవకాశవాదుల సమావేశమన్నారు. కెసిఆర్ ఇంట గెలవడం చేతకావడం లేదని కానీ రచ్చవేస్తున్నాన్నారు. కెసిఆర్ వైఖరి చూస్తుంటే మజ్లీస్‌తోనే కాకుండా కాంగ్రెస్‌తోనూ జత కడుతు న్నారన్నారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ ఒకే తరహా విధానాలతో కొనసాగుతున్న కుటుంబ పార్టీలు అన్నారు.

గల్వాన్ అమరవీరుల కుటుంబాలతోపాటు సికింద్రాబాద్ అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు సహాయం చేయడంలో తప్పులేదన్నారు. కానీ తెలంగాణ అమరుల కుటుంబాలను ఆదుకునేందుకు సిఎం కెసిఆర్‌కు ఎందుకు మనసు రావడం లేదన్నారు. రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలు, కొండగట్టు మృతుల కుటుంబాల పట్ల ఎందుకు మమకారం లేదన్నారు. ప్రభుత్వం వైఫల్యంతో 26 మంది ఇంటర్ విద్యార్థులు చనిపోతే కెసిఆర్ ఎందుకు ఆర్థిక సాయం చేయడంలేదన్నారు. తెలంగాణలో బిజెపి బలపడుతుందని, ఎక్కడ ఎన్నికలు జరిగినా గెలిచే దశకు బిజెపి చేరకుంటుందన్నారు. ఇటీవల రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా టిఆర్ఎస్‌కు చావుదెబ్బే అన్నారు. మునుగోడు ఉపఎన్నికల్లో సైతం ఎన్ని కుట్రలు చేసినా బిజెపి గెలుస్తుందన్నారు. టిఆర్ఎస్‌కు బిజెపి ప్రత్యామ్యాయం అంటూ ప్రజలు భావిస్తుంటే కెసిఆర్ సహించలేకపో తున్నారన్నారు. తెలంగాణలో ధాన్యం కుప్పల మీద రైతులు చనిపోతున్నాయని, ఆ కుటుంబాలను ఆదుకునేందుకు సిఎం కెసిఆర్ చేతులు రావడం లేదని, కానీ బిహార్‌కు వెళ్లి చెక్కులు ఇవ్వడం ఏమిటన్నారు. కన్న తండ్రికి బువ్వపెట్టని కొడుకు, మేనమామకు మంగళహారతి పట్టిన చందంగా ఉందన్నారు.



## కెసిఆర్ బిజెపి వ్యతిరేకశక్తులను ఏకతాటిపైకి తీసుకురావాలి

### రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకు కేంద్రం అడ్డదారులు తొక్కుతోంది

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** బీజేపీ వ్యతిరేక శక్తులను ఏకతాటిపైకి తీసుకురావడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు కృషి చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితిష్ కుమార్‌ను కలిసిన తరహాలోనే బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న శక్తులను ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించాలన్నారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ వంటి వారితోపాటు ఒడిషా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులను కూడా కలవాగలని సూచించారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీ అజీజ్ పాషతో కలిసి నారాయణ గురువారం పార్టీ కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బీహార్ సీఎం నితీష్‌ను కలవడం మంచి పరిణామం అన్నారు. ఇటీవల వరకు బీజేపీతో ఉన్న నితిష్ తాజాగా బీజేపీ కూటమిని వీడి వామపక్షాలతో ప్రభుత్వం ఏర్పాటు చేశారని నారాయణ అన్నారు. బీజేపీ వ్యతిరేక శక్తులను కూడా కలవాలని ఇప్పటికే ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ డిప్యూటీ సీఎంను బీజేపీ వేధిస్తోందని.. జార్ఖండ్ సీఎంను సైతం ఎన్నికల కమిషన్, గవర్నర్‌ను అడ్డంపెట్టుకొని అనర్హత వేటు వేయించిందని విమర్శించారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ప్రభుత్వాలను కూల్చివేసేందుకు కేంద్ర ప్రభుత్వం అడ్డదారులు తొక్కుతోందని మండిపడ్డారు. మొన్నటి వరకు కేసీఆర్ జోలికి రాని కేంద్ర ప్రభుత్వం గట్టిగా నిలదీయడంతో సీబీఐ, ఈడీ, ఐటీ వంటి వాటితో దాడికి ప్రయత్నించడం శోచనీయమన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వంటి వ్యక్తిని సినీ నటుడు జూనియర్ ఎన్‌టీఆర్ భేటీ కావడం సమంజసం కాదన్నారు. ఆయన తాత సీనియర్ ఎన్‌టీఆర్‌తోపాటు హరికృష్ణ ఇలాంటి వారిని కనీసం తగ్గరకు కూడా రానిచ్చేవారు కాదని నారాయణ గుర్తు చేశారు. ఈ నెల 4 నుంచి 7 వరకు శంషాబాద్‌లో జరిగే సీపీఐ రాష్ట్ర 3వ మహాసభలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

## నేడు టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆగస్టు 1 నుంచి 10 వరకు జరిగిన టెన్త్ అడాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను నేడు (శుక్రవారం) విడుదల చేయ నున్నారు. ఫలితాలను పాఠశాల విద్య డైరక్టర్ కార్యాలయంలో ఉదయం 11.30 గంటలకు విడుదల చేయనున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 55,662 మది దరఖాస్తు చేసుకున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ పరీక్షలకు ముందు రోజు ప్రకటిం చారు. టెన్త్ విద్యార్థుల అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం రాష్ట్ర వ్యా ప్తంగా 204 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను నిర్వహించారు. ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీకి తక్కువ మంది దరఖాస్తు చేసుకోవడం.. వారిలోనూ కొందరు హాజరు కాకపోవడంతో మూల్యాంకనం ప్రక్రియను త్వరగా ముగించారు.

## రాష్ట్రంలో తాజా కేసులు 159

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 1:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 190 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,34,333 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 12,934మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 3,73,79,079మందికి కరోనా పరీక్షలు నిర్వ హించారు. ఇప్పటివరకు కరోనా నుంచి 8,29,120మంది కోలుకోగా (99.34శాతం) గురువారం 298 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 1406కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 66 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

## కెఆర్ఎంబి ఆర్ఎంసి భేటీ మళ్లీ వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 1:** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు రిజర్వాయర్ల పర్యవేక్షణ కమిటీ సమావేశం మరోసారి వాయిదా పడింది. శుక్ర వారం(సెప్టెంబరు 2న) జరగాల్సి న సమావేశం ఈ నెల 5వ తేదీకి వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. భేటీ ఆగస్టు చివరివారంలో జరగాల్సి ఉండగా ఈ నెల 2వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య కృష్ణా నదీజలాల భాగ స్వామ్యం, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు (ఎన్‌సిపి) పవర్‌హౌస్‌ల నిర్వహణకు పటి ష్టమైన యంత్రాంగాన్ని రూపొందించడం, రిజర్వాయర్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడటం తదితర కీలక అంశాలపై బోర్డు సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. అలాగే శ్రీశైలం, ఎన్ఎస్‌పి రిజర్వాయర్ల రూల్ కర్వ్‌ల రూపకల్పనకు సంబంధించి మరో కీలకమైన అంశం కూడా సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

## మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :** రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారి టీల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో 2022-23 విద్యా సంవత్సరంలో యు.పి.ఎస్.సి - సి.ఎస్. ఎ.టి. 2023 పరీక్ష కోసం 100 మంది మైనారిటీస్ అభ్యర్థు లకు ఉచిత శిక్షణ అందిం చడం జరుగు తుందని జిల్లా మై నార్టీ సంక్షేమశాఖ అధికారి రాజేశ్వరి తెలిపారు.


**భారత్ డైనమిక్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ సంస్థ, రక్షణ మంత్రిత్వ శాఖ)
CIN:-L24292TG1970G0I001353
కార్పొరేట్ కార్యాలయం: గచ్చిబౌలి, హైదరాబాద్-500032
రిజిస్టర్డ్ కార్యాలయము: కంచన్‌బాగ్, హైదరాబాద్-500058
టెలి : 040-23456145, ఫ్యాక్స్: 040-23456110
ఇ-మెయిల్ : investors@bdl-india.in, వెబ్‌సైట్ : www.bdl-india.in

**52వ వార్షిక సాధారణ సమావేశము, ఫైనల్ డివిడెండ్ 2021-22 చెల్లింపు మరియు ఇ-ఓటింగ్ ప్రకటన**

ఇందుమూలముగా ప్రకటింపబడునది ఏమనగా భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ("కంపెనీ") యొక్క 52వ వార్షిక సాధారణ సమావేశము ("AGM") సోమవారం 26వ సెప్టెంబరు, 2022న మ.3.00 (IST) గం.లకు సమావేశ ప్రకటనలో తెలుపబడిన విధంగా లావాదేవీల నిర్వహణ కోసం వీడియో కాన్ఫరెన్సు ("VC")/ఇతర దృశ్య-శ్రవణ మాధ్యమం ("OAVM") ద్వారా నిర్వహింపబడుతుంది.

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ("MCA") తన సాధారణ సర్క్యులర్ నెం.లు 14/2020, తేది ఏప్రిల్ 8, 17/2020, తేది: ఏప్రిల్ 13, 2020, సాధారణ సర్క్యులర్ నెం. 20/2020, తేది: మే 5, 2020, సర్క్యులర్ నెం. 02/2021 తేది: 13 జనవరి 2021 తాజాగా 02/2022 తేది: మే 05, 2022 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) తన సర్క్యులర్ నెం. SEBI/HO/CFD/CMD2/CIR/P/2022/62, తేది: మే 13, 2022 ("సమిష్టిగా సంబంధిత సర్క్యులర్"లుగా పేర్కొనబడినవి) ప్రకారం కంపెనీ AGM మరియు వార్షిక నివేదిక 2021-22ను 01 సెప్టెంబరు 2022న ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా తమ ఇ-మెయిల్ చిరునామాలను నమోదు చేసుకున్న మరియు RTA/డిపాజిటరీ పార్టిసిపెంట్లు ("DP")లకు పంపబడినవి. ఏదైనా సభ్యుడు దాని యొక్క భౌతిక కాపీని అభ్యర్థించకపోతే ఈ పత్రాలు కంపెనీ యొక్క వెబ్‌సైటు https://bdl-india మరియు స్టాక్ ఎక్చేంజీల వెబ్‌సైటు అనగా BSE లిమిటెడ్ ("BSE") www.bseindia.com మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ("NSE")www.nseindia.comపై లభ్యంగా గలవు.

కంపెనీల చట్టం, 2013 విభాగము 108 ప్రకారముగా, కంపెనీలు (మేనేజిమెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 ద్వారా చదువదగునది మరియు SEBI (LODR) 2015 (సరింపబడినది) ప్రకారం సాధారణ సమావేశాలు మరియు రెగ్యులేషన్ 44 యందు సెక్రటోరియల్ స్టాండర్డ్-2 యందు భౌతిక లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో షేర్లను కలిగియున్న సభ్యులు కటాఫ్ తేది సోమవారం 19వ సెప్టెంబరు 2022గా గలవారు 52వ AGM ప్రకటన యందు తెలుపబడిన విధంగా తమ ఓటును ఎలక్ట్రానిక్ పద్ధతిన NSDL యొక్క ఇ-ఓటింగ్ ప్లాట్ ఫాం https://www.evoting.nsdl.com పై వినియోగించుకొనవచ్చును. ఇ-ఓటింగ్‌కు సంబంధించి సవివరమైన పద్ధతి/నియమములు 52వ AGM ప్రకటనలో పేర్కొనబడినవి. ఈ విషయంలో సభ్యులకు మరింతగా తెలుపునది ఏమనగా :

ఎ) ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ గురువారం 22 సెప్టెంబరు 2022న (ఉ.09.00గం.లకు) ప్రారంభమవుతుంది మరియు ఆదివారం 25 సెప్టెంబరు 2022న (సా.5.00గం.లకు) ముగుస్తుంది. ఇ-ఓటింగ్ కోసం కటాఫ్ తేది సోమవారం 19 సెప్టెంబరు 2022గా ఉంటుంది. ఇ-ఓటింగ్ యొక్క నిబంధనల కోసం AGM ప్రకటనను చూడగలరు.

బి) VC/OAVM సౌకర్యం ద్వారా మరియు రిజల్యూషన్స్‌పై తమ ఓటును రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇతరత్రా మాధ్యమం ద్వారా వినియోగించుకొనని సభ్యులు, వినియోగం నుండి డీబార్ చేయబడలేదు, మరియు AGM సందర్భంలో ఇ-ఓటింగ్ ద్వారా వినియోగించుకొనవచ్చును. VC/OAVM ద్వారా AGM యందు పాల్గొనేందుకు అవసరమైన నిబంధనలు AGM ప్రకటనలో పేర్కొనబడినవి.

సి) తమ షేర్లను డీ-మ్యాట్ రూపంలో గల సభ్యులు తమ ఇ-మెయిల్ చిరునామాలను మరియు బ్యాంకు మ్యాండేట్లను నేరుగా తమ డిపాజిటరీ పార్టిసిపెంట్లకు అప్‌డేట్ చేయవలెను.

డి) కంపెనీ తన 52వ AGM ప్రకటనను ఇ-మెయిల్ ద్వారా పంపిన తరువాత షేర్లను పొంది కంపెనీ సభ్యుడైన ఏదేని వ్యక్తి కటాఫ్ తేది అనగా సోమవారం, 19వ సెప్టెంబరు 2022 తరువాత యూజర్ ఐడి, మరియు పాస్‌వర్డును తన దరఖాస్తును evoting@nsdl.com కు పంపి పొందవచ్చును.

ఇ) కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టరు మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ రిజిస్టర్లు మంగళవారం 20 సెప్టెంబరు, 2022 నుండి సోమవారం 26 సెప్టెంబరు 2022 (రెండు రోజులు కలుపుకొని) వరకు మూసివేయబడతాయి, ఈ కాలంలో ప్రతీ షేరుకు రూ.1/- చొప్పున ఫైనల్ డివిడెండ్ పైన తెలిపిన AGM ద్వారా ఆమోదింపబడిన పక్షంలో ఖరారు చేయబడుతుంది. AGM యొక్క సభ్యుల ద్వారా ఒకవేళ డివిడెండ్ ప్రకటింపబడినట్లయితే దానిని డిక్లరేషన్ తేది నుండి 30 రోజులలోగా చెల్లింపబడుతుంది.
- ఎలక్ట్రానిక్ రూపంలో NSDL మరియు CDSL ద్వారా లబ్ధిదారులైన యజమానుల పేర్లు సోమవారం 19 సెప్టెంబరు 2022న కార్యాలయ వేళల తరువాత వెల్లడవుతాయో సదరు యజమానులు, మరియు
- కంపెనీ/రిజిస్ట్రారు మరియు షేర్ బదిలీ ఏజెంట్ల ద్వారా సోమవారం 19 సెప్టెంబరు 2022 తేదీకి ముందు భౌతిక రూపంలో షేర్ ట్రాన్స్‌ఫర్లు చెలామణీలో ఉన్నట్లుగా, కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టరులో సభ్యులుగా నమోదైనట్లుగా ఎవరి పేర్లయితే తెలుపబడతాయో, వారివి.

ఎఫ్) ఏప్రిల్ 1, 2020 నుండి అమలులో గల ఆదాయపు పన్ను చట్టం, 1961 ("ద IT యాక్ట్") యందలి ఫైనాన్స్ చట్టం 2020లో ప్రవేశపెట్టబడిన మార్పుల దృష్ట్యా ఒక కంపెనీ ద్వారా చెల్లింపు లేదా పంపిణీ చేయబడిన డివిడెండ్ పై షేర్‌హోల్డర్లకు పన్ను విధించబడుతుంది. తదనుగుణంగా తెలుపబడిన నిర్దేశితాల ప్రకారం, కంపెనీ డివిడెండ్ పై అవసరమైన పన్నును తీసివేయబడిన మీదట డివిడెండ్ మొత్తాన్ని చెల్లింపవలెను (TDS) కంపెనీ ద్వారా ఉంచుకొనబడిన పన్ను రేట్లు ప్రతీ షేర్ హోల్డర్ యొక్క నివాస పరిస్థితి మరియు వారి ద్వారా సమర్పించబడిన పత్రాలు మరియు కంపెనీ అంగీకరించిన మేరకు మార్పు ఉంటుంది. ఈ విషయంలో సభ్యులు ఆదాయపు పన్ను చట్టం మరియు ప్రకటనను చూడవలసిందిగా కోరబడుచున్నారు. సాధారణంగా TDS అవసరాల సమ్మతికి వీలుగా, సభ్యులు ఐటి చట్టం ప్రకారం తమ డిపాజిటరీ పార్టిసిపె ంట్లు లేదా భౌతిక రూపంలో షేర్లను కంపెనీ/RTAతో కలిగి ఉన్నట్లయితే, నివాసస్థితి, PAN నెంబరు మరియు కేటగిరీలను అప్‌డేట్ చేయవలసిందిగా కోరబడుచున్నారు.

జి) AGM యందు తమ అభిప్రాయాలను వెల్లడించదలచిన లేదా ప్రశ్నలను అడగదలచిన సభ్యులు తమ పేర్లను స్పీకరుగా investors@bdl-india.in మెయిల్‌కు మంగళవారం 20 సెప్టెంబరు 2022 నుండి గురువారం 22 సెప్టెంబరు 2022 వరకు తమ పేరు, ఫోలియో నెం/డీమ్యాట్ అకౌంట్ నెం. ఇ-మెయిల్ అడ్రసు, మొబైల్ నెంబర్‌లను మరియు సందేహాలను/ ప్రశ్నలను తెలుపుతూ నమోదు చేసుకొనవలెను. తెలుపబడిన తేది మరియు సమయానికి కంపెనీ ద్వారా స్వీకరింపబడిన అట్టి సందేహాలు/ప్రశ్నలు మాత్రమే పరిశీలింపబడతాయి మరియు సమాధానం ఇవ్వబడుతుంది. AGM లో లభ్యంగా గల సమయాన్ని దృష్టియందుంచుకొని స్పీకర్ల సంఖ్య మరియు ప్రశ్నల సంఖ్యను పరిమితం చేసే అధికారం కంపెనీకి గలదు.

హెచ్) ఏవేని సందేహాలకు, సభ్యులు షేర్ హోల్డర్ల కోసం గల FAQలు మరియు షేర్ హోల్డర్ల కోసం లభ్యంగా గల www.evoting.nsdl.comలో డౌన్‌లోడింగ్ విభాగంలో గల యూజర్ మాన్యువల్‌ను చూడగలరు లేదా టోల్ ఫ్రీ నెం: 1800 1020 990/1800 224 430 నెంబరుకు కాల్ చేయవచ్చును లేదా evoting@nsdl.co.in కు విజ్ఞప్తిని పంపుకొనవచ్చును.

భారత్ డైనమిక్స్ లిమిట్ తరఫున
సం/-
ఎస్.నాగరాజ
కంపెనీ సెక్రెటరీ

ప్రదేశము : హైదరాబాదు
తేది : 02.09.2022



తెలంగాణ ప్రభుత్వం
**బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన**
నం.E1/115/2022-23, తేది: 01.09.2022
దిగువ సంతకందారునిచే బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా, వివిధ నిధుల క్రింద అభివృద్ధి పనులకు నమోదిత కాంట్రాక్టుల నుండి టెండర్లు కోరబడుతున్నవి. **పనుల సంఖ్య: 01, పని ధర: రూ.5.00 లక్షలు:** 1) బిడ్ దాఖలు ప్రారంభ తేది: 02.09.2022 ఉ.10.00 గం. 2) బిడ్ దాఖలు ముగింపు తేది: 03.09.2022 ఉ.11.00 గం. 02.09.2022 తేదీ నుండి సైట్ అందుబాటులో ఉండగలదు. పని వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ @tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. తదుపరి వివరాలు, స్పష్టీకరణలను అన్ని పని రోజులలో కార్యాలయవేళలలో బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ మునిసిపల్ ఇంజనీర్ నుండి పొందవచ్చును. AE: 9121106496.
DIPR.No.6265-PP/CL/Advt/1/2022-23, తేది: 01.09.2022 సం/- కమిషనర్, బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్



**STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED**
Regd. Office : 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Andhra Pradesh-500063
Email : stars.mpcsl@starsmcsl.in, Regd. No. MSCS/CR/940/2014

**NOTICE**

**The 9th Annual General Meeting of the members of Stars Multipurpose Co-operative Society Limited is scheduled to be held on 27th day of September, 2022 on Tuesday at 11:00 A.M. at its registered office at 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Andhra Pradesh-500063.**

**BUSINESS ITEMS ON AGENDA**
1. To confirm the minutes of last General Body Meeting.
2. To consider and adopt the audited financial statement of accounts for the Financial Year 2021-22.
3. To consider and approve the Auditor's Report and Annual Report for the Financial Year 2021-22.
4. To consider the creation of specific reserve and other funds.
5. To consider the disposal of net profit.
6. To approve the annual budget for the Financial Year 2023-24.
7. To approve the annual action plan for the Financial Year 2023-24.
8. To consider and approve the appointment/ re-appointment of Statutory Auditors for the Financial Year 2022-23.
9. To consider the list of employees who are relatives of members of the Board or of the Managing Director.
10. To consider and approve amendments in the bye-laws of the Society.
11. Any other item, if any, with the permission of Chairman.

By order of the Board
**For Stars Multipurpose Co-operative Society Limited**
Sd/-
Managing Director

Place : Hyderabad
Date : 27th August, 2022

**Note :**
1. In case the required quorum is not present within half an hour of the scheduled time, the meeting shall be adjourned to transact the aforesaid agenda items at 11:30 a.m. on the same day i.e. 27/09/2022 and that no quorum shall be necessary in the adjourned meeting.
2. Members are requested to strictly follow the guidelines issued by the Government of India, for Covid-19 pandemic.



FORM NO.
[See Regulation 33(2)]
By Regd. A/D, Dasti Failing which by publication
**OFFICE OF THE RECOVERY OFFICER - I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT2)**
1st Floor, Triveni Complex, Abids, Hyderabad 500001

**NOTICE FOR SETTLING A SALE PROCLAMATION UNDER RULE 53 OF THE SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961 READ WITH THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993.**

RC/109/2017 26-08-2022

**HDFC BANK**
**Versus**
**SS ENTERPRISES And Others**

To,
**(CH 1) HDFV Bank,**
D. NO. 7 1 210, 3rd Floor, Burgula VC Complex, Balkampaet Road.
**(CD 1) SS Enterprises**
1 & 2, Ground Floor, Plot No. 4, Near AOC Gate, West Marredpally, Secunderabad.
**Also at:** M/s. S.S. Enterprises, MUG 465, 1st Floor, III Phase, KPHB, Hyderabad - 500072.
**Also at:** H. No. 3-43-13-A, Radhakrishna Colony, Near AOC Gate, West Marredpally, Secunderabad - 500 019.
**(CD2)** BIRADAR SRIDHAR, 1 & 2 Ground Floor, Plot No. 4, Near AOC Gate, West Marredpally, Secunderabad - 500 019.
**(CD3)** BIRADAR SHASHIDHAR, 1 & 2 Ground Floor, Plot No. 4, Near AOC Gate, West Marredpally, Secunderabad-500 019.

Whereas you the **SS ENTERPRISES And Others** was ordered by the Presiding Officer of DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2) who had issued the Recovery Certificate dated 30-01-2017 in OA/391/2015 to pay to the Applicant Bank(s) /Financial Institution(s) Name of applicant, the sum of **Rs. 18,91,566.06 (Rupees Eighteen Lakhs Ninety One Thousands Five Hundred Sixty Six And Paise Six Only)** along with pendentellite and future interest @ 24% w.e.f. **31.01.2017** till realization and costs of Rs **0 (only)** and whereas the said has not been paid, the undersigned has ordered the sale of undermentioned immovable/ Immoveable property.

2. You are hereby informed that the 30/09/2022 at 10.30 am has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. you are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attached to the said properties or any portion thereof.

**Specification of Property**
All that Residential Flat No. 101, First Floor, Gyatri Residency, Municipal No. 3-63/4/101, Plot Nos. 1 & 2, Survey No. 371, Chandanagar Village, Lingampally Mandal & Municipality, R.R. District. **Bounded on:** North: Corridor & Satircase, South: Open to Sky, East: Flat No. 106, West: Open to Sky.

Given under my hand and the seal of the Tribunal, on this date: **26/08/2022.**

**Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT2)**



**पंजाब नैशनल बैंक** .......भरोसे का प्रतीक **pnb punjab national bank** ...the name you can BANK upon!
(A GOVERNMENT OF INDIA UNDERTAKING)

కార్పొరేట్ కార్యాలయము: ప్లాట్ నెం.4, సెక్టార్-10, ద్వారక, న్యూఢిల్లీ-110075. బి.ఓ. సర్కిల్ శాస్త్ర సెంటర్, ప్లాట్ నెం.5, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టార్-32, గురు గ్రామ్-122001
ఫోన్: 0124-4176955

**స్థిరాస్తుల విక్రయానికి అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ద్వారా సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8(6) క్రింద నిబంధనల ప్రకారం చదువదగు స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగా ప్రజానీకానికి, ప్రత్యేకించి రుణగ్రస్తు(లు), హామీదారులు మరియు తనఖాదారుకు తెలియజేయునది ఏమనగా, దిగువ పేర్కొనబడిన స్థిరాస్తి/సెక్యూర్డ్ రుణదాతకు తనఖా/ఆధీనము చేయబడినది. దీని యొక్క నిర్మాణాత్మక/భౌతిక/ప్రతీకాత్మకమైన స్వాధీనతను బ్యాంకు/సెక్యూర్డ్ రుణదాతకు ఇవ్వబడినది. "యధావిధంగా" "యధాస్థితిలో" మరియు "ఏది ఎలా ఉందో అదే విధంగా" ప్రాతిపదికన దిగువన పేర్కొనబడిన పట్టికలో తెలుపబడిన తేదీ ప్రకారం బ్యాంకు/సెక్యూర్డ్ రుణదాతకు పేర్కొనబడిన రుణగ్రహీత(లు) మరియు తనఖాదారు నుండి రావల్సిన బకాయిలను రాబట్టుకొనేందుకుగాను అమ్మబడుతుంది. రిజర్వు మొత్తం మరియు ధరావత్తు సొమ్ములు ఈ క్రింద పేర్కొనబడిన ఆస్తులకు ఎదురుగా తెలియజేయబడినది.

**సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు షెడ్యూలు**

| వ. నెం. | బ్రాంచి పేరు / అకౌంటు నెం. / రుణగ్రహీత పేరు మరియు చిరునామా/ హామీదారు ఖాతా | సర్ఫేసి చట్టం, 2002 విభాగం 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది / బకాయి పడిన మొత్తం / సర్ఫేసి చట్టం, 2002 విభాగం 13(4) క్రింద స్వాధీనతా తేది / స్వాధీనతా తరహా ప్రతీకాత్మక/భౌతిక/ నిర్మాణాత్మక | స్థిరాస్తుల వివరములు తనఖా పెట్టబడినవి/ యజమాని పేరు (ఆస్తుల తనఖాదారులు) | రిజర్వు విలువ / EMD (EMD) చివరి తేది / బిడ్ పెంపు మొత్తం | ఇ-వేలం తేది మరియు సమయం | సెక్యూర్డ్ రుణదాతలకు తెలిసిన రుణాల వివరములు |
|---|---|---|---|---|---|---|
| 1 | **PNB CBB గురుగ్రామ్-(461500) ల్యాంకో ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్** చిరునామా: ప్లాట్ నెం.4, సాఫ్ట్‌వేర్ యూనిట్స్ లేఔట్, హైటెక్ సిటీ, మాదాపూర్, హైదరాబాద్-500081. తెలంగాణ మరియు ప్లాట్ నెం.397, ఉద్యోగ్ విహార్, ఫేజ్-III, గురుగ్రామ్-122016 (హర్యానా) **హామీదారులు:** Sh L. మధుసూదన్ రావు, చిరునామా: G-101, అంబియన్స్ కత్రినా, గురుగ్రామ్-122001, హర్యానా. **శ్రీమతి L. రామలక్ష్మమ్మ,** చిరునామా: ప్లాట్ నం.103, ప్లాట్ నం.132, సాయికృష్ణ రెసిడెన్సీ, కావూరిహిల్స్, మాదాపూర్, హైదరాబాద్-500081. M/s ల్యాంకో గ్రూప్ ప్రై. లి. (గతంలో M/s ల్యాంకో గ్రూప్ లిమిటెడ్) చిరునామా: ల్యాంకో హౌస్, ప్లాట్ నం.397, ఉద్యోగ్ విహార్, ఫేజ్-3, గురుగ్రామ్-122016, హర్యానా. | ఎ) 20.09.2018<br>బి) రూ.1413,20,77,160/- ప్లస్ వడ్డీ 28.08.2018 నుండి<br>సి) 06.07.2022<br>డి) ప్రతీకాత్మకం | M/s ల్యాంకో అన్‌పారా పవర్ లిమిటెడ్ పేరిట ఉత్తరప్రదేశ్, కాన్పూర్ దేహట్ జిల్లా, (గతంలో రమాబాయినగర్) భోగ్నిపూర్ తెహసీల్, భర్తౌలీ, ఖురండా, రసూల్‌పుట్, చాపర్‌ఘటా, కృపాల్‌పూర్ గ్రామంలో గల 226.77 ఎకరముల విస్తీర్ణం గల భూమి (వేలం ప్రాపర్టీ ఐడి: PUNB083450004) దిగువ తెలిపిన షెడ్యూల్ యందు స్థిరాస్తి వివరములు వివరముగా ఇవ్వబడినవి. | రూ.1093.00 లక్షలు<br>రూ.109.30 లక్షలు<br>(13.10.2022)<br>రూ.10,00,000/- | 14.10.2022 ఉ.11.00 నుండి సా.04.00 గం. వరకు | తెలియదు |

| వ. నెం. | జిల్లా | తెహసీల్ | పరగణా | గ్రామము | ఖస్రా నెం. | విస్తీర్ణం హెక్టార్లలో |
|---|---|---|---|---|---|---|
| 1 | కాన్పూర్ దేహట్ (గతంలో రమాబాయి నగర్) | భోగ్నిపూర్ | భోగ్నిపూర్ | కృపాల్‌పూర్ | 16 min<br>24 min.<br>25 min.<br>31 min.<br>32 min.<br>36 min.<br>43<br>46 min.<br>47 min.<br>49 min.<br>53 min.<br>62 min.<br>63 min.<br>64 min. | 0.6150<br>0.4720<br>0.1230<br>0.8820<br>1.6400<br>1.2190<br>2.4580<br>0.3690<br>0.4100<br>0.1640<br>0.4100<br>0.6350<br>1.0250<br>1.0650 |
| 2 | కాన్పూర్ దేహట్ (గతంలో రామాబాయి నగర్)గా పిలువబడినది | భోగ్నిపూర్ తెహసీల్ | భోగ్నిపూర్ | చాపర్‌ఘట్టా | 433 min.<br>434 min.<br>435 min.<br>591 min.<br>593 min.<br>604 min.<br>605 min.<br>615<br>617 min.<br>632 min.<br>635 min.<br>658 min.<br>666 min.<br>671 min.<br>674 min.<br>676 min.<br>677 min.<br>678 min.<br>679 min.<br>684 min.<br>758 min.<br>769 min.<br>771 min.<br>773 min.<br>775 min. | 0.1180<br>0.0100<br>0.3280<br>0.0510<br>0.1540<br>0.0920<br>0.1940<br>0.3790<br>0.1430<br>0.3080<br>0.1020<br>0. 0100<br>0.2770<br>0.6150<br>0.0410<br>0.2870<br>0.4810<br>0.0820<br>0.0510<br>0. 4100<br>0.9210<br>0.0920<br>0.1030<br>0.1020<br>0.1740 |
| | | | | | 780 min.<br>789 min.<br>795 min.<br>796 min.<br>798 min.<br>799 min.<br>802 min.<br>808 min.<br>820 min.<br>822 min. | 0.0720<br>0.0200<br>0.0920<br>0.1420<br>0.2560<br>0.2360<br>0.0210<br>0.0720<br>0.3070<br>0.4810 |
| 3 | కాన్పూర్ దేహట్ (గతంలో రామాబాయి నగర్)గా పిలువబడినది | భోగ్నిపూర్ | భోగ్నిపూర్ | రసూల్‌పూర్ భరండా | 380<br>383<br>388<br>389<br>389<br>389<br>390<br>390/2<br>391/1<br>391<br>293<br>392 | 0.2000<br>0.3070<br>0.9140<br>0.3070<br>12.1800<br>1.7420<br>6.9250<br>0.6150<br>0.8190<br>10.4280<br>0.1130<br>3.9960 |
| 4 | కాన్పూర్ దేహట్ (గతంలో రామాబాయి నగర్)గా పిలువబడినది | భోగ్నిపూర్ | భోగ్నిపూర్ | భర్తౌలీ | 664<br>666<br>666<br>669<br>669<br>670<br>670<br>678<br>678<br>678/1<br>679<br>679<br>679/3<br>671<br>671<br>672<br>672<br>672 | 0.2960<br>0.1540<br>0.0100<br>1.3310<br>2.5710<br>0.0100<br>3.0640<br>0.8190<br>0.7480<br>0.3790<br>0.0510<br>0.1840<br>1.290<br>1.7410<br>19.8110<br>1.1270<br>0.7380<br>0.4200 |

**ఇ-వేలం యొక్క సంక్షిప్త నియమ నిబంధనలు:** సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 మరియు దిగువ నిబంధనలకు కట్టుబడి అమ్మకము నిర్దేశిత నియమ నిబంధనల ప్రకారం నిర్వహింపబడుతుంది: 1) ఆస్తులు "యధాతథంగా" మరియు **"ఎక్కడ ఎలా ఉందో అలాగే" ప్రాతిపదికన మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మబడతాయి.** 2) ఈ పైన షెడ్యూలు యందు పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు అధీకృత అధికారి సమాచారం నిమిత్తం స్పష్టంగా తెలిసికొనబడినవి. కానీ అధీకృత అధికారి ఎటువంటి తప్పులకు, తప్పుడు వ్యాఖ్యలకు లేదా ఈ ప్రకటన యందలి విస్మరణలకు జవాబుదారీ కాదు. 3) అమ్మకము దిగువ సంతకందారుచే వెబ్‌సైటు https://www.mstcecommerce.com పై లభ్యంగా గల ఇ-వేలం ప్లాట్‌ఫామ్‌పై **14.10.2022న 11.00 గం.లకు** తెలుపబడిన విధంగా నిర్వహింపబడును. 4) అమ్మకపు సవివర నియమ నిబంధనల కోసం, దయచేసి www.ibapi.in, www.mstcecommerce.com, www.pnbindia.in నూ చూడగలరు.
సర్ఫేసి చట్టం, 2002 యొక్క నిబంధన 8(6) క్రింద జారీ చేయబడిన చట్టబద్ధమైన అమ్మకపు ప్రకటన.

తేది: 02.09.2022, ప్రదేశము: గురుగ్రామ్ — సెక్యూర్డ్ రుణదాత, అధీకృత అధికారి, 8527977711, పంజాబ్ నేషనల్ బ్యాంక్

వార్త

అదృష్టాన్ని నమ్ముకోవడం కంటే ధైర్యాన్ని నమ్ముకోవడం మంచిది.

-సెనెకా

# చేయూత చేతల్లో ఇవ్వాలి!


'కల్లాకపటం కాననివాడా లోకంపోకడ తెలియనివాడా'అంటూ రైతులను ఉద్దేశించి ఒక పాట రాస్తూ పల్లెటూళ్లలో చెల్లనివాళ్లు, పాలిటిక్స్‌తో బతికేవాళ్లు ప్రజాసేవ అని అరిచేవాళ్లు, ఓట్లు గుంజించి నిను మరిచేవాళ్లే, పదవులు స్థిరమని భ్రమసేవాళ్లు నీవే దిక్కని ఒత్తురుపదవోయ్...రోజులు మారాయ్ అంటూ ఆరు దశాబ్దాల క్రితమే ఓ సినీకవి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ స్థితి వచ్చేరోజు, ఆ రోజులు మారి ఆ కవి కల నిజమయ్యే కోసం ఇంతకాలంగా రైతులు ఆశతో ఎదురుచూస్తూనే ఉన్నారు. ఆశ, నిరాశాలమధ్య నిస్పృహాలతో నీరసించి దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు, పాల్పడుతున్నారు. గత యేడాది దేశవ్యాప్తంగా నాలుగు వేల ఎనిమిదివందలకుపైగా రైతులు ఐదువేల నూటఇరవై ఒక్క మందికిపైగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇక రైతుకూలీలు మరో ఐదువేల ఐదువందల అరవై మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. గత రెండున్నర దశాబ్దాలలో దాదాపు నాలుగు లక్షలమందికిపైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు ఎన్‌సీఆర్‌బీ నివేదిక స్పష్టం చేస్తున్నది. ఇక లెక్కల్లోకి రాని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని పాలకులు ఎంతగా చెప్పుకుంటున్నారో వ్యవసాయరంగం అంత కుదేలైపోతున్నదనేందుకు ఈ ఆత్మహత్యలు అద్దం పడుతున్నాయి. రోజురోజుకు వ్యవసాయం పట్ల మరింత గౌరవం తగ్గుతున్నది. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా రైతులకు సంబంధించి సమస్యలు జటిలమైపోతున్నాయి. విత్తేనాటి నుండి పంట అమ్ముకునే వరకు అడుగడుగునా కష్టాలే. తలతాకట్టుపెట్టి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతున్నారు. మొన్న పొగాకు రైతులు, నిన్న పత్తి, మిర్చి, ఇలా ఒకటేమిటి ప్రతి పంట రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలో ఉండి నాగలిపట్టి మడిలో తేలిన కుటుంబాల నుంచి వచ్చిన పెద్దలే చట్టసభలకు ఎక్కగానే పుట్టిపెరిగిన వ్యవసాయానికి తిలోదకాలు ఇస్తున్నారు. రంగుల హరివిల్లు లాంటి రాజకీయ రంగంలో కాలుమోపగానే తమదర్పాన్ని మరుస్తున్నారు. కర్తవ్యాన్ని విస్మరిస్తున్నారు. ఇలాంటి దురదృష్టపు పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న రైతుబంధు లాంటి పథకాలు రైతులకు కొంతలో కొంత ఊరట కల్పిస్తున్నాయి. అయితే రైతుల రుణాల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ అంతగా అమలు కావడంలేదు. కొందరు బ్యాంకు అధికారుల హస్తలాగవంతో కొన్ని ప్రాంతాల్లో రైతులు ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకు నిర్వహణ ఖర్చులు అంటున్నారు, వడ్డీలంటున్నారు, ఇన్సూరెన్స్ అంటున్నారు ఇలా కనపడని, కనపడే ఖర్చులు రాస్తూ అక్కడికక్కడే బుక్ అడ్జస్‌మెంట్ చేస్తున్నారనే విమర్శలున్నాయి. అందుకే ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తాము విడుదల చేస్తున్న డబ్బు వాస్తవంగా రైతులకు ఏమేరకు చేరింది? అందులో ఎంత వడ్డీకి పోయింది? తదితర వివరాలు అన్నీ ఆడిట్ చేయిస్తే రైతులకు కొంతమేలు జరిగే అవకాశం ఉంది. ప్రకృతి చేస్తున్న బీభత్సంతోపాటు తోటిమానవుడు చేస్తున్న దగాతో రైతులు కుదేలవుతున్నారు. గత మూడు నెలలుగా కురుస్తున్న ముసుర్లు, వర్షాలు, వరదలతో లక్షలాది ఎకరాల్లోని మెట్టపంటపూర్తిగా దెబ్బతిన్నది. ముఖ్యంగా పత్తిరైతులు కోలుకోలేకపోతున్నారు. ఇక కళ్లముందు నాసిరకం విత్తనాల్లో పురుగుమందులతో రైతులను దోపిడీ చేస్తున్నా పాలకులు అంతగా పట్టించుకోవడం లేదు. అందిన చోటల్లా అప్పులు చేసి తీరా పంటచేతికి అందే సమయంలో విత్తనాలు నాసిరకమనో, నకిలీవనో తేలడంతో రోగానికి కొట్టిన పురుగుమందులు బోగస్ కావడంతో రైతు కుప్పకూలిపోతున్నాడు.ఈ యేడాది కూడా నకిలీ రకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు రైతులను నిలువునా ముంచాయి.ఎప్పటికప్పుడు ఈనకిలీ, నాసిరకం వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతామని, చట్టాన్నిమరింత కఠినతరం చేస్తామని చెప్తున్నారే తప్ప అవి ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితమవుతున్నాయి. రెండు తెలుగురాష్ట్రాల్లోనే నకిలీ, నాసిరకం క్రిమిసంహారక మందులు, ఎరువులు, విత్తనాల వ్యాపారం దాదాపు ఐదారు వందల కోట్లరూపాయల వరకు ఉంటుందని అనధికార అంచనా. విత్తన చట్టం రైతులకంటే వ్యాపారస్తులకు ప్రయోజనకరంగా ఉంది. దీనిని మార్చాలని రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మోసపోకుండా పటిష్టమైన చట్టాన్ని చేయాలని ప్రతిపాదనలు దశాబ్దాల తరబడి కేంద్రప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్నాయి. మొత్తం వ్యవసాయరంగం అస్తవ్యస్తంగా ఉంది. ఈ తరుణంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఇరవైఆరురాష్ట్రాలకు చెందిన రైతు నాయకులు, రైతు ప్రతినిధులతో హైదరాబాద్‌లో సమావేశమై వారి సమస్యలపై రెండు రోజులపాటు సుదీర్ఘంగా చర్చించారు. దేశవ్యాప్తంగా రైతు ఐక్యవేదికను రూపొందించి తద్వారా సమస్యల పరిష్కారానికి, పోరాటం చేసేందుకు సంసిద్ధమవుతున్నట్లు ఇచ్చిన సంకేతాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. ఏదిఏమైనా రైతులను ఆత్మహత్యల బాట నుంచి మళ్లించేందుకు త్రికరణ శుద్ధిగా ప్రయత్నాలు జరగాలి. వారు నమ్ముకున్న భూమి వెనుక నేటి సమాజం, ప్రభుత్వం, సాంకేతిక పరిజ్ఞానం తమ వెంట ఉన్నాయనే విశ్వాసాన్ని వారిలో కలిగించాలి. రైతుల్లో విశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు.రాజకీయాలకు అతీతంగా రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగాలి. చేపట్టే కార్యక్రమాల్లో అవినీతికి ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ప్రకృతి సహాయనిరాకరణతోపాటు మానవ వంచనకు గురై కృంగికృశించిపోతున్న రైతన్నలకు అభయహస్తం అందించాలి. చేయూత చేతల్లో ఇవ్వాలి.

కట్టెలు కొట్టేవాడు వచ్చినా చెట్టు తన నీడను ఇచ్చినట్లే, మీ ఇంటికి శత్రువు వచ్చినా అతిథ్యం ఇవ్వాలి.



ఫిలిప్స్

ఏదైనా మంచి సాధించాలనుకున్నప్పుడు శ్రమించే భావం, విమర్శలను భరించే సహనం ఉండాలి.



షేక్స్‌స్పియర్

# తెలంగాణ అభివృద్ధే బిజెపి లక్ష్యం

రాష్ట్రం ఏ రీతిన అభివృద్ధి జరగాలన్నదే బిజెపి తపన. ప్రజాసంక్షేమం కోసమే కెసిఆర్‌పై కొట్లాట. కానీ అభివృద్ధి ఊసెత్తని కెసిఆర్ ప్రజలను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. గోదావరి జలాలలో తెలంగాణ వాటా కోసం తెలంగాణ గొంతెత్తిన మొదటిపార్టీ బిజెపి. గోదావరి జలాలతో తెలంగాణ సుభిక్షం కావాలని పాదయాత్రచేసిన పార్టీ బిజెపి. న్యాయంగా తెలంగాణకు దక్కాల్సిన 575టిఎంసిల లో 299 టిఎంసిలే చాలని తెలుగుదేశం నేతలతో ఒప్పందం చేసుకున్న ఘనుడు కెసిఆర్. ఇంతకంటే తెలంగాణకు జరిగిన అన్యాయం, దగా మరొకటి ఉండదు.ఉమ్మడి రాష్ట్రంలో ప్రాంతాల మధ్య అసమానతల గురించి పోరాడాం. కాని స్వరాష్ట్రంలో ఒక ప్రాంతానికి, మరో ప్రాంతానికి మధ్య జిల్లా,జిల్లాలకు మధ్య అసమానతలు పెరగడానికి, అభివృద్ధిలో సమతుల్యత దెబ్బ తినడానికి కెసిఆర్ అసమర్థ విధానాలే కారణం కాదని ఏ తెలంగాణ బిడ్డ అయినా అనగలడా?



బండి సంజయ్‌కుమార్

'దోపిడీ చేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుముతాం- ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణంతోనే పాతరేస్తం' అని 1969లో ప్రజా సమితి సదస్సులో తెలంగాణ వైతాళికుడు, మహాకవి కాళోజీ అన్నారు. వలసలు పోయే దీనావస్థ పోవాలని, తెలంగాణ రాష్ట్రంలోనే కొలువులు కావాలని, నీళ్లు, నిధులు సొంత రాష్ట్రం ఉంటేనే సాకారం అవుతాయని కొట్లాడి తెలంగాణ సాధించుకున్నాం. మరి ఈ ఎనిమిదేళ్లలో మన గతిఏమైంది. మన బిడ్డలకు కొలువులు వచ్చినయా, మన బీడు భూములు పచ్చగైనయా, ధనికరాష్ట్రంగా ఉన్నతెలంగాణ నిధులు మన ప్రాంతాల అభివృద్ధికి దోహదపడినాయా అన్నది మనమందరం ఆలోచించాలి. నేను లేకపోతే తెలంగాణ ఆగమవుతుందని కెసిఆర్ ప్రగల్భాలు పలుకుతున్నారు. అసలు మీరు అధికారం చేపట్టాక సాధించిన ఘనత ఏమిటో శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యం ఉందా? 'ఆడలేక మద్దెలు ఓడి అన్నట్లు' మీ అసమర్థ పాలనను కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వంపై నిందలు మోపేందుకు చేయని ప్రయత్నం లేదు. అభివృద్ధే ధ్యేయంగా దూసుకుపోతున్న నరేంద్ర మోడీపై మీరు చేసే విమర్శలు 'సూర్యుడిపై ఉమ్మివేసినట్టే' అనే విషయం తెలంగాణ ప్రజలకు ఇప్పటికే అర్థం అయింది. గతంలో నిధులన్నీ చిత్తూరుజిల్లాకు తరలించుకుపోతున్నారని ఉమ్మడి రాష్ట్ర శాసనసభలో మీ ఎమ్మెల్యే బల్లగుద్ది ప్రశ్నించారు. ఈ విషయంపై ఆనాడు తెలంగాణ శాసనసభ్యులు ఒకరు కోర్టులో కేసు కూడా వేశారు. ఇప్పుడు స్వరాష్ట్రంలో జరుగుతున్నదేమిటో జగమెరిగిన సత్యం. గజ్వేలు, సిరిసిల్ల, సిద్ధిపేట మినహా రాష్ట్రంలో ఇతర నియోజకవర్గాల అభివృద్ధిపై కెసిఆర్ ప్రభుత్వం చర్చించగలదా? ఈరోజు ఎంపిటిసి మొదలు ఎమ్మెల్యే,ఎంపి వరకు తమ నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే అధికారపక్షం గూటికి చేరాల్సిందేనని పరిస్థితి కల్పించారు. 2018లో కాంగ్రెస్ పార్టీ బిఫారమ్‌పై గెలిచిన 12 మంది ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ ఎల్పీలో విలీనం చేసుకుని కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేశారు. 2014లో తెలుగుదేశం నుండి గెలిచిన ఎమ్మెల్యేల విషయంలోనూ టిఆర్ఎస్ ఇదే అప్రజాస్వామిక వైఖరిని ప్రదర్శించింది. మరి అధికార పార్టీలోకి మారిన తరువాత వారి నియోజకవర్గాలలో జరిగిన అభివృద్ధి ఏమిటో ఆ ప్రజాప్రతినిధులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. నేడు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు నాతోనే తెలంగాణలో ప్రజాస్వామ్యం నిలబడిందని సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. ప్రజాప్రతినిధులు రాజీనామా చేస్తే తప్ప వారు ప్రాతినిధ్యం వహించే ప్రాంతాలు అభివృద్ధి కావనే పరిస్థితి కెసిఆర్ తీసుకువచ్చారు. ప్రతిపక్ష పార్టీలో చేరి కూడా నియోజకవర్గం అభివృద్ధి సాధించవచ్చని రాజగోపాల్‌రెడ్డి నిరూపించారు. ఏళ్లతరబడి నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలన్నింటికీ రాజగోపాల్‌రెడ్డి రాజీనామా తరువాత మోక్షం లభిస్తుంది. అసలు కెసిఆర్ దృష్టిలో తెలంగాణ ఆగం కావడమంటే ఏమిటి? ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి కాకుండా వారి దైనందిన జీవితాలు అతలాకుతలం కావడమా? తమ పిల్లలకు




నైపుణ్యమైన విద్య, ఏదైనా జబ్బు చేస్తే ఆధునికమైన వైద్యం అందించుకోగలడమా? ఈ రెండు విషయాలోల కెసిఆర్ తన హామీలను అమలు చేయగలిగారా అన్నది తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. కేజీ టూ పిజి ఉచిత విద్య,ప్రతి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, ప్రతి మండల కేంద్రంలో నలుగురు డాక్టర్లతో 30 పడకల దవఖానా, ప్రతి నియోజకవర్గంలో వంద పడకలతో ఏరియా హాస్పిటల్ ఇవి కెసిఆర్ ఎన్నికల మేనిఫెస్టో హామీలు. తాను ఇచ్చిన ఏ హామీని కెసిఆర్ అమలు చేయలేదు. ఈ హామీలపై మాట్లాడేందుకు కెసిఆర్ నోరువిప్పకపోవడం వెనుక మతలబు ఏంటో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. రాష్ట్రంలో 50 శాతానికి పైగాఉన్న బిసిలపట్ల కూడా కెసిఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. బిసి విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ.3,500 కోట్ల ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. చేసిన పనులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో సర్పంచ్‌లు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. దళిత బంధు తరహాలోనే బిసిబంధు ప్రకటిస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పారు.ఇప్పుడు ఆఊసే ఎత్తడం లేదు. సబ్సిడీ రుణాల కోసం బిసి కార్పొరేషన్‌లో దరఖాస్తు చేసుకున్న 5.50 లక్షల మంది గతనాలుగేళ్లుగా పడిగాపులు పడుతున్నారు. ఎంబిసి కార్పొరేషన్‌కు రూ. వెయ్యి కోట్లు కేటాయిస్తామని చెప్పి ఆర్భాటం చేసి చివరకు మొండి చేయిచూపారు. నాయీ బ్రాహ్మణులు, రజకులు వంటి వృత్తిదారులకు సైతం బడ్జెట్‌లో కేటాయించిన నిధులను సైతం ఖర్చు చేయని మోసకారి ప్రభుత్వం కెసిఆర్‌ది. రాష్ట్రం ఏరీతిన అభివృద్ధి జరగాలన్నదే బిజెపి తపన. ప్రజాసంక్షేమం కోసమే కెసిఆర్‌పై కొట్లాట. కానీ అభివృద్ధి ఊసెత్తని కెసిఆర్ ప్రజలను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. గోదావరి జలాలలో తెలంగాణ వాటాకోసం తెలంగాణ గొంతెత్తిన మొదటి పార్టీ బిజెపి. గోదావరి జలాలతో తెలంగాణ సుభిక్షం కావాలని పాదయాత్రచేసిన పార్టీ బిజెపి.న్యాయంగా తెలంగాణకు దక్కాల్సిన 575టిఎంసిల లో 299 టిఎంసిలే చాలని తెలుగుదేశం నేతలతో ఒప్పందం చేసుకున్న ఘనుడు కెసిఆర్. ఇంతకంటే తెలంగాణకు జరిగిన అన్యాయం, దగా మరొకటి ఉండదు.ఉమ్మడి రాష్ట్రంలో ప్రాంతాలమధ్య అసమానతల గురించిపోరాడాం.కాని స్వరాష్ట్రంలో ఒక ప్రాంతానికి, మరో ప్రాంతానికి మధ్యజిల్లా, జిల్లాలకు మధ్య అసమానతలు పెరగడానికి, అభివృద్ధిలో సమతుల్యత దెబ్బతినడానికి కెసిఆర్ అసమర్థ విధానాలే కారణం కాదని ఏ తెలంగాణ బిడ్డ అయినా అనగలడా? రుణమాఫీ అమలు కాలేదు. కౌలు రైతులకు రక్షణ లేదు. గొర్రెల పంపిణీ ఆగిపోయింది. గిరిజనుల పోడుభూములకు పట్టాల సమస్య అటకెక్కింది. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు రాలేదు. సొంత జాగా ఉన్నవాళ్లకు రూ.3 లక్షల సాయం అమలు కాలేదు. దళితబంధు అర్హులందరికీ అమలు చేస్తామన్న మాట మరిచారు. గిరిజనులకు ఆర్డినెన్సు తెచ్చి 10శాతం రిజర్వేషన్ ఇచ్చే అవకాశం ఉన్నా పట్టించుకోలేదు. ఉద్యోగులు, పెన్షన్ దారులకు కనీసం సక్రమంగా వేతనాలు ఇవ్వలేని దుస్థితిలోకి రాష్ట్రాన్ని నెట్టివేశారు.విఆర్ఎలకు పేస్కేల్ ఇస్తామన్న హామీగాలిలో కలిసిపోయింది. ఈ రకంగా కెసిఆర్ పాలన వల్ల అన్ని రకాలుగా తెలంగాణ ఇప్పటికే ఆగమైంది. 'ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా' అన్నట్లుంది కెసిఆర్ పాలన. ఎనిమిదేండ్ల తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బిజెపిపై ఎక్కడలేని అక్కసు వెళ్లగక్కుతున్నారు కెసిఆర్. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి ఆ నెపం బిజెపిపై నెట్టాలనే కెసిఆర్ ఎత్తులను తెలంగాణ ప్రజలు ఎవరు నమ్మరు. అసలు కెసిఆర్‌నే నమ్మేస్థితిలో తెలంగాణ ప్రజలు లేరు. కెసిఆర్ కుటుంబ, నియంతృత్వ పాలనలో ఆగమైన తెలంగాణను రక్షించుకోవడమే తెలంగాణ ప్రజల తక్షణ కర్తవ్యం. తెలంగాణ ప్రజల ఈతక్షణ కర్తవ్యాన్ని నెరవేర్చే దిశలో బిజెపి అండదండగా ఉంటుంది. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అన్నారు మహాకవి దాశరథి అటువంటి భవ్యతెలంగాణ కోసమే బిజెపి పోరాడుతుంది. దీనికి యావత్ తెలంగాణ సమాజం అండగా నిలవాలని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాం. ●

(రచయిత: పార్లమెంటు సభ్యులు)

# కష్టాల కడలిలో కాంగ్రెస్ పార్టీ

డా.డి.వి.జి.శంకరరావు

కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాల తరబడి పదవులు అనుభవించ ఇటీవల పార్టీని వీడిన గులాం నబీ ఆజాద్ ఆ పార్టీలో లోటుపాట్లను ఎత్తిచూపిస్తున్నారు. అందరికీ అవి తెలిసినవే అయినా ఆయన చెప్పడం కొంత విశేషం. ఆయన ఏమంటారంటే అనారోగ్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు స్పెషలిస్ట్ వైద్యం అవసరం. కానీ అదిప్పుడు కాంపౌండర్ల మీద ఆధారపడి ఉంది అని నిజమే. కానీ అది ఎలా ఉందంటే కన్నతల్లి బాగున్నంత సేపూ సేవలు పొంది, ఆవిడ అనారోగ్యం పాలైనప్పుడు వదిలిపారిపోతూ, ఈవిడనెవరికైనా చూపించండ్రా అంటూ సలహాలిచ్చిన కొడుకు వరుసలాగుంది. గులాం నబీ ఆజాద్ కాంగ్రెస్‌పార్టీకి అందించిన సేవలకన్నా ఆ పార్టీ ఆయనకిచ్చిన పదవులే ఎక్కువ.అయితే కాంగ్రెస్ పార్టీ గురించి ఆయన చెప్పింది వాస్తవదూరం కాదు, కానీ ఆయన చెప్పడమే అనౌచిత్యం. కాంగ్రెస్ కష్టాలు అకస్మాత్తుగా వచ్చినవి కావు. అలాగే బిజెపి కాంగ్రెస్‌ముక్త్ భారత్ ప్రతిజ్ఞవల్ల వచ్చినవీ కావు. స్వయంకృతం. దీర్ఘకాలికం. హైకమాండ్ భజనపరుల్ని నమ్మి, బలమైన నేతల్ని వదులుకుని ఊహల్లో బతకడం. రాష్ట్రాల వారీగా బలమైన నేతలుండేవారు. వాళ్లున్నంతవరకూ హస్తినలో పైరవీకారులకు



ఊపిరి ఆడేది కాదు. వాళ్లని బలహీనపర్చడమో, వదిలించుకోవడమో ముఖ్యకార్యక్రమంఅయ్యేది. అక్కడే విచక్షణ ఉపయోగించాల్సిన అధ్యక్షులు ఆ పనిమాత్రం చేసేవారు కాదు. అహంకారంతో కొందరిని,నిర్లక్ష్యంతో కొందరిని అలా అలా వదులుకుంటూ వెళ్లారు. ఇప్పుడీ స్థాయికి చేరుకున్నారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు.చరిత్ర నుండి అనుభవాల నుండి పాఠాలు నేర్చుకోగలిగితే రానున్న ఉపద్రవం చూడగలిగితే, అందుకు చేయాల్సింది అన్యమనస్కంతో ఉన్నరాహుల్ అధ్యక్ష పగ్గాలు చేపట్టాలని ఒత్తిడి తేరాదు. అధ్యక్ష ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి.మళ్లీ అభ్యర్థుల్లో కొందరికి గాంధీకుటుంబపు ప్రత్యేక ఆశీస్సులు ఉండరాదు.శశిథరూర్ లాంటివాళ్లు పోటీకి ముందుకు వస్తున్నప్పుడు సరేనని చెప్పగలగాలి. అదే పద్ధతిరాష్ట్రాల్లో కూడా అమలవ్వాలి. కాంగ్రెస్ ముందుగా తాను జాతీయపార్టీని అన్న సంగతి పక్కన పెట్టాలి.ఏరాష్ట్రానికి ఆరాష్ట్రంలో ఎదగానికిప్రయత్నించాలి. అక్కడి నాయకత్వంపై పెత్తనం మాని, సహకారం అందించాలి. స్థానిక సమస్యల్ని నెత్తికెత్తుకుని, కొన్ని ప్రాంతీయ పార్టీల సమాఖ్యంగా ముందుబలపడాలి. అదే సమయంలో జాతీయసమస్యలపై తనదైన భిన్నవైఖరి ప్రదర్శించాలి. ఇప్పటికీ దేశంలో అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్‌అంటే తెలిసిన వారు అంతో ఇంతో ఉన్నారు కాబట్టి అదేపునాదిగా మళ్లీ ఎదిగే ప్రయత్నాలు చేయాలి. బలమైన అధికారపక్షమే కాదు బలమైన ప్రతిపక్షం ఉండడం ప్రజాస్వామ్యానికి ఎంతో అవసరం. ●

# ప్రజావాక్కు



## మౌలిక వసతులు కల్పించాలి

జగనన్న కాలనీల్లో పక్కా గృహనిర్మాణం వేగం పుంజుకోవడం లేదు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో తొలి విడతలో 68,948 ఇళ్లను మంజూరు చేయగా వీటిల్లో 6894 మంది వివరాలు ఆన్‌లైన్‌లో ఇంకా నమోదు కాలేదు. 600ఇళ్లను ఇంకా మంజూరు చేయలేదు. గుంటూరు నగరంలోని60వేలమంది లబ్ధిదారులకు పేరేచర్ల,కొర్నెపాడు, లాం, దామరపల్లిలో లేఅవుట్‌లు వేసినా ఆశించిన పురోగతి లేదు. ఇసుక ఉచితంగా,సిమెంటు,ఇనుము ఇతర మెటీరియల్ తక్కువధరకు సరఫరాచేస్తామని అధికారులు ప్రకటించినా మెటీరియల్ సకాలంలో అందడం లేదు. కొన్ని కాలనీల్లో ఇప్పటికీ మౌలికసదుపాయాలు కల్పించలేదు.తెనాలి నియోజవర్గంలోని వివిధ కాలనీల్లో ఇళ్ల నిర్మాణం చాలా మందగమనంగా సాగుతోంది. మౌలిక సదుపాయాలు కల్పించేలోగా వర్షాలు రావడం, నీరు నిల్వ ఉండిపోవడం, పనులు ముందుకు సాగకలబ్ధిదారులు కూడా కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి కనబర్చడం లేదు. ముందు నీరు సౌకర్యాలు కల్పించండి.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

## దర్యాప్తు సంస్థలపనితీరు మెరుగుపడాలి!

రాష్ట్రంలో అవినీతి కేసుల దర్యాప్తు నత్తనడకన సాగటంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడం ఇది తొలిసారి కాదు. కేంద్ర దర్యాప్తు సంస్థ పనితీరు కూడా పేలవంగా ఉంది. సిబ్బంది కొరత,ఆధునికసాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా వినియోగించుకునే పరిస్థితి లేదు. సిసి కెమెరాలు అమర్చరు, అమర్చినా అవి పని చేయవు. పాలకులే అవినీతిపరులై చట్టాలలో లొసుగులను ఆసరాగా చేసుకొని వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. ఇది ఒక విష వలయం. న్యాయమూర్తులు ఈ కోణంలో పరిశీలించి తగు ఆదేశాలు ఇవ్వాలి. ముఖ్యంగా ఆర్థిక నేరగాళ్లకు సత్వరం శిక్షలు పడేలా వ్యవస్థను బలోపేతం చేయాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## వైఖరి మారాలి

ఇంజినీరింగు, వైద్యవిద్యలను మాతృభాషలలోనే బోధిస్తామంటున్న ప్రభుత్వాలు, ప్రాథమికస్థాయి బడుల్లో మాతృభాష లో బోధనకు మాత్రం చొరవ తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వాల వైఖరి మారాలి. కేవలం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపాలి. అంటే ప్రభుత్వ పాలన అంతా మాతృభాషలోనే జరిగితేనే ఇంజినీరింగ్, వైద్యవిద్యలు కూడా మాతృభాషలో బోధన జరుగుతుంది.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## సిపిఎస్ వెంటనే రద్దు చేయాలి

అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానన్న ముఖ్యమంత్రి నూటడెబ్బై వారాలు గడిచినా అమలు చేయకపోవడంతో సెప్టెంబరు మొదటి తేదీన మిలియన్ మార్చ్‌తో ఆందోళనకు దిగిన ఉద్యోగులకు నోటీసులు, బైండోవర్ కేసులు, అక్రమఅరెస్టులతో వేధింపులకు గురిచేయడంసరికాదు. ఇలాంటి చర్యలతో ఉద్యోగులు మనోభావాలు దెబ్బతిని మానసిక ఆందోళనకు గురై సక్రమంగా విధులు నిర్వర్తించలేరు. ఫలితంగా ప్రజాసమస్యలపై దృష్టి సారించకపోవడంతో కక్షిదారులు దస్త్రాలు పేరుకుపోయి అసమానతలు తలెత్తే ప్రమాదం ఉంది. అసలే సిబ్బంది కొరత ఉన్నా అదనపు సమయం పనిచేసి ప్రభుత్వం చేపడుతున్న కొంగొత్త పథకాలనూ ప్రజలకు చేరువ చేస్తున్న పనితీరు మరువరాదు. కావున ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని సిపిఎస్ రద్దు చేయాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

## తండ్రికి తగని తనయుడు

జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవికోసం తండ్రి వై.ఎస్సార్ సేవ చేసిన పార్టీకి ద్రోహం చేశారు. వేరు కుంపటి పెట్టుకుని ఓదార్పు యాత్ర చేశారు. కాంగ్రెస్ పార్టీ తనకి అన్యాయం చేసిందని ప్రజల వద్దఏడ్చుకున్నారు. వారు సానుభూతి పొంది ముఖ్యమంత్రి కాగలిగారు. పదవి కోసం అధికారం కోసం తాను ఎంతకైనా తెగిస్తానని నిరూపించుకున్నారు. కొడుకు జగన్‌కి విరుద్ధమైన మనస్తత్వం కలవారు వె.ఎస్సార్. ఆయన తన రాజకీయ జీవితంలో ఏనాడు పదవుల కోసం పాకులాడలేదు. పదవులు ఇచ్చినా ఇవ్వకపోయినా కడవరకు కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారు. నమ్మకానికి, సేవాగుణానికి నిలువెత్తు నిదర్శనం వైఎస్సార్.

-మిథునం, హైదరాబాద్

## పెంచుడేనా! తగ్గింపు లేదా?

దేశంలో నిత్యావసర వస్తువుల సరుకుల ధరలు పెంచుడే గాని తగ్గింపు లేదు.సిలిండర్, పెట్రోల్, డీజిల్, బంగారు, వజ్రాలు, వెండి, కూరగాయలు, వస్తువులు, ఆహార పదార్థాలపై జిఎస్టీ, వస్త్రాలు,వాహనాల ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు, బ్యాంక్ రుణాల వడ్డీ రేట్లు ఒకటేమిటి అన్నీ పెరిగి సామాన్యుడు, మధ్యతరగతి ప్రజలు అవస్థలు పడుతున్నారు.పెరుగుతున్న ధరలతో సామాన్యులు విలవిల్లాడుతున్నారు. ఒకపూట భోజనం కూడా చేయలేకపోతున్నారు. కావున ప్రభుత్వంధరల నియం త్రణ మార్గం వెతకాలి. సామాన్యులకు ఊరట కల్పించాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

# పౌష్టికాహార లోపాన్ని జయించలేమా?

డా.ముచ్చుకోట సురేష్‌బాబు

కేంద్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నామని గొప్పగా ప్రచారం చేస్తున్నది. కానీ చిన్నారులు పొత్తి కడుపుల్లోనే చిదిమిపోతున్నారనే నిజం చాలా మందికి తెలియదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాల్లో పోషకాహార లోపం సమస్యగా ఉంది. కానీ ఈ సమస్య తీవ్రత అన్ని దేశాల కంటే మనదేశంలో అధికంగా ఉంది. ఉండవలసిన బరువు కంటే తక్కువ బరువుఉన్న పిల్లలు 40శాతం ఇండియాలోనే ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ప్రతి యేటా మనదేశంలో సగంవరకూ శిశుమరణాలు పౌష్టికాహార లోపంవల్లే సంభవిస్తున్నాయి.మహిళల్లో కూడా పౌష్టికాహార లోపం సమస్య తీవ్రంగాఉంది. 56 శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నట్లు సర్వేలు తెలియచేశాయి. దీనికి కారణం పేదరికం, నిరక్షరాస్యత, ఎక్కువగా ఉన్న కుటుంబాల పిల్లల్లో పౌష్టికాహారం లోపాలు ఎక్కువగా ఉన్నాయి.పౌష్టికాహార లోపాలను సరిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. ఐసిడిఎస్, గర్భిణీల, బాలల ఆరోగ్య కార్యక్రమాలు చేపడుతున్నాయి.మనదేశంలో1982 నుంచి పౌష్టికాహార వారోత్సవాలు జరుపుకుంటున్నాము. ప్రజల్లో పౌష్టికాహారంపై అవగాహన తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు. యూనెసెఫ్ 2022 నివేదికను విడుదల చేసింది.ఈ నివేదిక భయానక నిజాలను బయటపెట్టింది.పౌష్టికాహార లోపంతో ఆరు నుంచి 36 నెలల్లోపు పిల్లలు 47శాతం మంది ఉండగా,ఆరు నుంచి ఎనిమిది నెలల్లోపు 52శాతం మంది పిల్లలు చనిపోతున్నారని వెల్లడించింది. 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 33.23 లక్షల మంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని పోషక ట్రాక్‌యాప్‌లో పొందుపరచిన సమాచారం.అంతేకాకుండా గర్భస్థ శిశువులతోపాటు తల్లుల మరణాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. మూడు పూటలు పిల్లలకు సరిపడ తిండిలేక న్యూమోనియాతో బాధపడుతూ 28.9 శాతం పిల్లలు ప్రతియేటా చనిపోతున్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహార లోపంతో శరీరంలో కాల్షియం, ఐరన్ లోపం వల్ల ప్రసవం కాకుండానే 32శాతం మంది చనిపోతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో నిరుపేదలు పిట్టల్లా రాలిపోతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు పేదలను పూర్తిస్థాయిలో ఆదుకోవడం లేదని తెలుస్తోంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రంలో రూపాయికే కిలో బియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల ఆకలి చావులను నివారించవచ్చునని ప్రభుత్వంచెబుతున్నది. కానీ రూపాయి కిలోబియ్యం పంపిణీ చేసినప్పటికీ వాటికితోడు నిత్యావసర వస్తువులు అందుబాటులో లేవు. పైగా రాష్ట్రవ్యాప్తంగా 49 శాతం మంది కుటుంబాలకు మూడుపూటల తిండి దొరకడం లేదని సమాచారం. ఒకవేళ దొరికినా అన్నం కారంపొడి వేసుకొని తింటున్నారని పలు అధ్యయన నివేదికల్లో బయటపడింది.దీంతో ఆయా కుటుంబాలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నట్లు తెలిసింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా పిల్లలకు సరైన పోషక విలువలున్న ఆహారం అందించడం లేదని తేలింది. చాలావరకూ అంగన్‌వాడీ కేంద్రాలు పెద్దగా నడవడం లేదని, ఈ కేంద్రాలకు సరఫరా చేసే ఆహారంలో నాణ్యత లేదని పలువురు ఆరోపించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టులో మితిమీరిన అవినీతి ఉండడం వల్ల గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం అందక మృత్యువాతపడుతున్నారని తెలిసింది. ఇదిలా ఉండగా ఆకలిచావులు, వలసల నివారణకు యూపిఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ



ఉపాధి హామీ పథకాన్ని 2005 సంవత్సరంలో ప్రవేశపెట్టింది.ఈ పథకం వల్ల గ్రామీణ ప్రాంత కూలీల వలసల నివారణ జరిగినప్పటికీ 100 రోజుల పనులతో పేదరిక నిర్మూలనను రూపుమాపడం కష్టమని తెలుస్తుంది. 100రోజులు పని కల్పించినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో మిగతా 100 రోజులు ఖాళీగా ఉండే పరిస్థితులున్నాయి.వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పండకపోవడంతో గ్రామీణ కూలీలకు పనులు దొరకడం లేదు. దీంతో మరింత పేదరికంలోకి వెళ్లుతున్నట్లు పలు అధ్యయన సంస్థలు వెల్లడించాయి. దీన్నిబట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలు పేదరిక నిర్మూలనకు పెద్దగా ఉపయోగకరంగా లేవని అర్థమవుతుంది. దీంతో ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు మెరుగైన ఉపాధి అవకాశాలతోపాటు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని పలువురు నిపుణులు చెబుతున్నారు.దేశం అభివృద్ధి చెందాలంటే ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనేది అక్షరసత్యం. ఆరోగ్యవంతమైన ప్రజలు ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం. రాష్ట్రం, దేశం బాగుంటుంది. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారమే ప్రధానపాత్ర పోషిస్తోంది.పోషకాహారం, ఆహారం ఈ రెండూ కవల పిల్లల వంటివి. శరీరం విధులు నిర్వహించేందుకు కావాల్సిన శక్తిని అందిస్తూ ఎదుగుదలకు, ఆరోగ్యంగా ఉండటానికి, రోగాలతో పోరాడటానికి అవసరమైన శక్తిని అందించేదే నిజమైన పోషకాహారం. ఎదిగే వయసులో తగినంత పోషకాహారం లభించకపోతే ఆ ప్రభావం జీవితాంతం ఉంటుంది. పిల్లల్లో శరీర పెరుగుదల చాలా ఎక్కువగా ఉంటుంది. కనుక వారి ఆహారం పట్ల శ్రద్ధ పెట్టాలి. పోషకాహార లోపం గల పిల్లలకు రెట్టింపు ఆహారం ఇవ్వాలి. బడికి వెళ్లే వయసుకంటే ముందున్న దశలోనే పిల్లలు ఎక్కువగా పోషకాహార లోపం, అనారోగ్యానికి గురయ్యే అవకాశాలుంటాయి. వీరిలో పోషకాహారలేమి, అంటువ్యాధులను ఆకర్షిస్తాయి. బియ్యం, గోధుమలు, జొన్నలు, రాగులు, నూనె మొదలగునవి శక్తినిచ్చే ఆహార పదార్థాలైతే, పప్పుధాన్యాలు, సోయాచిక్కుడు, పాలు,మాంసం, గుడ్లు, మొదలగునవి పెరుగుదలకు తోడ్పడే ఆహారపదార్థాలు. ఆకుకూరలు, పండ్లు మొదలగునవి శరీర రక్షణకుతోడ్పడే ఆహార పదార్థాలు.కానీదేశంలో 80శాతం మంది ప్రజలు పోషకాహార లోపంతోబాధపడుతున్నారు. దీనికి కారణాలు అనేకం. ఈ సమస్య తీవ్రతను గుర్తించి భారత ప్రభుత్వం సెప్టెంబరు 1 నుండి 7వరకు పోషకాహార వారోత్సవాలు నిర్వహిస్తోంది. 'మనం తీసుకునే ఆహారమే మన ఆరోగ్యానికి పునాది' వాటిలో ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్,విటమిన్స్, మినరల్స్ వంటి పోషకాలన్నీ ఉండాలి. మనిషి మానసికంగా శారీరకంగా ఎదిగేందుకు ఎంతోఉపకరిస్తాయి. ఈ రకమైన సమతులఆహారాన్ని తీసుకోలేనిస్థితే పోషకాహార లోపానికి దారితీస్తుంది. పోషకాహార లోపం కేవలం ఆరోగ్యపరమైన సమస్య మాత్రమే కాదు. వ్యక్తి, కుటుంబం, సమాజంపైనా ఇది విస్తృత దుష్ప్రభావాన్ని చూపుతుందని ప్రపంచ ఆరోగ్యసంస్థ పేర్కొంది. ఈ లోపాలు అధికోత్పత్తిని దెబ్బతీసి పేదరికాన్ని పెంచుతుంది. అందుకే ప్రజల్లో పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు ఐసిడిఎస్, ఆరోగ్యశాఖలు కీలకంగా కృషి చేస్తున్నాయి. దాదాపు రెండున్నర దశాబ్దాల కాలంలో సరైన పోషకాహారం కరవై రక్తహీనత వల్లఎన్నో అనర్థాలు దాపురించాయని ఇదివరకే కేంద్ర ఆరోగ్య పరిశోధన నివేదిక వెల్లడించింది. తెలుగురాష్ట్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు అందించే ఆహార లోపభూయిష్టంగా ఉందనీ, అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకం గుడ్లు, బియ్యం, సరఫరా అవుతున్నాయని ఆరోపణలున్నాయి. నేటిబాలలే రేపటి పౌరులు. అటువంటి పౌరులు ఉత్పాదక శక్తి కలిగి వుంటే వారిని మించిన పెట్టుబడి మరొకటి లేదు. శాస్త్రీయ ఆహార అలవాట్లు, పౌష్టికాహారం, పరిశుభ్రత, ఆరోగ్యం, ఆహారం పై శ్రద్ధ వహించాలి. ప్రజలను ప్రసార మాధ్యమాల ద్వారా చైతన్యవంతులను చేయాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సోవియట్ సంస్కరణల రూపశిల్పి

## మిఖాయిల్ గోర్బచెవ్ కన్నుమూత



**మాస్కో, సెప్టెంబరు 1:** సోవియట్ యూనియన్ చిట్టచివరినేత మిఖాయిల్ గోర్బచేవ్ 91వ ఏట పరమపదించారు. ఇటీవలికాలంలో ఆయనసుదీర్ఘకాలం పాటు అస్వస్థతకు లోనయ్యారు. వయోభారం మీదపడుతుండటంతో ఆయన తరచూ ఆసుపత్రికి వెళ్లివస్తున్నారు. మూత్రిపిండాలకు సంబంధించిన సమస్యతో బాధపడుతూ ఆయన మళ్లీ ఆసుపత్రిలో చేరినట్లు గడచిన జూన్‌నెలలోనే మీడియా ప్రకటించింది. అయితే ప్రస్తుతం ఆయన మృతికి అసలు కారణం మాత్రమే ఇప్పటిక ఈప్రకటించలేదు. రష్యా ప్రముఖ నేతల అంత్యక్రియలునిర్వహించే నోవోదెవిచి స్మశాన వాటికలోనే ఆయన్ను కూడా సమాధిచేస్తారని ఆయన సన్నిహితులు తెలిపారు. అయితే ఆయనకు ప్రభుత్వ లాంఛనాలతో అత్యంతక్రియలు జరుగుతాయా లేదా అన్నది కూడా స్పష్టంకాలేదు. 1985నుంచి సోవియట్ అద్యక్షునిగా బాద్యతలునిర్వహించిన గోర్బచేవ్ మంది దౌత్యబంధాలనను కొనసాగించారు. రష్యా బయట ప్రపంచంలో ఆయన్ను అత్యున్నతస్థాయిలో గౌరవాన్నిచ్చేవారు. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జెనరల్ ఆంటోనియో గ్యుటరెస్ మాట్లాడుతూ ప్రపంచం ఒక దిగ్గజనాయకుడిని కోల్పోయిందని, శాంతికోసం నిర్విరామంగా కృషిచేసిన యోధుడని కొనియాడారు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న అస్వస్థతతోనే ఆయన చనిపోయినట్లు ఆయన చికిత్స పొందిన మాస్కో ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుత అద్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు గోర్బచేవ్‌కు అభిప్రాయబేధాలున్నాయి. పుతిన్ చివరిసారిగా 2006లో గోర్బచేవ్‌ను కలుసుకున్నారు. ఉక్రెయిన్‌పై పుతిన్ దండయాత్రపట్ల గోర్బచేవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసినట్లు సమాచారం. బ్రిటన్‌ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్; అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, యూరోపియన్ యూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయేన్‌లు గోర్బచేవ్‌మృతికి సంతాపం ప్రకటిస్తూ ప్రపంచదేశాల్లో శాంతిస్థాపనకు అవిరళకృషిచేసిన నేత గోర్బచేవ్ అని నివాళి అర్పించారు. సోవియట్‌యూనియన్ కమ్యూనిస్టు పార్టీకి ప్రధాన కార్యదర్శిగాపనిచేసిన గోర్బచేవ్ తదనంతరం ఆ పార్టీకి డిఫ్యాక్టోనేతగా ఎదిగారు. 54 ఏళ్లవయసులోనే ఆయన అధికార మండలికి అతిపిన్న వయసు నేతగా వచ్చారు. ఆయనకు ముందు కొన్‌స్టాంటిన్ చెర్నెంకో 73 ఏళ్లవయసులో చనిపోయారు. ఆతర్వాత గోర్బచేవ్ ఆపదవిని చేపట్టారు. ప్రభుత్వ వ్యవస్థల్లో పెరిస్ట్రోయికా విధానాలను తీసుకువచ్చినతర్వాత మార్కెట సంస్కరణలను గోర్బచేవ్‌ప్రవేశపెట్టారు. అమెరికా వంటి దేశాలతో ఆయుధ నియంత్రణ ఒప్పందాలు కూడాచేసుకున్నారు. అయితే తూర్పు యూరోపియన్ దేశాల్లోని కమ్యూనిస్టు నేతలకు వ్యతిరేకంగా జోక్యానికి మాత్రం తిరస్కరించారు. 1979నుంచి ఆఫ్ఘనిస్తాన్‌పై సోవియట్‌కొనసాగించిన దాడికి ముగింపుపలికారు. తన కొత్తవిధానం గ్లాస్‌నోస్త్ ద్వారా ప్రజలు ప్రభుత్వంపై బహిరంగంగానే విమర్శలు చేసేందుకు సరళీకృతంచేసారు. 1991లో కొన్ని శక్తులు తిరుగుబాటుకు యత్నించి విఫలం అయ్యాయి.

## శ్రీలంకకు ఐఎంఎఫ్ 2.9 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం

**కొలంబో, సెప్టెంబరు 1:** ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న శ్రీలంకతో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) సిబ్బంది స్థాయి ఒప్పందానికి వచ్చింది. ఆ దేశంలోని రుణదాతలు నుంచి వచ్చే హామీల మేరకు శ్రీలంకకు 2.9 బిలియన్ డాలర్ల నిధుల సౌలభ్యతను పొడిగించే అవకాశాలున్నాయి. ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ (ఇఎఫ్‌ఎఫ్) కింద దాదాపు 2.9 బిలియన్ డాలర్లను రెండేళ్లల్లో తిరిగి చెల్లించేలా శ్రీలంక ఆర్థిక విధానాలకు వెన్నుదన్నుగా నిలిచేందుకు ఐఎంఎఫ్ సిబ్బంది, శ్రీలంక అధికారులు సిబ్బంది స్థాయిలో ఒప్పందం జరిగిందని ఐఎంఎఫ్ మిషన్ శ్రీలంకలో తన పర్యటన ముగింపు సందర్భంగా గురువారం ప్రకటించింది. ఐఎంఎఫ్ నుంచి తనకు అందనున్న నూతన ఆర్థిక మద్దతు కార్యక్రమం కింద శ్రీలంక కొన్ని లక్ష్యాలను ఏర్పచుకుందని ఐఎంఎఫ్ పేర్కొన్నది. అందులో భాగంగా దేశ స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని, రుణ స్థిరత్వాన్ని పునరుద్ధరిం చడంతోపాటు ఆర్థిక స్థిరత్వాన్ని గాడిలో పెట్టడమే కాకుండా దేశంలోని అట్టడుగు వర్గాలను రక్షించడం వంటివి ఉన్నాయని వెల్లడించింది. అలాగే దేశ పురోగతికి ఎదురవుతున్న అడ్డంకులను తొలంగించుకోవడమే కాకుండా దేశంలో అవినీతిని అంతమొందించ డానికి నిర్మాణాత్మక సంస్కర ణలను శ్రీలంక లక్ష్యంగా పెట్టుకున్నదని ఐఎం ఎఫ్ వెల్లడించింది.

## వాణిజ్య ఎల్పీజి ధర తగ్గింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** వాణిజ్య అవసరాల కోసం వినియోగించే వంటగ్యాస్ సిలిండర్ రేటు తగ్గింది. ఒక్కో గ్యాస్ కనెక్షన్‌పై రూ.91.50 పైసల మేర తగించాయి చమురు కంపెనీలు. గురువారం తెల్లవారు జామున నుంచి ఈ ధరలు అమల్లోకి వచ్చాయి. వాణిజ్య అవసరాల కోసం వినియోగించే 19 కేజీల బరువు ఉండే వంటగ్యాస్ సిలిండర్లపై కేంద్ర ప్రభుత్వం ఇదివరకు వరుసగా పలు మార్లు రేట్లను పెంచింది. గతయేడాది నవంబర్, డిసెంబర్‌లో ఈ కేటగిరీకి చెందిన వంటగ్యాస్ సిలిండర్లపై మోపిన భారం రూ.369.50పైసలు. నవంబర్‌లో 266 రూపాయలు, డిసెంబర్‌లో రూ.103.50 పైసలను పెంచింది. ఫలితంగా దేశవ్యాప్తంగా కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ల ధరలు ఆకాశాన్నంటాయి.



రూ.2వేలను దాటేశాయి. ఈ యేడాది కూడా రెండుసార్లు వాటిపై భారాన్ని మోపింది. మార్చి 1వ తేదీన 105 రూపాయలు, ఏప్రిల్ 1వ తేదీన ఏకంగా 250 రూపాయలను పెంచింది కేంద్ర ప్రభుత్వం. మే 1వతేదీన రూ.100 భారాన్ని అధికంగా మోపింది. పలు నగరాల్లో వాణిజ్య సిలిండర్ల ధర రూ.2400లను దాటేసింది. ఈ పెంపు పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. హోటళ్ల మనుగడ తలకిందులైంది. కమర్షియల్ వంటగ్యాస్‌ను వినియోగించే చిరు వ్యాపారులు ఇప్పటికే అనేక ఇక్కట్ల బారినపడ్డారు. దీనికితోడు హోటళ్లలో వినియోగించే సిలిండర్ల ధర పెరగడం వల్ల వ్యాపార కార్యకలాపాలు మరింత దెబ్బతిన్నాయి. వారికి ఊరట కలిగించేలా, ఇదివరకు కమర్షియల్ ఎల్పీజీ వంటగ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించింది కేంద్రం.

## ప్రపంచదేశాల్లో మళ్లీ పెరుగుతున్న వైరస్

## 60.83 కోట్లకు వైరస్ బాధితులు, 64.96 లక్షలమంది మృతి

**జెనీవా, సెప్టెంబరు 1:** ప్రపంచదేశాల్లో కరోనా మళ్లీ విజృంభిస్తోంది. రోజురోజుకూ లక్షల్లోనే కేసులు కొత్తవి బయటపడుతున్నాయి. పదిలక్షల జనాభాలో 78 వేలమంది కరోనాబారినపడుతుంటే 833 మంది చనిపోతున్నారు. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 60.83 కోట్లమందికి వైరస్‌సోకి 64.96 లక్షలమంది చనిపోయారు. మరో 42,995 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.72 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.18 కోట్లమందికి వైరసక్షసోకి 19.03 లక్షలమంది చనిపోయారు. మరో 9182 మందిపరిస్థితిఆందోళనగా ఉంది. రికవరీలు 21.55 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 43.04 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.43 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.24 లక్షలమంది చనిపోయారు. మరో 9387 మందికి సీరియస్‌గా ఉంది. రికవరీలు 10.80 కోట్లకుపైగా నమోదుకాగా మరో 48.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.37 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.67 లక్షలమంది చనిపోయారు. మరో 12,746 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## మీ ఆఫీసునుంచే బిజెపికి లీకులు వెళుతున్నాయ్

## జార్ఖండ్ గవర్నర్‌తో మహాకూటమి నేతల భేటీ

**రాంచి, సెప్టెంబరు 1:** రాష్ట్రంలోని మహాకూటమి ప్రభుత్వాన్ని నిర్వీర్యంచేసేందుకు చేస్తున్న కుట్రలపై కూటమి నేతలు ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ నాయకత్వంలోరాష్ట్ర గవర్నర్ రమేష్ బైస్‌ను కలిసి చర్చలుజరిపారు. గవర్నర్ కార్యాలయం నుంచి వస్తున్న లీకులే ఈ అలజడికి కారణం అవుతున్నాయని నాయకులు ముఖ్య మంత్రి గవర్నర్‌కు ఫిర్యాదుచేసారు. మీ కార్యా లయం నుంచి వస్తున్న లీకులు కారణంగానే అధికార పార్టీ ఎమ్మెల్యేల్లో అలజడికి కారణం అయిందని, అంతే కాకుండా పాలనా యంత్రాంగాన్ని సైతం పక్క దోవ పట్టించేదిగా ఉందని, సుపరిపాలనను విచ్ఛిన్నం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభు త్వాలను నిస్తేజ పరిచేందుకు ఇలాంటి లీకులు విచ్ఛిన్నకర శక్తులుగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి సోరెన్ ఎమ్మెల్యేగా అనర్హతవేటు ప్రభుత్వంపై ఎలాంటి ప్రభావం చూపించదని, సోరెన్



కాకుంటే మరో జెఎం ఎం నేత ఎన్నికవుతారని గవర్నర్ వెంటనే ఎన్నికల సంఘంనుంచి వచ్చిన ప్రతిపాదనలను వెల్లడించాలని వారు డిమాండ్ చేసారు. కాంగ్రెస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ బంధు టిర్కే మాట్లాడుతూ గవర్నర్ తమ కార్యా లయం నుంచి ఎలాంటి లీకులు రాలేదని రెండు రోజుల్లో ఈ అనర్హత అన్న అంశంపై స్పష్టత ఇస్తామన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 7,946 మృతులు 37

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,44,33,762

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7,946కేసులు నమోదయ్యాయి.37మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,33,762కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,45,680మంది కోలుకోగా 60,171 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# ఢిల్లీలో ఆపరేషన్ లోటస్ విఫలం – విశ్వాస పరీక్షలో నెగ్గిన కేజ్రీవాల్ ప్రభుత్వం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ఢిల్లీ అసెంబ్లీలో గురువారం జరిగిన విశ్వాస పరీక్షలో సిఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం నెగ్గింది. విశ్వాస పరీక్షలో కేజ్రీవాల్‌కు మద్దతుగా 58 మంది ఎమ్మెల్యలు ఓటు వేశారు. ఢిల్లీ అసెంబ్లీలో 70స్థానాలు ఉన్నాయి.ఇందులో 62 మంది ఆప్ ఎమ్మెల్యేలు ఉండగా, బిజెపికి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నాయి. విశ్వాస పరీక్షలో నెగ్గిన అనంతరం కేజ్రీవాల్ మాట్లాడుతూ, తమ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ప్రతిపక్ష బిజెపి పన్నిన ఆపరేషన్ కమలం విఫలమైందన్నారు. ఢిల్లీలో ఒక ఆప్ ఎమ్మెల్యేను కొనుగోలు చేయడంలో కూడా బిజెపి విజయం సాధించలేదన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు నిజాయితీపరులని, ఒక్క ఎమ్మెల్యే కూడా అమ్ముడుపోలేదని స్పష్టం చేశారు. తమకు అసెంబ్లీలో 62 మంది ఎమ్మెల్యేల బలం ఉండగా, ఇద్దరు విదేశాల్లో ఉన్నారని, ఓ సభ్యుడు జైల్లో ఉన్నాడని అన్నారు. మరో సభ్యుడు శాసన సభ స్పీకర్ అని తెలిపారు. కాగా ఢిల్లీ ప్రభుత్వాన్ని పడ గొట్టేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని ఆ రాష్ట్ర సిఎం అరవింద్ కేజ్రీవాల్ గత కొంత కాలంగా ఆరోపిస్తున్న



విషయం విదితమే. ఇతరరాష్ట్రాల్లో పనిచేసిన ఆపరేషన్ లోటస్ ఢిల్లీలో పని చేయదని, తమ ఎమ్మెల్యేలు నిజాయిగతీ పరులని కంకరణబద్ధులని పార్టీపై అత్యంత విశ్వాసంతో ఉన్నవారని అందుకే బిజెపి వేసే బిస్కెట్లను తృణప్రాయంగా త్యజిస్తారని ఆయన అన్నారు. ఆప్‌ను వీడి బిజెపిలో చేరితో ఒక్కో ఎమ్మెల్యేకు రూ.20 కోట్లు ఆఫర్ చేసిందని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ అసెంబ్లీ సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి, సొంత ప్రభుత్వంపైనే సిఎం కేజ్రీవాల్ విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఢిల్లీ డిప్యూటి సిఎం మనీష్ సిసోడియా ఇంటిపై సోదాలు, దాడులు జరిగిన తర్వాత గుజరాత్ రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఓట్లశాతం నాలుగుశాతంపెరిగిందని, సిసోడియాకనుక అరెస్టు అయితే మోడీ,అమిత్‌షాల రాష్ట్రంలో ప్రజల ఓట్ల ఆదరణ ఆరుశాతానికిపైబడి ఉంటుందన్నారు.


पंजाब नैशनल बैंक .......भरोसे का प्रतीक pnb punjab national bank ...the name you can BANK upon! (A GOVERNMENT OF INDIA UNDERTAKING)

కార్పొరేట్ కార్యాలయం: ప్లాట్ నం.4, సెక్టార్-10, ద్వారక, న్యూఢిల్లీ- 110075. బి.ఓ: సర్కిల్ శాస్త్ర సెంటర్, ప్లాట్ నెం.5, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టార్-32, గురుగ్రామ్-122001, ఫోన్: 0124-4176955.

**స్థిరాస్తుల విక్రయానికి అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ద్వారా సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8(6) క్రింద నిబంధనల ప్రకారం చదువదగు స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన

ఇందుమూలముగా ప్రజానీకానికి, ప్రత్యేకించి రుణగ్రస్తు(లు), హామీదారులు మరియు తనఖాదారుకు తెలియజేయునది ఏమనగా, దిగువ పేర్కొనబడిన స్థిరాస్తి, సెక్యూర్డ్ రుణదాతకు తనఖా/ఆధీనము చేయబడినది, దీని యొక్క నిర్మాణాత్మక/భౌతిక, ప్రతీకాత్మకమైన స్వాధీనతను బ్యాంకు/సెక్యూర్డ్ రుణదాతకు ఇవ్వబడినది, "యధావిధంగా" "యధా స్థితిలో" మరియు "ఏది ఎలా వుందో అదే విధంగా" ప్రాతిపదికన దిగువన పేర్కొనబడిన పట్టికలో తెలుపబడిన తేదీ ప్రకారం బ్యాంకు/సెక్యూర్డ్ రుణదాతకు పేర్కొనబడిన రుణగ్రహీత(లు) మరియు తనఖాదారు నుండి రావాల్సిన బకాయిలను రాబట్టుకొనేందుకుగాను అమ్మబడుతుంది. రిజర్వు మొత్తం మరియు ధరావతు సొమ్ములు ఈ క్రింద పేర్కొనబడిన ఆస్తులకు ఎదురుగా తెలియజేయబడినవి.

**సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు షెడ్యూలు**

| వ. నెం. | బ్రాంచి పేరు / అకౌంట్ పేరు / రుణగ్రహీత పేరు మరియు చిరునామా/హామీదారు ఖాతా | సర్ఫేసి చట్టం 2002 విభాగం 13(2) క్రింద డిమాండ్ ప్రకటన తేదీ / బకాయి మొత్తం / సర్ఫేసి చట్టం 2002 విభాగం 13(4) క్రింద స్వాధీనతా తేదీ / స్వాధీనతా తరహా ప్రతీకాత్మక/భౌతిక/నిర్మాణాత్మక | స్థిరాస్తుల వివరములు తనఖా పెట్టబడినవి/యజమాని పేరు (స్థిరాస్తు(ల) తనఖాదారులు) | రిజర్వు విలువ / EMD (EMD చివరి తేదీ) / బిడ్ పెంపు మొత్తం | ఇ-వేలం తేదీ/ సమయం | సెక్యూర్డ్ రుణదాతలకు తెలిసిన బకాయిలు |
|---|---|---|---|---|---|---|
| 1 | PNB CBD గురుగ్రామ్-(461500)ల్యాంకో ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్. చిరునామా: ప్లాట్ నెం.4, సాఫ్ట్‌వేర్ యూనిట్స్ లేఅవుట్, హైటెక్ సిటీ, మాదాపూర్, హైదరాబాద్- 500081, తెలంగాణ మరియు ప్లాట్ నెం. 397, ఉద్యోగ్ విహార్, ఫేజ్-III, గురుగ్రామ్- 122016 (హర్యానా). హామీదారులు: Sh: ఎల్.మధుసూదన్‌రావు, చిరునామా: G 101, ఆంబియన్స్ కత్రీనా, గురుగ్రామ్-122001, హర్యానా. శ్రీమతి ఎల్.రామలక్ష్మమ్మ, చిరునామా: ప్లాట్ నం.103, ప్లాట్ నం.132, ఆంబియన్స్,సాయి క్రిష్ణా రెసిడెన్సీ, కావూరి హిల్స్, మాదాపూర్, హైదరాబాద్-500081. M/s. ల్యాంకో గ్రూప్ ప్రై.లిమిటెడ్, (గతంలో- M/s. ల్యాంకో గ్రూప్ లిమిటెడ్) చిరునామా: ల్యాంకోహౌస్, ప్లాట్ నం.397, ఉద్యోగ్ విహార్, ఫేజ్-3, గురుగ్రామ్-122016, హర్యానా. | A) 20.09.2018 B) Rs. 1413,20,77,160/- + 28.08.2018 నుండి వడ్డీ C) 06.07.2022 D) ప్రతీకాత్మక | M/s. ల్యాంకో అన్‌పారా పవర్ లిమిటెడ్ పేరిట ఉత్తరప్రదేశ్, కాన్పూర్ దేహాట్ (రమాబాయినగర్) జిల్లా, తెహసీల్: భోగ్నిపూర్, కృపాల్‌పూర్ గ్రామంలో గల 382.78 ఎ.ల విస్తీర్ణం గల భూమి. (ఆస్తి వేలం ID PUNB083450005) దిగువనివ్వబడిన షెడ్యూల్‌లో స్థిరాస్తి వివరములు మరింత వివరముగా ఇవ్వబడినవి. | రూ.1845.00 లక్షలు / రూ. 184.50 లక్షలు (13-10-2022) / రూ.10,00,000/- | 14.10.2022 ఉ.11.00 గం. నుండి సా.04.00 గం.ల వరకు. | తెలియవు |

| జిల్లా: | తెహసీల్ | పరిగణా | గ్రామము | ఖస్రా నెం. | విస్తీర్ణం: హెక్టార్లలో |
|---|---|---|---|---|---|
| కాన్పూర్ (దేహాట్) (గతంలో రమాబాయి నగర్) | భోగ్నిపూర్ | భోగ్నిపూర్ | కృపాల్‌పూర్ | 1 | 0.031 |
| | | | | 2/1 | 0.535 |
| | | | | 2/2 | 0.203 |
| | | | | 3 | 0.123 |
| | | | | 4 | 0.113 |
| | | | | 5/1 | 0.169 |
| | | | | 5/2 | 0.169 |
| | | | | 6/1 | 0.174 |
| | | | | 6/2 | 0.520 |
| | | | | 6/3 | 0.781 |
| | | | | 7 | 0.215 |
| | | | | 8 | 0.277 |
| | | | | 9 min. | 0.050 |
| | | | | 9 min. | 0.049 |
| | | | | 9 min. | 0.181 |
| | | | | 9 min. | 0.018 |
| | | | | 14 min. | 0.379 |
| | | | | 14 min. | 0.615 |
| | | | | 14 min. | 1.024 |
| | | | | 15 min. | 0.615 |
| | | | | 15 min. | 0.614 |
| | | | | 16 min. | 0.154 |
| | | | | 16 min. | 0.922 |
| | | | | 16 min. | 0.512 |
| | | | | 16 min. | 0.205 |
| | | | | 17 | 0.246 |
| | | | | 18 | 0.830 |
| | | | | 19 | 0.184 |
| | | | | 20/1 | 0.193 |
| | | | | 20/2 | 0.760 |
| | | | | 20/3 | 0.553 |
| | | | | 21 min. | 0.789 |
| | | | | 21 min. | 0.307 |
| | | | | 21 min. | 0.307 |
| | | | | 21 min. | 1.157 |
| | | | | 22 min. | 1.332 |
| | | | | 22 min. | 0.215 |
| | | | | 23 min. | 0.123 |
| | | | | 23 min. | 0.410 |
| | | | | 23 min. | 0.697 |
| | | | | 23 min. | 1.229 |
| | | | | 24 min. | 0.819 |
| | | | | 24 min. | 0.410 |
| | | | | 24 min. | 0.492 |
| | | | | 24 min. | 0.082 |
| | | | | 24 min. | 0.273 |
| | | | | 25 min. | 0.492 |
| | | | | 25 min. | 0.358 |
| | | | | 26 | 1.967 |
| | | | | 28 | 1.557 |
| | | | | 29 min. | 1.229 |
| | | | | 29 min. | 1.230 |
| | | | | 30 min. | 1.229 |
| | | | | 30 min. | 1.230 |
| | | | | 31 min. | 0.287 |
| | | | | 31 min. | 0.205 |
| | | | | 31 min. | 0.307 |
| | | | | 32 min. | 0.819 |
| | | | | 33 | 2.459 |
| | | | | 34 min. | 0.342 |
| | | | | 34 min. | 0.341 |
| | | | | 34 min. | 0.342 |
| | | | | 34 min. | 0.410 |
| | | | | 34 min. | 0.410 |
| | | | | 34 min. | 0.341 |
| | | | | 36 min. | 0.410 |
| | | | | 36 min. | 0.830 |
| | | | | 37 min. | 1.843 |
| | | | | 38 | 2.459 |
| | | | | 39 | 2.458 |
| | | | | 40 | 2.458 |
| | | | | 42 | 2.428 |
| | | | | 44 min. | 0.625 |
| | | | | 45 | 1.454 |
| | | | | 46 min. | 1.147 |
| | | | | 47 min. | 0.922 |
| | | | | 47 min. | 0.205 |
| | | | | 47 min. | 0.410 |
| | | | | 47 min. | 0.409 |
| | | | | 48 min. | 0.205 |
| | | | | 48 min. | 0.205 |
| | | | | 48 min. | 0.921 |
| | | | | 48 min. | 0.410 |
| | | | | 49 min. | 0.614 |
| | | | | 49 min. | 0.410 |
| | | | | 49 min. | 0.922 |
| | | | | 50 min. | 0.615 |
| | | | | 50 min. | 0.205 |
| | | | | 50 min. | 0.615 |
| | | | | 50 min. | 0.615 |
| | | | | 50 min. | 1.157 |
| | | | | 51 min. | 0.410 |
| | | | | 51 min. | 0.410 |
| | | | | 51 min. | 0.205 |
| | | | | 51 min. | 1.229 |
| | | | | 52 min. | 0.717 |
| | | | | 53 | 1.219 |
| | | | | 54 min. | 0.880 |
| | | | | 54 min. | 0.615 |
| | | | | 55 | 0.686 |
| | | | | 56 | 1.034 |
| | | | | 57 | 0.133 |
| | | | | 58 | 0.154 |
| | | | | 59 min. | 0.348 |
| | | | | 59 min. | 0.410 |
| | | | | 60 min. | 0.379 |
| | | | | 60 min. | 0.328 |
| | | | | 60 min. | 0.287 |
| | | | | 61 min. | 1.598 |
| | | | | 61 min. | 0.307 |
| | | | | 62 min. | 0.440 |
| | | | | 62 min. | 1.229 |
| | | | | 63 min. | 0.184 |
| | | | | 63 min. | 0.410 |
| | | | | 63 min. | 0.666 |
| | | | | 64 min. | 0.307 |
| | | | | 64 min. | 0.307 |
| | | | | 64 min. | 0.410 |
| | | | | 65 | 2.500 |
| | | | | 66 min. | 0.819 |
| | | | | 68 min. | 2.459 |
| | | | | 70 | 1.926 |
| | | | | 71 min. | 1.366 |
| | | | | 71 min. | 0.683 |
| | | | | 72 min. | 0.867 |
| | | | | 72 min. | 0.434 |
| | | | | 73 min. | 1.004 |
| | | | | 73 min. | 0.502 |
| | | | | 74 min. | 1.277 |
| | | | | 74 min. | 0.639 |
| | | | | 75 | 1.721 |
| | | | | 76 | 2.458 |
| | | | | 77 | 2.458 |
| | | | | 78 | 2.459 |
| | | | | 79 | 2.500 |
| | | | | 80 | 2.048 |
| | | | | 81 | 2.008 |
| | | | | 82 | 2.458 |
| | | | | 83 | 2.500 |
| | | | | 84 | 1.639 |
| | | | | 84 | 0.400 |
| | | | | 85 | 0.727 |
| | | | | 86 | 0.512 |
| | | | | 87 | 1.067 |
| | | | | 87 | 0.213 |
| | | | | 88 min. | 0.809 |
| | | | | 89 | 1.195 |
| | | | | 89 | 0.239 |
| | | | | 90 min. | 0.350 |
| | | | | 90 min. | 0.244 |
| | | | | 90 min. | 0.348 |
| | | | | 91 min. | 0.956 |
| | | | | 91 min. | 0.956 |
| | | | | 91 min. | 0.383 |
| | | | | 92 | 2.083 |
| | | | | 93 | 0.417 |
| | | | | 93 | 2.083 |
| | | | | 94 min. | 0.457 |
| | | | | 94 min. | 0.483 |
| | | | | 94 min. | 0.898 |
| | | | | 94 | 0.897 |
| | | | | 95 | 0.225 |
| | | | | 95 min. | 0.226 |
| | | | | 96 min. | 0.154 |
| | | | | 96 min. | 0.153 |
| | | | | 97 min. | 0.483 |
| | | | | 97 min. | 0.258 |
| | | | | 97 min. | 0.258 |
| | | | | 97 min. | 0.405 |
| | | | | 98 | 0.311 |
| | | | | 98 | 0.737 |

| జిల్లా: | తెహసీల్ | పరగణా | గ్రామము | ఖస్రా నెం. | విస్తీర్ణం (హెక్టార్లలో) |
|---|---|---|---|---|---|
| కాన్పూర్ (దేహాట్) (గతంలో రమాబాయి నగర్‌గా పిలువబడినది) | భోగ్నిపూర్ | భోగ్నిపూర్ | కృపాల్‌పూర్ | 52 min. | 1.0240 |
| | | | | 37 min. | 0.6150 |
| | | | | 52 min. | 0.5120 |
| | | | | 66 | 1.6800 |
| | | | | 67 | 2.5000 |
| | | | | 97 min. | 1.0240 |
| | | | | 98 min. | 0.8190 |
| | | | | 48 min. | 0.4100 |
| | | | | 64 min. | 0.4100 |
| | | | | 51 min. | 0.4100 |
| | | | | 52 min. | 0.2050 |
| | | | | 10 | 0.3790 |
| | | | | 12 | 0.3380 |
| | | | | 13 | 1.0750 |
| | | | | 17 | 0.2970 |
| | | | | 18 | 0.8300 |
| | | | | 19 | 0.1840 |
| | | | | 20 | 0.4810 |
| | | | | 27 | 0.9220 |
| | | | | 41 | 2.4490 |
| | | | | 69 | 2.4580 |
| | | | | 35 | 2.4590 |
| | | | | 31 min. | 0.8190 |
| | | | | 11 | 0.3590 |
| | | | | 14 | 0.1020 |
| | | | | 21 | 0.2770 |
| | | | | 92 | 0.4170 |

**ఇ-వేలం యొక్క సంక్షిప్త నియమ నిబంధనలు:** సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 మరియు దిగువ నిబంధనలకు కట్టుబడి అమ్మకము నిర్దేశిత నియమ నిబంధనల ప్రకారం నిర్వహింపబడుతుంది: (1) ఆస్తులు "యధాతథంగా" మరియు "ఎక్కడ ఎలా ఉందో అలాగే" ప్రాతిపదికన మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మబడతాయి. (2) ఈ పైన షెడ్యూలు యందు పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు అధీకృత అధికారి సమాచారం నిమిత్తం స్పష్టంగా తెలిసికొనబడినవి, కానీ అధీకృత అధికారి ఎటువంటి తప్పులకు, తప్పుడు వ్యాఖ్యలకు లేదా ఈ ప్రకటన యందలి విస్మరణలకు జవాబుదారీ కాదు. (3) అమ్మకము దిగువ సంతకందారుచే వెబ్‌సైట్: **https://www.mstcecommerce.com** పై లభ్యంగా గల ఇ-వేలం ప్లాట్‌ఫాంపై 14.10.2022న 11.00గం.లకు తెలుపబడిన విధంగా నిర్వహింపబడును. (4) అమ్మకపు సవివర నియమ నిబంధనల కోసం, దయచేసి **www.ibapi.in, www.mstcecommerce.com, www.pnbindia.in** ను చూడగలరు.

సర్ఫేసి చట్టం, 2002 యొక్క నిబంధన 8(6) క్రింద జారీ చేయబడిన చట్టబద్ధమైన అమ్మకపు ప్రకటన

**తేదీ: 02-09-2022** **ప్రదేశం: గురుగ్రామ్** **సెక్యూర్డ్ రుణదాత, అధీకృత అధికారి, 8527977711, పంజాబ్ నేషనల్ బ్యాంక్.**

వార్త, హైదరాబాద్, శుక్రవారం 2 సెప్టెంబరు 2022

# ఖైరతాబాద్‌లో కొలువుదీరిన "పంచముఖ మహాలక్ష్మీ గణపతి"



- తొలిపూజ చేసిన గవర్నర్ తమిళిసై సౌందరరాజన్
- గణనాథుడిని దర్శించుకున్న మంత్రులు

**హైదరాబాద్ (ఖైరతాబాద్), సెప్టెంబరు 1,ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా భాగ్యనగరానికి ప్రత్యేకత తీసుకువచ్చిన "ఖైతరాబాద్ గణేష్ వద్ద కోలాహలం ప్రారంభమైంది. బడా గణేశుడికి తెలం గాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ బుధవారం తొలిపూజ చేశారు. కాగా ఈఏడాది "పంచముఖ మహా లక్ష్మీగణ పతి"గా గణననాథుడు దర్శనమిస్తు న్నాడు. ఈసారి 50 అడుగులతో ఏర్పాటు చేసిన గణేశుడిని మొట్టమొదటిసారిగా పూర్తిగా మట్టితోనే తీర్చిదిద్దారు. వినాయకుడితో పాటు షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి, త్రిశక్తిగా పిలుచుకునే మహాగాయత్రి దేవీ కొలువు దీరారు. కాగా ఖైరతాబాద్ గణేషుడిని దర్శించు కునేందుకు పెద్దఎత్తున భక్తులు తరలివస్తున్నారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తదితరులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ 12కిలోల వెండి జంజాన్ని స్వామివారి సమర్పించారు. అలాగే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, ప్రకాశ్ జవదేకర్‌లు గురువారం ఖైతరాబాద్ మహాగణపతిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా జవదేకర్ మాట్లాడుతూ ఖైతరాబాద్ గణపతిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మట్టితో గణపతిని చేయడం పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బాలగంగాధర్ తిలక్ బ్రిటీష్‌వారిపై పోరాటానికి ప్రజలని సంఘటితం చేయడానికి గణేష్ ఉత్సవాలను ప్రారంభించారన్నారు. ఖైరతాబాద్ గణేషు డిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు రావడం సంతోషమని కిషన్‌రెడ్డి అన్నారు.

## అందుబాటులో యాక్సిలరేటెడ్ అనరోబిక్ కంపోస్ట్ ఎరువు

### 46 వ్యవసాయ మార్కెట్లలో ప్లాంట్ల ఏర్పాటు

### సేంద్రియ ఎరువుల్లో హైదరాబాద్ శాస్త్రవేత్తల సరికొత్త విధానం

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** సేంద్రీయ ఎరువుల్లో సరికొత్త విధానానికి హైదరాబాద్ శాస్త్రవేత్తలు నాంది పలికారు. పర్యావరణ పరిరక్షణ, భూమి సారాన్ని కాపాడేందుకుగాను రసాయన ఎరువులకు ప్రత్యమ్నాయంగా పర్యావరణ హిత సేంద్రీయ ఎరువులను మరింత చేరువ చేసేలా యాక్సిలరేటెడ్ అనరోబిక్ కంపోస్ట్ (ఏఏసీ) ఎరువును అందుబాటులోకి తీసుకొచ్చారు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్‌న ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్)-ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి) హైదరాబాద్ కార్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు ఈ సరికొత్త విధానానికి రూపకల్పన చేశారు. ప్రస్తుతం ఎరోబిక్, వర్మీ కంపోస్టింగ్ అనే రెండు విధానాల్లో సేంద్రీయ ఎరువును తయారు చేస్తుండగా, ఇందులో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వాటిలో ప్రధానంగా వాతావరణం కలుషితం అయ్యేలా కొన్ని వాయువులు వెలువడటం, దుర్వాసనతో పరిసర వాసులకు ఇబ్బందులు వంటి సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టేలా నూతన సేంద్రీయ ఎరువుల విధానానిన అందుబాటులో తెచ్చారు. శాస్త్రవేత్తలు రూపొందించిన యాక్సిలరేటెడ్ అనరోబిక్ కంపోస్ట్ విధానంలో గాలి లేకుండానే కంపోస్ట్ ఎరువును తయారు చేస్తారు. దీని వల్ల ఎలాంటి దుర్వాసన కూడా వెలువడదు. ఈ విధానంలో తయారైన ఎరువును తెలంగాణ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వినియోగిస్తోంది. తొలి సారిగా రాష్ట్రంలోని సూర్యాపేట్‌లో ఏర్పాటు చేసిన ఈ యూనిట్ దేశానికే ఆదర్శ నమూనాగా నిలిచింది. ఇక్కడి ప్లాంట్ నుండి ప్రతీ రోజూ 75 కిలోల వరకూ ఈ సేంద్రీయ ఎరువును ఉత్పత్తి చేస్తున్నారు. కిలో 15 రూపాయల చొప్పున రైతులు, మిద్దె తోటల నిర్వహకులకు విక్రయిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనామ్ విధానం అమల్లో ఉన్న 46 వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ఈ తరహా ప్లాంట్లను నెలకొల్పాలని నిర్ణయించారు.

## రాష్ట్రంలో కుంటుపడిన విద్యా, వైద్యరంగాలు

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణలో సిఎం కెసిఆర్ పాలనలో విద్యా, వైద్య రంగాలు కుంటుపడ్డాయని టిపిసిసి వర్కింగ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇబ్రహింపట్నం ఆసుపత్రి ఘటనలో నలుగురు మహిళలు చనిపోయారన్నారు.ముఖ్యమంత్రి దీనికి ఏం సమాధానం చెప్తారన్నారు. కెసిఆర్ ప్రభుత్వం దీంతో మరోసారి నిర్లక్ష్యం బయట పడింద న్నారు. వైఎస్సార్ తీసుకుని వచ్చిన ఆరోగ్యశ్రీ, 108 సేవలు ఎంత గొప్ప పని చేసాయో అందరికి తెలుసునన్నారు. ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూళ్లలో ఫుడ్‌పాయిజన్ అయి చనిపోతున్నారన్నారు. టిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రులు నిరాధరణకు గురవుతున్నాయన్నారు. మరోవైపు ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీ పెరిగిందన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల దోపిడిలో కెసిఆర్ కుటుంబం పాత్రం ఉందన్నారు. ఆర్థిక శాఖ, ఆరోగ్య శాఖ రెండు తనదగ్గరే ఉన్నా, హారీష్‌రావు ఎందుకు ఆరోగ్యశాఖను సక్రమంగా నిర్వహించడంలేదన్నారు. చనిపోయిన మహిళల కుటుంబాలకు రూ.కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, మంత్రి హారీష్‌రావు తన మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు.

## గిరిజనుల హక్కుల కోసం పోరాడాల్సిందే

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి



సమావేశంలో ప్రసంగిస్తున్న చాడ వెంకట్‌రెడ్డి, రమేష్, శ్రీనివాస్, స్వరూప, రమావత్‌నాయక్, ఆర్.శంకర్‌నాయక్ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** 75 వసంతరాల స్వాతంత్ర్య భారతావనిలో ఇప్పటికీ పేదలకు కూడు, గూడులతోపాటు విద్య, ఉపాధి, ఉపాధి సౌకరాలు కల్పించడంలో పాలకవర్గాలు విఫలమయ్యాయని, బ్రిటీష్ వలస పాలకులు దేశాన్ని ఆక్రమించుకున్న తర్వాత గిరిజనుల హక్కులు, సంప్రదాయాలు, స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధానాలు చేపట్టి దౌర్జన్యంగా అమలు చేశారని, ఆనాడు వారి దాష్టీకాన్ని సిపిఐ నిరసించి ఆదివాసీ, గిరిజనులకు అండగా నిలిచి వారి హక్కుల పరిరక్షణకు పోరాటాలు చేసిందని గుర్తుచేస్తూ నేటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే కాలరాయబడుతున్న హక్కుల కోసం గిరిజనులు సంఘటితంగా పోరాడాల్సిందేనని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. హిమాయత్‌నగర్ మఖ్దూమ్‌భవన్ నుండి సత్యనారాయణరెడ్డి భవన్ వరకు తెలంగాణ గిరిజన సమాఖ్య 2వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని వందలాది గిరిజనులతో సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ నేతృత్వంలో భారీప్రదర్శనానంతరం సమాఖ్య సీనియర్ నాయకులు ఆర్.శంకర్‌నాయక్ సమాఖ్య పతాకాన్ని ఆవిష్కరించగా సత్యనారాయణరెడ్డి భవన్‌లోని కామ్రేడ్ గొడ్డేటి దేముడు వేదికలో గురువారం తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు జువారి రమేష్, భూక్య శ్రీనివాస్, స్వరూప, కుటుంబరావు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రానంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధిని విస్మరించడంవల్లే పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక వెనుకబాటుతనం వారిలో పెరిగిపోయాయని ఆవేదన వెలిబుచ్చారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణలతో ఉద్యోగ, వైద్యం పేద దళిత, గిరిజనులకు దూరం చేస్తున్నారని దుయ్యబడుతూ ఉపాధి, ఉద్యోగ, విద్యారంగాల్లో ఆదివాసీ గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన వాగ్దానం ప్రకారం వెంటనే పోడుభూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ గిరిజనుల హక్కులను, జీవనోపాధినికి హారింపజేస్తూ ఊరుకునేదిలేదని స్పష్టం చేస్తూ గిరిజన హక్కుల కోసం పోరాడుతూ వారికి అండగా నిలబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధిచెబుతామని వెంకటరెడ్డి హెచ్చరించారు. ఈ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎన్.బాలమల్లేష్, కార్యవర్గ సభ్యుడు పల్లా నరసింహారెడ్డి, ఏసురత్నం, యు.సృజన, పాండురంగచారి, సమాఖ్య రాష్ట్ర నేతలు విజయభాయి, రాంచందర్ నాయక్, శివ, దేవీలాల్ తదితరులతోపాటు అన్ని జిల్లాల్లోని ప్రతినిదులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# 15 కొత్త సంక్షేమ హాస్టళ్లను ప్రారంభించాలి

### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా మంజూరు చేసిన 15 హాస్టళ్లను వెంటనే ప్రారంభించాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కె ఈశ్వర్ సూచించారు. అన్ని హాస్టళ్లలోనూ సౌర విద్యుత్ ద్వారా వేడి నీళ్లను అందుబాటులోకి తీసుకురావాల న్నారు. హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ హాస్టళ్ల విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ, అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు మరింత శ్రద్ధ చూపాలని చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని హాస్టళ్లలో ఎస్ఎస్సీ చదివే వారందరినీ ఒకే చోట చేర్చి శిక్షణ ఇవ్వాలని తెలిపారు.

**ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, భద్రతే లక్ష్యం**

కాగా ట్రాన్స్ జెండర్ల సంక్షేమం, భద్రతే లక్ష్యంగా కలిగి ఉన్నామని మరో కార్యక్రమంలో మంత్రి ఈశ్వర్ అన్నారు. ఇందులో భాగంగాప్రత్యేక మండలి ఏర్పాటు చేయడంతోపాటు, 20 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఈ నిధులతో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి తద్వారా నైపుణ్య శిక్షణ ఇప్పిస్తామని పేర్కొన్నారు. ఈ మండలిలో ట్రాన్స్ జెండర్లతోపాటు, 9 మంది ఎక్స్‌అఫిషియో, స్వచ్ఛంద సంస్థలకు చెందిన 3 మందిని సభ్యులుగా నియమించిట్లు తెలిపారు. ఈ మండలి నిర్ణయాల మేరకు ట్రాన్స్ జెండర్ల సంక్షేమం, చట్టాలు, విధానాలు, కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందన్నారు.

# నగరంలో 'డార్క్ వెబ్' దందా ముఠా అరెస్టు

- డ్రగ్స్ వినియోగంలో విద్యార్థులే ఎక్కువ
- ఆన్‌లైన్ కొరియర్స్‌ను పేరెంట్స్ చెక్ చేయాలి: సిపి సివి ఆనంద్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** నగరంలో మరో మత్తు దందా గుట్టు రట్టయింది. మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న అంతరాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. హుమయూన్ నగర్‌లో డ్రగ్స్ అమ్మేం దుకు యత్నించిన ఎనిమిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు అంతరాష్ట్ర డ్రగ్స్ పెడ్లర్స్‌తోపాటు హైదరాబాద్‌కు చెందిన ఆరుగురిని అరెస్టు చేశారు. పోలీసులకు చిక్కిన వారంతా ఉన్నత విద్యావంతులే కావడం గమనార్హం. వీరి నుంచి రూ.9లక్షల విలువైన సరుకును నార్కోటిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎల్ఎస్‌డీ, చరాస్, ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గురువారం మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. 'డార్క్ వెబ్' ద్వారా మత్తు దందా చేస్తు న్నారని చెప్పారు. 30 మంది వినియోగదారులను సైతం అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో ఇంజనీరింగ్ విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు,రాజకీయ, వ్యాపార, సినిమా రంగాలకు చెందినవారు కూడా ఉన్నారని తెలిపారు. 'డార్క్ వెబ్ వెబ్‌సైట్ ద్వారా డ్రగ్స్ వ్యాపారం జరుగుతోంది. 'విక్కర్ మీ' అనే యాప్ ద్వారా మత్తు పదార్థాలను ఎంచుకునే అవకాశాన్ని కల్పించి దందా చేస్తున్నారు. గోవాకు చెందిన నరేంద్ర ఆర్య అనే వ్యక్తిని ప్రధాన నిందితుడిగా గుర్తించాం. అతడు ఏడాది కాలంగా ఈ దందాతో దాదాపు రూ.30లక్షల లావాదేవీలు చేశారు. ఇతను దేశవ్యాప్తంగా 450మంది వినియోగదారులకు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించాం.మన దగ్గర హైదరాబాద్‌లో ఐదుగురు వినియోగదారులున్నారు. ఆర్డర్ పేమెంట్ చేసిన తర్వాత కొరియర్ ద్వారా డ్రగ్స్‌ని పంపిస్తున్నారు. కొరియర్ ఏజెన్సీలు కూడా స్కానర్స్ పెట్టుకొని కొరియర్స్‌లో ఏమున్నాయో చూసుకోవాలని సీపీ సూచించారు.



పోలీసు కమిషనర్ సివి ఆనంద్

రాజస్థాన్‌కు చెందిన ఫర్హాన్ అహ్మద్ అనే మరో వ్యక్తిని కూడా గుర్తించి అరెస్టు చేశాం. అతడు రూ.15లక్షల లావాదేవీలు చేసినట్లు తేల్చాం. యాప్‌లో రకరకాల పేర్లతో నకిలీ ఐడీలు సృష్టించి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. వాటన్నింటిపై నిఘా పెట్టాం. ఇతర రాష్ట్రాల్లో వాళ్లు నగరానికి డ్రగ్స్ తీసుకొచ్చేందుకు భయపడుతున్నారు. కానీ, గోవా,బెంగళూరు, ఢిల్లీ వెళ్లి డ్రగ్స్ తీసుకొస్తున్నారు. ఈ ముఠాపై దృష్టి సారించాం. సంపన్నులే లక్ష్యంగా డ్రగ్స్‌దందా సాగుతోంది. క్రిప్టో కరెన్సీ ద్వారా చెల్లింపులు జరిగాక కొరియర్స్‌లో డ్రగ్స్ సప్లయి చేస్తున్నారు. డ్రగ్స్ విక్రేతల వాట్సాప్ చాటింగ్‌ను పరిశీలించాం. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు వచ్చే పార్సిళ్లను పరిశీలించాలి. డ్రగ్స్ వినియోగంలో ఇంజనీరింగ్ విద్యార్థులే ఎక్కువగా ఉన్నారు.ఇప్పటికే 600 మందిని గుర్తించాము. డ్రగ్స్ విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటాం' అని సీవీ ఆనంద్ హెచ్చరించారు. పుడ్డింగ్ అండ్ మింక్ పబ్ ఘటన తర్వాత సిఎం ఆదేశాలతో డ్రగ్స్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టామని సీపీ ఆనంద్ తెలిపారు. 58 డ్రగ్స్ కేసులు పెట్టి 285 మందిని అరెస్టు చేయించామన్నారు. హైదరాబాద్‌లో డ్రగ్స్ అమ్మాలంటే భయం ఏర్పడిందన్నారు. హైదరాబాద్‌లో డ్రగ్స్ కావాలనుకుంటేవారు గోవా, బెంగుళూరు లాంటి నగరాలకు వెళ్లి డ్రగ్స్ తెచ్చుకుంటున్నారు. డ్రగ్స్ అమ్మే ఇతర రాష్ట్రాలవారిని కూడా అరెస్టు చేస్తామని సీపీ హెచ్చరించారు. హైదరాబాద్ పోలీసులు గోవాకి వెళ్లి డ్రగ్ పెడలర్స్‌ని అరెస్టుచేసి తీసుకొస్తున్నాము అన్నారు.వివాదాస్పద వ్యాఖ్యలు, మతపరమైన వ్యాఖ్యలను సహించేది లేదని కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. ఇప్పటికే ఇద్దరిపై పీడీ యాక్ట్ పెట్టామన్నారు. ఈ క్రమంలోనే స్మాష్ అనే సోషల్ మీడియా యాక్షన్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశాము. సోషల్ మీడియాలోని ప్రతీ పోస్టుపై నిఘా ఉంటుందన్నారు.

# వీఆర్ఏల ఉద్యమానికి రాజకీయ పార్టీల మద్దతు

- అసెంబ్లీలో గళం వినిపిస్తాం: భట్టి విక్రమార్క

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోరుతూ నెల రోజులకు పైగా ఉద్యమిస్తున్న వీఆర్ఏలకు రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటిస్తున్నాయి. వీఆర్ఏలు చేస్తున్న న్యాయ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ పక్షాన పూర్తి మద్దతు ఉంటుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. త్వరలో జరుగనున్న శాసనసభ సమావేశాల్లో కచ్చితంగా వీఆర్ఏల సమస్యను లేవనెత్తుతానని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పే స్కేలు, వీఆర్ఏల కుటుంబంలోని విద్యార్హతలు కలిగిన వారికి వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాల్సిందేనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల రోజులకు పైగా వీఆర్ఏలు పలు విధాలుగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లేందుకు నిరసనల రూపంలో తెలియజేసినప్పటికీ స్పందించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. వీఆర్ఏల సమస్యల గురించి తనకు పూర్తి అవగాహన ఉందనీ, ఈ విషయాలను గతంలో ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి వారి సమస్యలు కొన్ని పరిష్కారం చేసేందుకు తన వంతు కృషి చేశానని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# నగరంలో వెలుగుచూసిన కొత్తరకం మోసం

- ఫింగర్ ప్రింట్ సర్జరీ ముఠా గుట్టురట్టు
- యేడాదిపాటు వేలిముద్రలు కనపడకుండా ఉండే కొత్తరకం సర్జరీ
- గల్ఫ్‌కు వెళ్లాలంటే వేలిముద్రలు తప్పనిసరి




నిందితుల వివరాలను వెల్లడిస్తున్న రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్

**హైదరాబాద్ (నేరేడ్‌మెట్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** హ్యూమన్ స్మగ్లింగ్ ద్వారా ఫింగర్ ప్రింట్ ఆపరేషన్ చేసి దొడ్డిదారిన యువకులను గల్ఫ్ దేశాలకు పంపుతున్న ఫింగర్ ప్రింట్ ముఠా వ్యవహారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గురువారం రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ నేరేడ్‌మెట్ వాయుపురిలోని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని వైయస్సార్ కడప జిల్లా సిద్దవటం మండలం జ్యోతి గ్రామానికి చెందిన గజ్జలకొండుగారి నాగమునేశ్వర్‌రెడ్డి (36), బాలాజీ తిరుపతి జిల్లా తిరుపతి రూరల్‌కు చెందిన సాగబాల వెంకట్‌రమణ (39), వైయస్సార్ జిల్లా, జ్యోతి గ్రామానికి చెందిన బోవిళ్ల శివశంకర్‌రెడ్డి (25), కడప జిల్లా అట్లూరు మండలం, అట్లూరు గ్రామానికి చెందిన రెండ్ల రామకృష్ణారెడ్డి(38) గతంలో కువైట్‌కు వెళ్లిన నాగమునేశ్వర్‌రెడ్డి అక్కడ తన వీసా ముగిసిన తర్వాత కూడా పనిచేయడంతో గమనించిన అక్కడి అధికారులు నాగమునీశ్వర్‌రెడ్డిని ఇండియాకు పంపించారు. తరువాత శ్రీలంకకు వెళ్లి ఫింగర్ ప్రింట్ శస్త్ర చికిత్స చేయించుకొని తిరిగి కువైట్‌కు వెళ్లాడు.

సర్జరీపై పూర్తి అవగాహన తెలుసుకున్న నాగమునేశ్వర్‌రెడ్డి అధిక డబ్బు సంపాదించాలని నిర్ణయించుకొని తన స్నేహితుడు సాగబాల వెంకటరమణకు తెలిపాడు. అనంతరం నాగమునేశ్వర్‌రెడ్డి కువైట్‌లోని తన స్నేహితుడి ద్వారా రాజస్థాన్‌కు చెందిన మరోవ్యక్తితో పరిచయం ఏర్పడి మరోఇద్దరికి శస్త్రచికిత్స చేసి ఒక్కొక్కరి వద్ద నుండి రూ. 25వేలు తీసుకున్నారు. అనంతరం మరో ఇద్దరు పరిచయం కాగా కేరళ, తమ గ్రామంలో మొత్తం ముగ్గురికి శస్త్రచికిత్స చేసి డబ్బులు వసూలు చేసారు. ఈ విధంగా ఎంతోమంది అభాగ్యులను మోసంచేసి విదేశాలకు వెళ్లి వారు అక్కడ చిక్కుకుని ఇబ్బందులకు గురయ్యేవిధంగా వీరు చేస్తున్న మోసం బయటపడింది. గత నెల 29న విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు మల్కాజిగిరి ఎస్వోటి పోలీసుల సహా యంతో అన్నోజిగూడలోని హ్యాపి రెసిడెన్సీలో ఈ ముఠా సభ్యులను అరెస్టు చేసారు. వారివద్ద నుండి సర్జికల్ గ్లౌస్, సిప్లాడిన్ అయింట్‌మెంట్, యాంటిబయోటిక్ మాత్రలు, సర్జికల్ టేప్-3, సర్జికల్ బ్లేడ్లు-14, లిగ్నోకైన్ హైడ్రోక్లోరైడ్ జెల్-30 గ్రాములు, సర్జికల్ స్వాబ్స్-8, సోడియం క్లోరైడ్ ద్రావణం, కత్తెర-4, సెల్‌ఫోన్లు-4లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ సుధీర్‌బాబు, మల్కాజిగిరి డిసిపి రక్షితమూర్తి, ఎస్వోటి డిసిపి మురళీధర్, ఎసిపి నరేష్‌రెడ్డి, వెంకన్న నాయక్, ఇన్‌స్పెక్టర్లు అశోక్‌రెడ్డి, చంద్రబాబు, ఎస్సైలు వాసుదేవ్, రఘురాముడు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమర జవాన్ యాదయ్య కుటుంబంపై ప్రభుత్వం నిర్లక్ష్యం

### సిఎం కెసిఆర్‌కు ఎంపి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** అమర జవాన్ల కుటుంబాల పట్ల మీకు సానుభూతి ఉంటే, తెలంగాణకు చెందిన అమర జవాన్, దళిత బిడ్డ మల్లెపాకుల యాదయ్య కుటుంబం మీకు కనిపించడం లేదా? అంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాసారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వంగూరు మండలం, కొండారెడ్డి పల్లెకు చెందిన యాదయ్య కశ్మీర్‌లో 2013లో ఉగ్రవాదుల తూటాలకు బలయ్యారు. అప్పుడు ఆయన కుటుంబాన్ని అన్ని పార్టీలు పరామర్శించారన్నారు. మీ పార్టీ తరుపున ఎమ్మెల్సీ కవిత కుటుంబాన్ని పరామర్శించి ఐదు ఎకరాల భూమి , కల్వకుర్తిలో స్థలం, ఒకరికి ఉద్యోగం ఇస్తామని చెప్పిందన్నారు. తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా అతీగతీ లేదన్నారు. ఎక్కడో వందల కిలోమీటర్ల దూరంలో బిహార్ రాష్ట్రంలోని అమర జవాన్లకు పరిహారం ఇవ్వడం పరిహాసంగా అనిపించడం లేదా అన్నారు. ఇదేనా అమర జవాన్ల కుటుంబాల పట్ల మీకున్న చిత్తశుద్ధి అన్నారు. రాజకీయ స్వార్థం కోసం మరి ఇంత దిగజారవద్దన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన యాదయ్య కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. వ్యవసాయభూమి, ఇంటి స్థలం, ఒకరికి ఉద్యోగంతో పాటు యాదయ్య పిల్లలకు మంచి చదువులు చెప్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలన్నారు.

## క్లోరోఫైరీఫాస్‌పై నిషేధం

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మెస్సర్స్ పిఆర్ ఆగ్రో కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన క్లోరోఫైరీఫాస్‌పై నిషేధం విధిస్తూ తెలంగాణ వ్యవసాయ శాఖ నిర్ణయం తీసుకుంది. బ్యాచ్ నెంబర్ సిఎల్ఎస్2కె2101 అనే ఈ క్రిమిసంహారిక పురుగు మందు రాజేంద్రనగర్ పరీక్షా కేంద్రంలో నాసిరకంగా తేలిందని గురువారం వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బ్యాచ్‌కు చెందిన క్లోరోఫైరీఫాస్‌ను విక్రయించడం, నిల్వ చేయడాన్ని నిలిపివేసినట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని రైతులు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.

## సిపిఎస్‌కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

### నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన ఉద్యోగ, ఉపాధ్యాయులు

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చందాతో కూడిన ఫించన్ విధానం(సీపీఎస్) వ్యతిరేకంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు గురువారం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కారక్రమాలను నిర్వహించాయి. సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి.. దేశ వ్యాప్తంగా సీపీఎస్ రద్దు కోసం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిపే పోరాటానికి రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వం వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పీసీ) స్టీరింగ్ కమిటీ డిమాండ్ చేసింది. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధా నాన్ని కొనసాగించాలని స్టీరింగ్ కమిటీ నాయకులు చావ రవి, జంగయ్య, ముత్యాల రవీందర్, లక్ష్మణ్ నాయక్ డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైన ఉపాధ్యాయులు సాయం త్రం కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన ప్రదర్శనలు చేపట్టి కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించినట్టు తెలిపారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి.. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలి పిందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల కృష్ణకుమార్ తెలిపారు.



## గొర్రెల కొనుగోళ్లకు నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే డబ్బు జమచేయాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** సమాజంలో శరవేగంగా మార్పులు వస్తున్నాయని.. మార్పులకు అనుగుణంగా మనుషుల ఆధునీకరణ కావాల్సిన అవసరం ఉందని రాజ్యసభ సభ్యుడు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అభిప్రాయ పడ్డారు. గొర్రెలు, మేకల పెంపకం దారుల కుల వృత్తులను కొనసాగిస్తునే ఇతర రంగాలైన రియల్‌ఎస్టేట్, ఇతర వ్యాపారాల్లో పోటీ పడాలన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ గొర్రెల మేకల పెంపకదారుల సంక్షేమసంఘం రాష్ట్ర సదస్సుకు ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై బిజెపి నేత తుల ఉమా, రాష్ట్ర అధ్యక్షులు బాబు మలిశెట్టితోపాటు నూతన కార్యవర్గ సభ్యులను ప్రకటించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కులం గొల్లకురుమలు ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన గొర్రెల స్కీంలో గొర్రెలు కొనుగోలు చేసేందుకు మధ్య వర్తులు లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాలోనే డబ్బులు జమ చేయాలన్నారు. అలాగే బిసిలందరూ ఐక్యంగా ఉండాలని అప్పుడే రాజకీయ పార్టీల్లో చలనం వస్తుందన్నారు. దేశవ్యాప్తంగా బిసివాదం బలంగా వినిపిస్తుం దని.. ఇలాంటి సమయంలో ఐక్యంగా లేకపోతే చరిత్ర మనల్ని క్షమించదన్నారు. చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం ఆగదని బిసిలు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధిసాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అధ్యక్షులు బాబు మలిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గొర్రెల పెంపకం దారులకు ప్రతి గ్రామంలో ఐదు ఎకరాలు ఇచ్చి బోరు వెయించి నీటితొట్టి ఏర్పాటు చేయాలన్నారు. అలాగే 50ఏళ్లువాటినవారికి 3వేల చొప్పున పెన్షన్ ఇవ్వాలన్నారు.

**నూతన కార్యవర్గం**

రాష్ట్ర అధ్యక్షుడుగా బాబు మలిశెట్టి, ఉపాధ్యక్షులు రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గాలయ్య, సంయుక్త కార్యదర్శి మల్లికార్జున్, కోశాధికారి పి.మల్లయ్య, కార్య నిర్వాహకులు బీరప్ప, రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకుని ప్రకటించారు.

## సంవత్సరాంతానికి 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

### సింగరేణి సిఎండి శ్రీధర్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఈ వార్షికాంతానికి 700 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని సింగరేణి సిఎండి ఎన్ శ్రీధర్ అన్నారు. భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అధిగమించి మిగిలిన ఏడు నెలల్లో అధిక ఉత్పత్తి సాధించాలని సూచించారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో గురువారం జరిగిన వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ఇందుకు అనుగుణంగా ఇకపై రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాల్సి ఉందన్నారు. అలాగే రోజుకు కనీసం 14.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్‌ను తొలగించాలని తెలిపారు. ఉత్పత్తి ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని రకాల కాంట్రాక్టులను ఖరారు చేసినట్లు చెప్పారు. అలాగే ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్, సింగరేణి ప్రాంతంలోని కొత్త వికె, ఓపెన్ కాస్ట్ గనుల నుండి ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి ప్రారంభమవుతుందన్నారు. తద్వారా సింగరేణి రికార్డు స్థాయిలో 32 వే కోట్ల రూపాయల మేర లావాదేవీలు, 300 కోట్ల రూపాయలకుపైగా లాభాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ సమావేశంలో డైరక్టరున చంద్రశేఖర్, బలరామ్, సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నీట్-2022 'కీ'పై విద్యార్థుల ఆందోళన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 1:** ఎన్‌టిఏ విడుదల చేసిన నీట్-2022 ప్రిలిమనరీ కీ'పై విద్యార్థుల ఆందోళన చెందుతున్నారు. ఈ 'కీ' ద్వారా ఇచ్చిన సమాధానాలను బేరీజు చేసుకొని నీట్-2022 పరీక్షలో ఇచ్చిన కొన్ని ప్రశ్నలు ఎంతో అస్పష్టంగా, సంభావిత(కాన్సెప్ట్) లోపాలతో ఉన్నట్లు గుర్తించి బాధపడుతున్నారు. భౌతిక శాస్త్రంలో ఫోటో ఎలక్ట్రిక్ ఎఫెక్స్‌కు సంబంధించిన ప్రశ్న పూర్తిగా భావన (కాన్సెప్ట్)కు విరుద్ధంగా ఉంది కాబట్టి వదిలేశామనీ, ఈ ప్రిలిమినరీ 'కీ'లో ఎన్‌టిఏ ఆ లోపాన్ని గుర్తించలేదనీ, తద్వారా తాము మార్కులు కోల్పోయినట్లు విద్యార్థులు అన్నారు. వృక్ష శాస్త్రంలో అనాటమీకి సంబంధించిన ఒక ప్రశ్నలో 5 స్టేట్‌మెంట్లు ఇవ్వబడ్డాయి. సరైన స్టేట్‌మెంట్ అడిగారు.. గుర్తించటానికి అందులోని 5 స్టేట్‌మెంట్లూ ఎన్‌సిఆర్‌టీ ప్రకారం సరేనవే. కానీ, ఎన్టీయే వారు ఈ ఐదింటిలో ఒక దానిని తప్పుగా గుర్తించి ఎన్‌సిఈఆర్‌టీకి విరుద్ధంగా సమాధానమిచ్చారు. అందువల్ల ఎక్కువ మంది విద్యార్థులు ఈ ప్రశ్నలో భాష సరిగ్గా లేనందున, విద్యార్థులు తికమకకు గురై, ఆ ప్రశ్నల్లోనూ మార్కులు కోల్పోవాల్సి వచ్చినట్లు వివరించారు. ఇలాంటి లోపాలు దొర్లటం వల్ల విద్యార్థులు కొన్ని మార్కులు కోల్పోవాల్సి వస్తుంది. ప్రతి సంవత్సరం వేలాది మంది విద్యార్థులను మెడికల్ కాలేజీలకు పంపుతున్న శ్రీశైతన్య సబ్జెక్టు నిపుణులు ఈ ప్రిలిమనరీ 'కీ'ని సమీక్షించి విద్యార్థుల అభిప్రాయాలతో ఏకీభవించారు. నీట్ అనేది వైద్య విద్య ప్రవేశాలను నిర్ణయించే పరీక్ష డాక్టర్ కావాలని కలలు కంటున్న లక్షలాది మంది విద్యార్థుల కెరియర్‌ను ప్రభావితం చేసే పరీక్ష. కాబట్టి నీట్ ప్రశ్నాపత్రాలు తప్పులు లేకుండా స్పష్టంగా ఉండాలి. ఎందుకంటే ఒక విద్యార్థి వైద్య కాలేజీలో చేరాలా, వద్దా అనేది కేవలం ఒక మార్కు నిర్ణయించవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రశ్నలు తప్పుగా, అస్పష్టంగా, సందేహాత్మకంగా ఉంటే ఎన్‌టియే వారు సరైనదిగా అనుకుంటున్న సమాధానాన్ని విద్యార్థులు గర్తించలేకపోవచ్చు. ఒక ప్రశ్న అలా నెటిటీవ్ ఇంపాక్ట్ కలిగించినా ఆ ప్రభావం మిగతా అన్ని ప్రశ్నలపైనా పడి విద్యార్థి సరిగ్గా సమాధానాలు రాయకపోవచ్చు. విడుదల చేయబోయే ఫైనల్ కీలోనైనా ఈ లోపాలను సవరించి, విద్యార్థులకు న్యాయం చేయాలని శ్రీచైతన్య సబ్జెక్ట్ నిపుణులు అభ్యర్థిస్తున్నారు.

# పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్న ఒకే ఒక్కడు కెసిఆర్

## ● బీహార్ సిఎం నితీష్ ప్రశంసల జల్లు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 1:** తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమలు భారతదేశానికి మార్గదర్శనంగా నిలిచాయని బిహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ముందుగా సిఎం కెసిఆర్‌కు అపూర్వ స్వాగతం పలుకుతున్నట్లు చెప్పిన ఆయన.... కెసిఆర్ బిహార్‌కు వచ్చేందుకు సమయం కేటాయించడం చాలా సంతోషమని, గల్వాన్ లోయ అమరవీరులకు రూ.10 లక్షలు, హైదరాబాద్ దుర్ఘటనలో మరణించిన కార్మికులకు రూ.5 లక్షలు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయంగా అందించడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం కరోనా సమయంలో బిహార్ వాసులను తరలించేందుకు ప్రత్యేక ట్రైన్లను ఏర్పాటు చేయడం వారి ఉదారతకు తార్కాణం, తెలంగాణ ప్రభుత్వం అమలుపరిచిన కార్యాచరణను మరే ప్రభుత్వం చేయలేదు. తెలంగాణ ఏర్పాటు కోసం కెసిఆర్ 2001 నుంచి ఉద్యమించారు. ప్రాణాలకు తెగించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు. అనంతరం వచ్చిన ఎన్నికల్లో ప్రజల దీవెనలతో విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో, వికాసంలో కెసిఆర్ భాగస్వామ్యం ఎంతో గొప్పదన్నారు. అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రపథంలో నిలిపిన కెసిఆర్ ఇంతటి అద్భుతాన్ని సృష్టించిన ఒకే ఒక్కడిగా చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న గొప్ప సిఎం కెసిఆర్, మిషన్ భగీరథ పథకం గొప్ప పథకమన్నారు. మిషన్ భగీరథ ద్వారా తెలంగాణలోని గ్రామ గ్రామానికి మంచినీటిని అందించడం చాలా గొప్ప కార్యమన్నారు. తెలంగాణ తెచ్చిన సిఎంను ప్రజలు వదులుకోరన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ప్రేరణతో బీహార్‌లో నీటి సమస్యను త్వరలో అధిగమిస్తామని, వ్యవసాయోగ్యమైన భూమి, పచ్చదనం ఎంత ఎక్కువ ఉంటే అంతగా సమాజం వర్ధిల్లుతుందని, ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రగతి కోసం అసాధ్యాలను సుసాధ్యం చేయడం కెసిఆర్‌కే సాధ్యమైందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాలకు అందే నిధులకు కోత పెడుతున్నదన్నారు. ప్రత్యేక రాష్ట్ర హోదా లభించి ఉంటే బీహార్ చాలా గొప్పగా ఉండేదన్నారు. రాష్ట్రాల అభివృద్ధి దేశాభివృద్ధి అనే విషయాన్ని కేంద్రం మరిచిందని, నాకు హైదరాబాద్‌ల అవినాభావ సంబంధం ఉందని తెలిపారు. అటల్ బీహార్ వాజ్‌పేయ్ నేతృత్వంలో బీహార్ ప్రభుత్వం బాగా పనిచేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చాలా గొప్పగా అభివృద్ధి చెందుతున్నది, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి మరోమారు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అవగాహన లేనివారే కెసిఆర్ గురించి తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని, వారి విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మీరు ఆత్మస్థయిర్యం కోల్పోకుండా పట్టుదలతో ముందుకు కొనసాగండి అని చెప్పారు. కెసిఆర్ భాగస్వామ్యం చాలా గొప్పదని, కెసిఆర్ ద్వారా తెలంగాణ అనే ఒక రాష్ట్రమే ఏర్పడిందని చెప్పారు. దేశంలో ఈ రకంగా పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర మరెక్కడా లేదని, అలా ఒక రాష్ట్రాన్ని సాధించిన వారు మీరు ఒకే ఒక్కరు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు ఎలా వదులుకుంటారు. వదులుకునే ప్రసక్తే ఉండదన్నారు. మీరు పట్టువదలకుండా మరింత శక్తి కూడగట్టుకొని మీ రాష్ట్రాభివృద్ధిని కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్రాలకు రాయితీతో పప్పు ధాన్యాలు

### కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ నిర్ణయం

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మద్దతు ధర, ధరల స్థిరీకరణ నిధి కింద రాష్ట్రాలకు రాయితీ ధరకు పప్పు ధాన్యాలను అందించాలని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 15 లక్షల మెట్రిక్ టన్నుల పప్పు ధాన్యాలను తక్కువ ధరకే అందించేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. శనగలను కిలో 8 రూపాయలకు అందించనుంది. అలాగే పెసర పప్పు, కంది పప్పు, మినపప్పు వంటి వాటిని కూడా రాయితీ ధరకే అందించనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్యాబినెట్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి. ఈ పథకం కేవలం ఒక్క సంవత్సరం మాత్రమే అమలు చేయనున్నారు. 12 నెలలు లేదా, స్టాక్ ముగిసేంత వరకూ మాత్రమే రాయితీ ధరతో రాష్ట్రాలకు పప్పు ధాన్యాలను అందిస్తారు.

అలాగే 25 నుండి 40 శాతం వరకూ పప్పు ధాన్యాలను అధికంగా కొనాలని మరో నిర్ణయం తీసుకుంది. ఇందు కోసం మొత్తం 1,200 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించనుంది. కాగా ఏ రాష్ట్రం ముందుగా ధర చెల్లించి కొనుగోలు చేస్తుందో వాటికే ఈ రాయితీ ధరలకు సరఫరా చేయనున్నారు. డబ్బులు చెల్లించి కేంద్ర పాలిత ప్రాంతాలు, రాష్ట్రాలు వీటిని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. మొత్తం 15 లక్షల మెట్రిక్ టన్నుల పప్పు ధాన్యాల్లో ఏ రాష్ట్రానికి ఎంత అవసరమైతే అంత అందిస్తారు. ఈ ధాన్యాన్ని వ్యాపారం కోసం కాకుండా కేవలం సంక్షేమ పథకాల కోసమే వినియోగించాల్సి ఉంటుంది. ప్రధానంగా మధ్యాహ్న భోజన పథకం, శిశు అభివృద్ధి, పోషకాహారం, పౌర సరఫరాలు వంటి పథకాల్లో మాత్రమే ఈ రాయితీ పప్పు ధాన్యాలను వాడాలనే నిబంధనలు విధించారు. ఈ నిర్ణయం అటు పోషకాహారం అందించడంతో పాటు, మరోపక్క రైతులకు కూడా మేలు జరుగుతుందని కేంద్రం భావిస్తున్నట్లు ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు.

# 31వేల మంది మహిళలతో అథర్వశీర్ష పఠనం!



**పుణె, సెప్టెంబరు 1:** రాష్ట్రంలో నెలకొల్పిన శ్రీమంత్ దగ్డుసేథ్ హల్వాయి గణపతి మఠంలో ప్రతి ఏటా నిర్వహించే అథర్వశీర్షను ఈ ఏడాది కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా రిషిపంచమి రోజున శ్రీమంత్ దగ్దుసేత్ హల్వాయిగన్‌పతిలో నిర్వహిస్తున్నారు. బాలివుడ్ గాయకురాలు అనూరాధా పోడ్వాల్‌కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. కరోనా మహమ్మారి విజృంభించడంతో గడచిన రెండేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించలేదు. తాజాగా ఈ ఏడాది దగ్దుసేత్ హల్వాయి గన్‌పతిలో 31వేల మంది మహిళలు పాల్గొని ఈ పఠనం కొనసాగించారు. గాయని అనూరాధా పోడ్వాల్‌తోపాటు పోలీస్ డిసిపి ప్రియాంక నర్నవరే కూడా ఈ పఠనంలో పాల్గొన్నారు. పాల్గొనే మహిళలందరూ ఉదయం ఐదు గంటలకే ప్రాంగణానికి చేరుకున్నారు. సాంప్రదాయ వస్త్రధారణతో మహిళలు ఎంతో భక్తిపారవశ్యంతో ఆకార్యక్రమంలో పాల్గొంటారు. శ్రీమంత్ దగ్దుసేత్ హల్వాయి గన్‌పతికి వెళ్లే రోడ్డుమొత్తం మహిళలతోనే నిండిపోయింది. నగరంలోని అన్ని ప్రాంతాలనుంచి మహిళలు అనుకున్న సంఖ్యాపరంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వరుసగా 35 ఏళ్ల నుంచి రిషిపంచమిరోజున హల్వాయి గన్‌పతివద్ద ఈ పఠనం జరుగుతూ వస్తోంది. మొట్టమొదటిసారి ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చానని, గణపతిపై ఉన్న భక్తిప్రపత్తులతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ధనక్‌వాడికి చెందిన కార్తికి మంగేష్ కాశిద్ అనే మహిళ మాట్లాడుతూ కరోనా కారణంగా గడచిన రెండేళ్లనుంచి అథర్వశీర్షికు హాజరుకాలేకపోయానని ఈసారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఈఏడాది గణపతి బప్పా మహమ్మారిని మానుంచి దూరం చేయాలని ప్రార్థించినట్లు చెప్పింది.



మృతిచెందిన తల్లి, ఇద్దరు చిన్నారులు (ఫైల్)

## ఇద్దరు చిన్నారులతో కలిసి తల్లి ఆత్మహత్య

**వింజమూరు(నెల్లూరు), సెప్టెంబర్1, ప్రభాత వార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని వింజమూరు పంచాయతీ పరిధిలోని జైభీం నగర్‌లో నివాసముంటున్న ఒక వివాహిత తన ఇద్దరు పిల్లలతో కలిసి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంచలనంగా మారింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సాదం వెంకట్రావ్ సుమారు 12సంవత్సరాల క్రితం చెర్లోయడవల్లికి చెందిన దోలా నర్సింహులు- సరస్వతిల చిన్న కుమార్తెను దోలా గీతను ఇచ్చి వివాహం చేశారు. కొద్దిరోజులు సజావుగా సాగినవారి సంసారం చిన్నపాటి మనస్పర్థలతో గత కొన్ని నెలలుగా కాపురంలో ఒడిదుడుకులు ఉండడంతో గీత అన్నదమ్ములు, బంధువులు సర్ధిచెప్పి సంసారం చేసుకోమన్నారు. గత నెలలోకూడా గీత తన కుటుంబ సభ్యులకు తాను ఇక్కడ ఇబ్బందులు పడుతున్నానని తెలపడంతో తన అన్న త్వరలో వచ్చి సమస్యను పరిష్కరిస్తానని చెప్పాడన్నారు. ఈనేపథ్యంలో గురువారం భర్త వెంకట్రావ్ గ్యాస్ ఏజెన్సీలో ఉద్యోగానికి పోగా మధ్యాహ్నం భోజనానికి ఇంటికి రావడంతో ఇంట్లో దంతులకు చీరతో గీత (32), కుమారుడు వెంకట్ (10), కుమార్తె చరిష్మ (5) ఉరేసుకొని మృతిచెందారు. ఈఘటనను చూసిన భర్త కేకలు వేయడంతో చుట్టుప్రక్కల వారు వచ్చి మృతిచెందిన వారిని కిందికి దించి చూడగా అప్పటికే ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని తెలిపారు. దాంతో చుట్టుప్రక్కల నివాసాలవారు ఆ తల్లికి ఏం కష్టం వచ్చిందో బిడ్డలతో కలిసి ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందో నని ఆవేదన చెందారు. ఈ విషయం తెలుసుకున్న కలిగిరి సిఐ సాంబశివరావ్, ఎస్ఐ జంపానికుమార్‌లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని సంఘటన జరిగిన తీరును పరిశీలించి మృతురాలి భర్త వెంకటరమణను విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసుకున్నారు. అనంతరం సిఐ మాట్లాడుతూ మృతురాలు గీత ఆత్మహత్య చేసుకున్న గల కారణాలపై విచారణ సాగిస్తున్నామని, మృతురాలి తల్లికి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## డిస్కంల మొండి బకాయిలు...

≫ బకాయిలు రావాల్సి ఉన్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగా జూన్ నెలాఖరు వరకూ నీటిపారుదల శాఖకు సంబంధించి ఎత్తిపోతల పథకాల పంపుల బిల్లులు 7,483 కోట్ల రూపాయల వరకూ బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఇందులో కాళేశ్వరం ప్రాజెక్టుకు వినియోగించిన కరెంట్‌కు సంబంధించి పెద్ద ఎత్తున 3,600 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా గత మూడేళ్లకు సంబంధించి 2019-20లో 1,105.92 కోట్ల రూపాయలు, 2020-21లో 984.77 కోట్ల రూపాయలు, 2021-22లో ఇప్పటి వరకూ 1,500 కోట్ల రూపాయల వరకూ మొత్తం 3,600 కోట్ల రూపాయల చొప్పున కరెంట్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు డిస్కంలకు మొండి బకాయిలుగా మిగిలాయి. అలాగే పంచాయితీరాజ్ శాఖలో గ్రామీణ మంచి నీటి సరఫరా పథకాల పంపులకు వినియోగించిన కరెంటు విషయంలో ఎల్‌టి నిమిత్తం 3,580 కోట్ల రూపాయలు, హెచ్‌టి విద్యుత్ నిమిత్తం 1,633 కోట్ల రూపాయలు బకాయిలు పడ్డాయి. ఇక హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు తాగు నీటిని అందించే వాటర్ బోర్డు 2,256 కోట్ల రూపాయలు, మున్సిపల్ శాఖ ఎల్‌టి విద్యుత్ వినియోగించి నందుకుగాను 1,037 కోట్ల రూపాయలు, హెచ్‌టీ విద్యుత్ నిమిత్తం 293 కోట్ల రూపాయలను విద్యుత్ పంపిణీ సంస్థలకు చెల్లించాల్సి ఉంది. ఈ విధంగా ప్రభుత్వ శాఖలు కరెంట్ బిల్లులు చెల్లించకపోవడంతో డిస్కంలకు పెద్ద సమస్యగా తయారైంది. ఒక పక్క ఆదాయం ఆశాజనకంగా లేకపోవడంతో, అప్పులు చేస్తూ ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్టాడుతూ విద్యుత్ శాఖ నెమ్మదిగా నెట్టుకొస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ విభాగాలు కోట్ల రూపాయల బిల్లులను చెల్లించకుండా మొండి బకాయిలు పడుతున్నా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వాటిని వసూలు చేయకపోవడం పట్ల సర్వత్రా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

## యేడాది పొడవునా తెలంగాణ విమోచన ఉత్సవాలకు ఆర్‌ఎస్‌ఎస్ వ్యూహం

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ విమోచనం దినోత్సవాలను ఏడాది పొడవునా నిర్వహించేందుకు ఆర్‌ఎస్‌ఎస్ నేతలు ప్రణాళికలు చేస్తున్నారు. అందుకు అనుణంగా వ్యూహాలు చేస్తున్నారు. సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని, వీటిని సజావుగా నిర్వహించేందుకు కమిటీలను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. అధికారంలో వచ్చిన తరువాత టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎత్తి చూపుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. సెప్టెంబరు 17 నిజాం పాలనకు చరమ గీతం పాడగా, నిరంకుశత్వానికి తలవంచిన రోజు. విముక్తి ఉద్యమాలకు వేదిక రాజధాని నగరం కావడంతో నగర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టేందుకున ప్రణాళికలు చేస్తున్నారు. అటు ఆర్‌ఎస్‌ఎస్‌తో పాటు ఇటు బిజెపి సైతం కార్యక్రమాటు చేపట్టనుంది. హైదరాబాద్ రాష్ట్ర ప్రజలు ఉవ్వెత్తున ఉద్యమించి సాగించిన సాయుధ పోరు ఫలితంగా ఆ రాష్ట్రం దేశంలో విలీనం అయిన సంగతి తెలిసిందే. దశాబ్దాల క్రితం జరిగిన ఈ మహత్తర ఘటన నేటికి స్మరణీయం.

# పేదల ప్రాణాల కంటే రాజకీయాలే ముఖ్యమా?

### సిఎం కెసిఆర్‌కు ఇబ్రహింపట్నం బాధితులను పరామర్శించే తీరిక లేదు

### ఎంపి కోమటిరెడ్డి వెంటరెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదల ప్రాణాల కంటే రాజకీయాలే ముఖ్యమా? అంటూ భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. హైదరాబాద్ నగరంలో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు వికటించి నలుగురు మరణించడంపై ముఖ్యమంత్రి కెసిఆర్‌కు భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బహిరంగ లేఖ రాసారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు విఫలమై మహిళలు మరణిస్తే వారి కుటుంబాలను పరామర్శించే తీరక సిఎంకు లేదా అంటూ ప్రశ్నించారు. ప్రత్యేక విమానంలో బిహార రాజధాని పాట్నాకు వెళ్లి రాజకీయాలు మాట్లాడే సమయం ఉందా అంటూ విమర్శించారు. పేదల ప్రాణాల కంటే రాజకీయాలు ముఖ్యమయ్యాయా? అని నిలదీశారు. ప్రగతి భవన్ నుంచి 30 నిమిషాల దూరంలో ఉన్న ఇబ్రహింపట్నం వెళ్లకుండా రాజకీయాల కోసం పాట్నాకు వెళ్లడాన్ని ఏవిధంగా సమర్థించుకుంటారని ప్రశ్నించారు. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకుందామని చూస్తే కుదరదన్నారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షల నష్టపరిహారం ఇవ్వడంతో పాటు వారి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. 30 మంది బాధిత మహిళల ఆరోగ్యానికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని, బాధిత మహిళలకు పూర్తిస్థాయిలో నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. పేదలు, గిరిజనులు ఎక్కువగా ఉండే ఇబ్రహింపట్నం 250 సూపర్ స్పెషాలటీ ఆసుపత్రి ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. బస్తీ దవాఖానా పేరుతో అనవసర ప్రచారం ఆపి ఎక్కువ మంది సివిల్ సర్జన్‌లను నియమించి ఉంటే ఇంతటి ఘోరం జరిగేది కాదన్నారు. ఇబ్రహింపట్నం ఆసుపత్రికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కూడా రాకపోవడం శోచనీయం అన్నారు. అనుకూల మీడియాలో వైద్య, ఆరోగ్యశాఖ గురించి అనవసర ప్రచారం చేయిస్తూ రాష్ట్ర పెద్దలు కనీసం బాద్యతగా వ్యవహా రించడం లేదన్నారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ మంత్రి రాజీనామా చేయాలన్నారు.

## టిఆర్‌ఎస్ ప్రభుత్వంపై బిజెపి కుట్రలు చేస్తోంది: పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు1:** టిఆర్‌ఎస్ ప్రభుత్వంపై బిజెపి కుట్రలు చేస్తోందని రైతుబంధు సమితి చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. దేశ వ్యాప్తంగా కుట్రలు చేసినట్లే టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు బిజెపి కుట్రలు చేస్తూ... రాష్ట్ర ప్రభుత్వాన్ని కుల్చాలని ప్రయత్నిస్తోందన్నారు. ఆధారాలు అవసరం వచ్చినప్పుడు బయట పెడతామన్నారు. ఎమ్మెల్సీలు రాజశ్వేర్‌రావు, జనార్ధన్‌రెడ్డిలతో కలిసి గురువారం సాయంత్ర టిఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ప్రజలే బిజెపికి తగిన బుద్ధి చెబుతారని, ఢిల్లీ తరహాలో రాష్ట్రంలో చిలిపి వేషాలు వేస్తే బిజెపిని అడ్డుకునే శక్తి సిఎం కెసిఆర్‌కు ఉందని చెప్పారు. ఇతర దేశాలకు, విదేశాల్లో పెట్టుబడిదారులకు కేంద్రం తొత్తుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సంపదను పంచడం మాత్రమే కాదు సంపదను పెంచడం కూడా సిఎం కెసిఆర్‌కు తెలుసునన్నారు.

# గురుకులంలో నిలకడగానే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి



పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

● గురుకులాన్ని తనిఖీ చేయాలని మంత్రి కెటిఆర్ ఆదేశం

● సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి: పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి

**కుల్కచర్ల, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులోని గిరిజన బాలుర గురుకులంలోని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, ఎవరు కూడా అపోహలు నమ్మవద్దని పరిగి శాసనసభ్యుడు కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణలో సిఎం కెసిఆర్ హాస్టల్లు, విద్యారంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. బుధవారం కొన్ని మీడియా చానళ్లల్లో గురుకుల పాఠశాలలో 539 మంది విద్యార్థుల్లో 120 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారని మీడియాలో వార్తలు రావడంపై మంత్రి కెటిఆర్ ట్విట్టర్ ద్వారా శాసనసభ్యుడిని పాఠశాల కళాశాలను తనిఖీ చేయాలని ఆదేశించాడంతో ఆయన గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. రెండు రోజులుగా పాఠశాలలో రెగ్యులర్‌గా జనరల్ చెకప్ కోసం ఆర్బిఎస్కె ఇబ్బంది పరీక్షలు నిర్వహించారన్నారు. కానీ హెల్త్ క్యాంపులో టైఫాయిడ్ జ్వరం, దగ్గు, జలుబు, చర్మ వ్యాధులతో బాధపడుతున్నారని ప్రసారం కావడం అబద్ధమని అన్నారు. ఇక్కడ అంత ప్రశాంతంగా ఉందని అంత మీడియా సృష్టి అని పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తెలి పారు. ఫేక్ న్యూస్ ప్రచురించిన మీడియాపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలకు మిషన్ భగీరథ నీరు సరఫరా జరుగుతుందని 5గురు విద్యార్థులకు మాత్రమే ఫీవర్ వైరల్‌తో ఉన్నారని వారికి వైద్యశిబిరం నిర్వహించి చికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు.

**కొనసాగుతున్న వైద్య శిబిరం**

విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారనే సమాచారంతో మండల వైద్యాధికారి మురళీకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షలను మండల తహసీల్దార్ రమేష్ దగ్గర ఉండి వైద్య పరీక్షలు చేయించి విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడంగా ఉందని కొంతమంది విద్యార్థులలో స్వల్పంగా జ్వరం లక్షణాలు ఉన్నట్లు తెలిపారు.

**సమస్యల పరిష్కారానికి ప్రత్యేకకృషి**

గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి అన్నారు. స్కావెంజర్లు లేక మరుగుదొడ్లు, సచాలయాలు మురికిగా ఉన్నా యని వీలైనంత త్వరగా వర్కర్లను నియమించి పాఠశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సత్య హరి శ్చంద్ర, జడ్పీటిసి రాందాస్‌నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజు, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, పాంబండ ఆలయ చైర్మన్ రాములు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు రాంలాల్, మండల ప్రజాప్రతినిధులు, టిఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్, గిరిజన సమాఖ్య నాయకుల ఆందోళన**

విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని సమాచారంతో గిరిజన సమాఖ్య నాయకులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. గురుకులంలో సమస్యలు తిష్ట వేస్తే ప్రిన్సిపాల్ పట్టించుకోవడం లేదని సమస్యల గురించి అడిగితే దురుసుగా ప్రవర్తిం చడంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతవారణం నెలకొంది. అనంతరం సమస్యలు పరిష్కరిం చడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారంటూ గురుకుల పాఠశాల ప్రారంభ గేటు దగ్గర కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే వస్తే అడ్డుకుంటామని ధర్న చేస్తున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిం చారు. అరెస్ట్ అయిన వారిలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల కృష్ణప్రసాద్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, అఖిల భారత గిరిజన సమాఖ్య వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు గోవింద్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, తదితరులు ఉన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ సం.08/2022-23, తేది: 30.08.2022

1) ఖమ్మం (R&B) డివిజన్‌లో "మన ఊరు- మన బడి/ మన బస్తీ-మన బడి కార్యాక్రమం" క్రింద ఇ-ప్రొక్యూర్‌మెంట్ క్రింద MPUPS బుద్దారం (మూడవ పిలుపు) మరియు ZPHS భైరవునిపల్లి (5వ పిలుపు) రెండు పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. 2) టెండరుదారులు టెండర్ షెడ్యూల్ 'ఇ' మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ 06.09.2022 తేదీన మ.3.00 గం. వరకు లేదా ముందు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వద్ద చూడవచ్చును. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేరు, చిరునామా: EE, (R&B) డివిజన్, ఖమ్మం. ఫోన్ నం.9440818085.

DIPR.No.1446-DP/CL/Advt/1/2022-23, తేది: 01.09.2022 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, ఖమ్మం



**STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED**

Regd. Office : 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Andhra Pradesh-500063
Email : stars.mpcsl@starsmcsl.in, Regd. No. MSCS/CR/940/2014

**NOTICE**

**The 9th Annual General Meeting of the members of Stars Multipurpose Co-operative Society Limited is scheduled to be held on 27th day of September, 2022 on Tuesday at 11:00 A.M. at its registered office at 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Andhra Pradesh-500063.**

**BUSINESS ITEMS ON AGENDA**

1. To confirm the minutes of last General Body Meeting.
2. To consider and adopt the audited financial statement of accounts for the Financial Year 2021-22.
3. To consider and approve the Auditor's Report and Annual Report for the Financial Year 2021-22.
4. To consider the creation of specific reserve and other funds.
5. To consider the disposal of net profit.
6. To approve the annual budget for the Financial Year 2023-24.
7. To approve the annual action plan for the Financial Year 2023-24.
8. To consider and approve the appointment/ re-appointment of Statutory Auditors for the Financial Year 2022-23.
9. To consider the list of employees who are relatives of members of the Board or of the Managing Director.
10. To consider and approve amendments in the bye-laws of the Society.
11. Any other item, if any, with the permission of Chairman.

By order of the Board

**Place :** Hyderabad
**Date :** 27th August, 2022

**For Stars Multipurpose Co-operative Society Limited**
Sd/-
Managing Director

**Note :**

1. In case the required quorum is not present within half an hour of the scheduled time, the meeting shall be adjourned to transact the aforesaid agenda items at 11:30 a.m. on the same day i.e. 27/09/2022 and that no quorum shall be necessary in the adjourned meeting.
2. Members are requested to strictly follow the guidelines issued by the Government of India, for Covid-19 pandemic.

# మెగా ఫ్యాన్స్‌కు థాంక్స్: వైష్ణవ్‌తేజ్



యంగ్ హీరో పంజా వైష్ణవ్‌తేజన హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పైబాపినీడు.బి సమర్పణలో గిరీశాయ దర్శకత్వంలో వస్తున్న చిత్రం రంగ రంగ వైభవంగా... ప్రముఖ సీనియర్ నిర్మాత బివిఎస్‌ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు.. కేతికశర్మ హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రం ఈనెల 2న విడుదల కాబోతోంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు..కార్యక్రమంలో సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్, వరుణ్‌తేజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వైష్ణవ్‌తేజ్ మాట్లాడుతూ, అమ్మకు, ఇక్కడకు వచ్చిన మెగా ఫ్యాన్స్‌కు అందరికీ థాంక్స్ అన్నారు. మా ఇద్దరు అన్నయ్యలకు థాంక్స్ అంటూ పేర్కొన్నారు.. మా దర్శకుడు గిరి గారికి ఎన్ని సార్లు ఛేంజస్ చెప్పినా కూడ చేశారన్నారు. మిమ్మల్ని బాగా ఇబ్బంది పెట్టాను సారీ అన్నారు. నటనలో నాకు ఎంతో సాయం చేశారు అని అన్నారు. గిరి డైరెక్షన్ టీం నాకు ఎంతో సాయంగా నిలిచిందన్నారు. ఉప్పెన తర్వాత డిఎస్పీగారు మళ్లీ ఈసినిమాకు సంగీతం అందించటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు గిరీశాయ, హీరోయిన్‌కేతిక శర్మ, తదితరులు మాట్లాడారు.

# 'ప్రాజెక్టు కే..' క్రేజీ హింట్



హీరో ప్రభాస్, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకొనే జంటగా నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం ప్రాజెక్టు కె.. ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ పాన్‌ఇండియా నుంచి పాన్ వరల్డ్‌మూవీగా తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రం విషయంలో నిర్మాత చూపుతున్న ఆసక్తి ఆశ్చర్యపరుస్తోందని అంటున్నారు. సినిమాకు సంబంధించి ఏ చిన్న విజువల్‌బయటకు రాకున్నా,, కచ్చితంగా ప్రపంచ స్థాయిలో ఈసినిమా ప్రభావం చూపు తుందని అంటున్నారు. ఒక సైన్స్‌ఫిక్షన్ కం ఫాంటసీ డ్రామాగా ప్లాన్ చేస్తున్నారు.. ఈసినిమాలో ఇండియ న్ హిస్టరీకి సంబంధించి కూడ కథ ఉంటుందని తెలిసింది. వినాయక చవితి సందర్భంగా చేసిన పోస్ట్‌లో ఒకపుడు భారతానికి సాయం చేసావు ..ఈసారి మా భారతానికి కూడ ఆశీర్వాదం కావాలని పోస్ట్ చేశారు..దీంతో సినిమా స్టోరీ లైన్‌పై అందరికీ ఓ హింట్ ఇచ్చినట్టు తెలుస్తోంది.. ఈ ప్రాజెక్టుకే లో..కే అంటే కర్ణ అని కూడ టాక్ విన్పిస్తోంది.. పూర్తి అధికారిక సమాచారం కోసం వెయిట్ చేయాల్సిందే మరి.

# 'మంచు' హీరోకు గాయాలు



మంచు కుటుంబం యంగ్ హీరో, 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు తాజాగా పలు చిత్రాల్లో నటిస్తున్నారు. ఈచిత్రాల్లో సూర్యతో చేస్తున్న సాలిడ్ ఎంటర్‌టైనర్ జిన్నా. ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. కాగా తాజాగా విష్ణు తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ సినిమా షూట్‌లో గాయపడినట్టు ఒక షాకింగ్ పిక్‌ను షేర్‌చేశారు. డాన్స్ సెషన్‌లో ఉన్నపుడు ఈ గాయం అయినట్టు తెలిపారు. అయితే దీన్ని కూడ ఎంజాయ్ చేస్తున్నట్టు తెలిపారు. రెండు వారాలు విశ్రాంతి తీసుకోనున్నారని తెలిసింది.

# యుఎస్‌లో మరో రేర్ ఫీట్



హీరో నిఖిల్ సిద్ధార్ద్ హీరోగా నటించిన తాజా చిత్రం కార్తికేయ2. ఈచిత్రంలో అనుపరమా పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రానికి చందు మొండేటి దర్శకత్వం వహించారు.. అడ్వెంచరస్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కి ప్రేక్షకుల ఆదరణ చూరగొంటోంది.. ఈచిత్రాన్ని హిందీ సహా తెలుగు రాష్ట్రాలతోపాటు యుఎస్‌లో కూడ మంచి స్పందన వస్తోంది.. ఇదిలా ఉంటే యుఎస్ బాక్సాఫీసు వద్ద మొదటి రెండు వారాల్లో కూడ అత్యధిక వసూళ్ల నమోదు చేసుకున్న సినిమా నిలిచింది. విడుదలై నాలుగోవారంలోకి వచ్చినా కూడ 90కి పైగా లొకేషన్స్‌లో కంటిన్యూ కావటం ఒక ఇండియన్ సినిమాగా మొదటిసారిగా, అలాగే హిందీలో అయితే మరిన్ని స్క్రీన్స్ దక్కుతుండటం విశేషం.. 1.5 మిలియన్ డాలర్ మార్క్ దిశగా ఈచిత్రం దూసుకుపోతోంది.. ఈ నేపథ్యంలో హీరో నిఖిల్ తన ఆనందం వ్యక్తం చేస్తూ ట్వీట్ పోస్ట్‌చేశారు.







# దూసుకొస్తుంది వీరమల్లు విజయరథం...

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా, సృజనాత్మక దర్శకుడు క్రిష్ జాగర్లమూడి రూపొంది స్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు'.. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సూర్యా ప్రొడక్షన్ బ్యానర్‌పై ఎఎం రత్నం సమర్పణలో నిర్మాత దయాకర్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. కాగా సెప్టెంబర్ 2వ తేదీ పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఈచిత్రం ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు.. ఈ ప్రచార చిత్రంలో స్వాగతిస్తుంది సమరపథం.. దూసుకొస్తుం ది.. వీరమల్లు విజయరథం.. అన్నట్టుగా కన్పిస్తున్నారు పవన్‌కల్యాణ్.. కాగా ఈనెల2వ తేదీ సాయంత్రం 5.45 గంటలకు పవర్ గ్లాన్స్ పేరుతో ఓ పవర్‌ఫుల్ వీడియోను విడుదల చేయనున్నట్టు ఇప్పటికే ప్రకటించటంతో అభిమానుల ఆనంద సంబరాలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి.. వారి ఆనందాన్ని మరింత ఉచ్ఛస్థితికి వెళ్లేలా .. ఆ వీడియో ఉండబో తోందని తెలుస్తోంది.. 17వ శతాబ్దం నాటి మొఘలాయిలు, కుతుబ్‌షాల శకం నేపథ్యంలో జరిగే కథతో , అత్యద్భుతమైన విజువల్ ఫీస్ట్‌గా ఈ హరిహరవీరమల్లు సినిమా రూపొందు తోంది.. ఇది ఒక లెజండరీ బందిపోటు వీరోచిత్ర గాథ... ఇది భారతీయ సినిమాలో ఇప్పటిదాకా చెప్పని కథ.. కచ్చితంగా ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక మరపురాని అనుభవాన్ని ఇస్తుంది.. ఏ విషయంలోనూ రాజీపడని ఉన్నతస్థాయి నిర్మాణ విలువలతో భారీ వ్యయంతో ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. త్వరలో నూతన షెడ్యూల్ ప్రారంభం అవుతుందని నిర్మాత ఎ.దయాకర్‌రావు తెలిపారు.. అంతర్జాతీయస్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా హరిహర వీరమల్లు చిత్ర రూపుదిద్దుకుంటోంది.. ఎంఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు..

# 'బుట్టబొమ్మ' రిలీజ్ డేట్



వరుస చిత్రాల నిర్మాణంలోనే కాకుండా, వైవిధ్యమైన చిత్రాల నిర్మాణ సంస్థగా బాలీవుడ్‌లో ప్రఖ్యాతిగాంచిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోన్ సినిమాస్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రం బుట్టబొమ్మ. అనిక సురేంద్రన్, అర్జున్ దాస్, సూర్య వశిష్ట నాయిక, నాయికలుగా నటిసున్నారు.. వినాయక చవివి సందర్భంగా టైటిల్ ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు.. నాగవంశీఎస్, సాయిసౌజన్య ఈచిత్రానికి నిర్మాతలు.. శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. విడుదలైన ప్రచార చిత్రంలో నాయిక అనిక సురేంద్రన్ బుట్ట బొమ్మగా ఎంతో అందంగా ఒదిగిపోయిన వైనం చూడముచ్చటగా ఉంది.. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమకథా చిత్రమన్నారు. సహజంగా ఉంటుందన్నారు. ప్రేమలోని పలు సున్నితమైన పార్శ్వాలను స్పృశిస్తూ చిత్ర కథ ఉంటుందన్నారు సెప్టెంబర్‌లో జరిగే షూటింగ్‌తో చిత్ర నిర్మాణం పూర్తవుతుందన్నారు. నవంబర్‌లో ఈచిత్రం విడుదల అవుతుందని, మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని తెలిపారు.

# 'నేచర్' నుంచి సాంగ్ రిలీజ్

ప్రకృతిని ఇష్టపడే కుర్రాడు ప్రేమలో పడితే ఎలా ఉంటుంది. ఆ ప్రేమ వల్ల తన ఎన్నికష్టాలు పడ్డాడు.. చివరకు ప్రేమించిన అమ్మాయిని ఎలా దక్కించుకున్నాడు.. అనేదే నేచర్. చిత్ర కథాంశం.. శ్రీ సప్తమ్ క్రియేటివ్ ప్రొడక్షన్స్ పతాకంపై కృష్ణ, ముస్కాన్ రాజేందర్ జంటగా అశ్విన్ కామరాజు కొప్పల దర్శకత్వంలో పి.యశోదమ్మ, టి.చేతన్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. వినాయకచవితి సందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ఈచిత్రం నుంచి నిన్నేచూడందే.. అనే లిరికల్




సాంగ్‌న విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ నటుడు ఆలీ, నటుడు కృష్ణుడు, దర్శకుల సంఘం అధ్యక్షుడు కాశీ విశ్వనాధ్, కమెడియన్ గౌతమ్ రాజు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఆలీ మాట్లాడుతూ టైటిల్ చాలా వెరైటీగా ఉందన్నారు.. హీరోహీరోయిన్లుగా సాంగ్‌లో చాలా బాగా నటించారని అభినందించారు.. యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ తెలిపారు. కథా రచయితలు సుధాకర్ తుపాలకు, రవి చల్ల, చిత్ర దర్శకుడు అశ్విన్ రాజు, సంగీత దర్శకుడు ఎంఎల్ రాజా, హీరో కృష్ణ, హీరోయిన్ ముస్కాన్‌రాజేందర్ మాట్లాడారు.

# వైజాగ్ నుంచి 'అల్లూరి' యాత్ర



హీరో శ్రీవిష్ణు నటిస్తునన పోలీసు ఆఫీసర్ ఫిక్ష్ బయోపిక్ అల్లూరి.. ప్రదీప్ వర్మ దర్శకత్వంలో లక్కీమీడియా బ్యానర్‌పై బెక్కెం వేణుగోపాల్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. బెక్కెం బబిత సమర్పిస్తున్నారు. ఇందులో శ్రీవిష్ణు నిజాయితీగల పోలీస్ అధికారి అల్లూరి సీతారామరాజుగా కన్పించనున్నారు.. సెప్టెంబర్ 23న ఈచిత్రం విడుదలకాబోతోంది.. కాగా ఈనెల 3న నుంచి అల్లూరి టీం యాత్ర ప్రారంభించనున్నట్టు నిర్మాత తెలిపారు. సంస్థ స్థాపించి 15ఏళ్లు అయ్యిందని, అందరి సహకారంతో విజయాలు సాధిస్తూ వస్తున్నామని తెలిపారు. ఫ్యామిలీ చిత్రాలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అల్లూరి చిత్రం షూటింగ్ పూర్తయిందని, సెప్టెంబర్ 23న విడుదల చేయనున్నట్టు తెలిపారు. అలాగే ఈనెల 3వ తేదీ నుంచి యూనిట్‌యాత్ర సాగుతుందన్నారు. తొలిరోజు వైజాగ్‌లో అల్లూరి సమాధి వద్దనుంచి యూనిట్ అంతా కలిసి యాత్రను ప్రారంభిస్తారని అన్నారు.. శ్రీవిష్ణు కెరీర్‌లో ఇది బెస్ట్‌మూవీ అవుతుందన్నారు.

# 'తమ్ముడు'కు 'అన్నయ్య' బర్త్‌డే విషెస్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఈనెల 2వ తేదీన తన పుట్టినరోజును జరుపుకోనున్నారు.. ఇదిలా ఉండగా ఇప్పటికే సోషల్‌మీడియా, ఆఫ్‌లైన్‌లో కూడ భారీఎత్తున హంగామా నడుస్తోంది. అంతేకాదు పవన్ నటించినపలు సినిమాలుకూడ రికార్డుస్థాయిలో షోలు కూడ ప్లాన్ చేస్తున్నారు. కాగా మెగాస్టార్ చిరంజీవి ఇపుడు తమ్ముడు పవన్‌కల్యాణ్‌కు ముందుగానే బర్త్‌డే విషెస్ తెలిపారు. తాజాగా ఆయన ఫస్ట్‌డే ఫస్ట్‌షో సినిమా ప్రీరిలీజ్ వేడుకకు కూడ హాజరయ్యారు. ఈసందర్భంగా పవన్‌కు బర్త్‌డేరోజునే ఈసినిమా రిలీజ్ అవుతుందని గుర్తుచేస్తూ పవన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. మెగాస్టార్ ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు చెప్పటం వైరల్ అయ్యింది.

# కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు థియేటర్లకు వస్తారు: చిరంజీవి

పూర్ణోదయ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వరరావు మనుమరాలు శ్రీజ నిర్మాతగా శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో నిర్మిస్తున్న కొత్త చిత్రం 'ఫస్ట్‌డే ఫస్ట్‌షో'.. యూత్‌ఫుల్ కామెడీ, ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రాబోతోంది..అనుదీప్ కెవి ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. శ్రీకాంత్‌రెడ్డి, సంచిత బషు జంటగా నటిస్తున్నారు.. ఏడిది శ్రీరామ్ సమర్పిస్తున్నారు. ఈచిత్రానికి వంశీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ పుట్టంశెట్టి ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు. ఈనెల 2న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సందర్భంగా తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.



కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఏడిద నాగేశ్వరరావు గారి ఆశీస్సులు మనందరిపై ఉంటాయన్నారు.. వారితో కుటుంబపరమైన అనుబంధం ఉందన్నారు. సినిమా అనేది గొప్ప పరిశ్రమ అన్నారు..ప్రతిభ ఉండి కష్టపడితే ప్రతిఒక్కరినీ అక్కున చేర్చుకునే పరిశ్రమ ఇది అన్నారు..పరిశ్రమలో ఉన్నందుకు నా జన్మసార్ధకమైందని భావిస్తానని అన్నారు. ఈ పరిశ్రమలో బాగమవ్వటం ఆ భగవంతుడు నాకు ఇచ్చిన వరం అన్నారు.. కష్టపడి పనిచేస్తూ ఒక దీక్ష పట్టుదల ఉంటే ప్రతి ఒక్కరూ ఇక్కడ సక్సెస్ అవుతారని అన్నారు.. కొత్తవారిని ప్రోత్సహించటానికి నేను ఎపుడూ ముందుటాను అన్నారు. కొత్తవారిని ప్రోత్సహించటం తనకు ఎనలేని ఎనర్జి ఇస్తుందన్నారు. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారని అన్నారు. మంచి కథలు, కంటెంట్‌పై దృష్టి పెట్టాల్సిన బాధ్యత దర్శకులపై ఉందనా్రను. కార్యక్రమంలో అనుదీప్, శ్రీకాంత్, సంచిత , శ్రీజ, ఏడిద శ్రీరామ్, రథన్, లక్ష్మీనారాయణ, వంశీధర్‌గౌడన, శ్రీకాంత్, ఆలీ పలువురు మాట్లాడారు.

# గ్రేట్‌గా ఫీల్ అవుతున్నా:



**కోవి దివ్య ఎంటర్‌టైన్‌మెంట్స్‌పతాకంపై యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, సంజన ఆనంద్, సిద్ధార్థ్ మీనన్, ఎస్వీకృష్ణారెడ్డి, బాబా బాస్కర్ సోను ఠాగూర్,భరత్ నటీనటులుగా శ్రీధర్ గాదె దర్శకత్వంలో రాబోతున్నచిత్రం నేను మీకు బాగా కావాల్సిన వాడిని.. కోడి దివ్య దీప్తి నిర్మిస్తున్నారు. ఈనెల 9న ఈచిత్రం విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా హీరోయిన్ సోను ఠాగూర్ మీడియాతో మాట్లాడింది. వివరాలు ఆమె మాటల్లోనే..**

చిన్నప్పటి నుంచి నాకు సినిమా అంటే ఎంతో ఇంట్రెస్ట్.. ఆ తర్వాత నేను మోడల్‌గా కెరీర్ ప్రారంభించా.. మోడలింగ్ చేస్తున్న సమయంలోనే జోరుగా హుషారుగా సిఇమాలో ఒక మంచి సాంగ్ చేసే అవకాశం వచ్చింది.. అందులో పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. మొదట మంచి బ్యానర్‌గానీ, లేక మంచి కాస్ట్‌గానీ, మంచి స్క్రిప్ట్ ఉండే సినిమాల్లో నటించాలనే కోరిక ఉండేది.. అనుకున్నట్టే ఎన్నో హిట్స్ ఇచ్చిన దర్శకుడు కోడి రామకృష్ణగారి బ్యానర్‌లో అందులో తన కూతురు కోడి దివ్య దీప్తి నిర్మాతగా చేస్తున్న సినిమాలో హీరో కిరణ్‌తో యాక్ట్ చేయాలి అనగానే చాలా సంతోషం వేసింది.. మోడల్‌గా ఎక్స్‌పీరియన్స్ ఉండటం వలన సినిమాలో నటించటం చాలా ఈజీగా అయింది.. ఇందులో డ్యాన్స్‌కు ఎక్కువ స్కోప్ ఉండటంతో ఈసినిమాలో లాయర్ పాప సాంగ్ చేశాను. ఈపాటకు మంచి స్పందన వచ్చింది.. ఈసినిమాలకు నాకు రన్‌టైమ్ తక్కువ ఉన్నా ఫుల్ ఫన్ ఉంటుంది. బాబా భాస్కర్‌తో నాకు సీన్స్ ఉన్నా తనతో వర్క్ చేయటం చాలా హ్యాపీగా ఉంది. తను ఆన్‌స్క్రీన్‌పై ఎలా ఉంటాడో. ఆఫ్ స్క్రీన్‌లో కూడ అలాగే ఉంటాడు.. చిత్ర దర్శకుడు శ్రీధర్‌గారు ఈసినిమా కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశారు..తనతో వర్క్‌చేయటం చాలా సంతోషంగా ఉంది.. నిర్మాతదిప్తిగారు మమ్మల్ని బాగా చూసుకున్నారు. కోస్టార్ కిరణ్ చాలా కూల్ పర్సన్ తనతో కలిసి డ్యాన్స్ చేయటం హ్యాపీగా ఉంది.. మెలొడీ బ్రహ్మ మణిశర్మగారి పాటలు ఈసినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.. ఈనెల 9న వస్తున్న ఈచిత్రాన్ని అందరూ ఆశీర్వదించి హిట్ చేయాలని కోరుకుంటున్నా.

# సైబర్ క్రైమ్ థ్రిల్లర్ 'ఓటిపి'



జెఆర్ పిక్చర్స్, మిధున ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపె నందిత శ్వేత, రామ్ జంటగా సూర్యతేజ్, డిజె టిల్లు ఫేం లడ్డు, సోనాక్షి వర్మ, సదన్ నటీనటులుగా రూపొందుతున్న చిత్రం ఓటిపి.. కల్యాణ్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఎన్.గురుప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. సైబర్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందనుంది.. ఈచిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోఘనంగా జరిగాయి.. స్టార్ కమెడియన్ ఆలీ ముఖ్యఅతిథిగా పాల్గొని స్క్రిప్టును అందించారు. ఇండియన్‌ఐడిల్ విన్నర్ శ్రీరామచంద్ర చిత్ర హీరోహీరోయిన్లపై తొలి సన్నివేశానికి క్లాప్‌న ఇచ్చారు.. చిత్ర నిర్మాత కూతురు బేబీ జీవాన్సీ రెడ్డి కెమెరా స్విచ్చాన్‌చేశారు..

# 'ఆకాశ వీధుల్లో' ప్రీరిలీజ్ వేడుక



గౌతమ్‌కృష్ణ, పూజిత పొన్నాడ జంటగా జికె ఫిలిం ఫ్యాక్టరీ మనోజ్ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్లపై గౌతమ్‌కృష్ణను దర్శకుడిగా తెరకెక్కిన చిత్రం ఆకాశ వీధుల్లో.. మనోజ్ డి.జె, డాక్టర్ మణికంఠ చిత్రాన్ని నిర్మించారు.. సెప్టెంబర్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు.. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, నిర్మాత సతీష్, గోపి ఆచంట, రామసత్యనారాయణ , ప్రసన్నకుమార్, దామోదర్ ప్రసాద్, దర్శకుడు నరేంద్రనాధ్ తదితరులు పాల్గొన్నారు.. గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ, పక్కా యూత్‌ఫుల్ డ్రామా మూవీ అన్నారు. కేవలం యువత కోసం తీసిన సినిమా అన్నారు యూత్ ఈచిత్రానికి కనెక్ట్ అవుతుందన్నారు.ఈసినిమాపై చాలా నమ్మకం ఉందన్నారు. నిజజీవితం నుంచి పుట్టిన కథ అన్నారు.. లైఫ్‌లో కోల్పోయిన ఆనందాన్ని ఈసినిమా కచ్చితంగా మీకు తిరిగి ఇస్తుందని నమ్ముతున్నానని అన్నారు..

# పట్టుచీరపై మరకా?



పట్టుచీరలు కట్టుకున్నప్పుడు హుందాగా ఉన్నా.. వీటి జాగ్రత్త విషయంలో తెలియని భయం, పూజలోనో, వంట చేసేప్పుడు నూనె పడటం, కూర, టీ, కాఫీ మరకలు.. ఎంత జాగ్రత్తగా ఉన్నా పలకరిస్తుంటాయి. తొందరపడి ఏదైనా చేస్తే చీరే పాడవ్వొచ్చు. అలా కాకుండా ఉండాలంటే.

- పట్టుచీరల్ని నీటిలో నానబెట్టడం, వాషింగ్ మెషిన్‌లో ఉతకడం వంటివి వద్దు. డ్రైక్లీనింగ్‌కే ఇవ్వాలి. నూనె మరకలేమైనా పడితే డిటర్జెంట్‌తో ఉతికేయొద్దు. ముందు దనిపై కాస్త పౌడర్ చల్లండి. పౌడర్ నూనెను పీల్చుకున్నాక చల్లటి నీటిలో ముంచిన దూదితో రుద్దితే సరిపోతుంది. అయినా మరక ఇంకా కనిపిస్తోంటే.. అర మగ్గు నీటిలో పిల్లల షాంపూ కలిపి ఆ నీటిలో ముంచిన వస్త్రం లేదా దూదితో రుద్ది చూడండి.
- కూర లాంటి మరకలు పడి ఎండిపోతే ఓ పట్టాన వదలవు. ముందు చల్లటి నీటిలో ముంచి పిండిన స్పాంజితో నెమ్మదిగా అద్దండి. మరక ఆనవాళ్లు చనిపిస్తోంటే సమపాళ్లలో నీరు, వెనిగర్ తీసుకోండి. దానిలో ముంచిన దూదితో అద్దండి కానీ దీంతో కొన్ని చీరలు రంగుపోయే ప్రమాదముంది. అందుకే కట్టు చెంగు దగ్గర కొద్ది అద్ది 5-10 నిమిషాలు వేచి చూడండి. సమస్య లేదన్నాకే ప్రయత్నించండి.
- కొన్ని మొండి మరకలకు వెనిగర్ మిశ్రమం సరిపోదు. అలాంటప్పుడు గ్లాసు నీళ్లలో స్పూను డిష్ వాషింగ్ సొల్యూషన్‌ను కలిపి దాంతో రుద్ది చూడొచ్చు.
- చీర విప్పేయగానే కుర్చీలో కుప్పగా పడేయొద్దు. జరీదెబ్బతింటుంది. మెటల్ కాకుండా తాడు లాంటి దానిపై ఆరేయండి. కట్టిన ప్రతిసారీ డ్రైక్లీనింగ్‌కి ఇవ్వొద్దు. మూడు, నాలుగుసార్లు కట్టాకే ఇవ్వడం మేలు.

నేరుగా ఎండ పడే ఓటా పట్టుచీరల్ని ఆరేయొద్దు. రంగును కోల్పోయే ప్రమాదవం ఉంది. అందుకే నీడలోనే అరబెట్టాలి. ఆపై రోలింగ్‌కి ఇచ్చి పేపర్‌లేదా వస్త్రంలో ఉంచి భద్రపరిస్తే సరిపోతుంది. నేరుగా ఇస్త్రీ చేయడమూ మంచిది కాదు. చీరమీద ఏదైనా వస్త్రం వేసి, దాని మీద రుద్దాలి. ❑

# స్వయంకృషితో విదేశాలకూ సేవలు

**సంప్రదాయ నృత్యాన్ని పిల్లలకు నేర్పుతూ, భర్త సంపాదనకు తనూ కాస్త జోడిస్తున్నాననుకునే సగటు గృహిణి జయలక్ష్మి. కానీ ఇంటి ఆర్థిక పరిస్థితులు దిగజారినప్పుడు చక్కదిద్దడానికి ధైర్యంగా తనే రంగంలోకి దిగింది. వ్యాపారవేత్తగా మారింది. యూపిఎస్, బ్యాటరీలు, స్టెబిలైజర్లు, డిజిల్ జనరేటర్లు పంపిణీ చేస్తూ ఎన్నో బహుళ జాతి సంస్థలకు డీలర్‌గా ఎదిగింది. పాతికేళ్లలో దేశవ్యాప్తంగా 6 వేల మంది ఖాతాదారులకు సేవలందించే స్థాయికి సంస్థను చేర్చిన జయలక్ష్మి ప్రస్థానాన్ని తెలుసుకుందాం..**



శాస్త్రీయ నృత్యంలో చిన్నప్పటి నుంచి శిక్షణ తీసుకున్న జయలక్ష్మి దాన్నే పిల్లలకు నేర్పుతూ ఉండేది. అదో ఆదాయ మార్గం కూడా తనకు. వీళ్లది బెంగళూరు. భర్త వెంకట నారాయణన్ ఓ గ్రానైటు సంస్థలో ఉద్యోగి. ఐఐటిలో చదవాలన్న తన కల ఎలాగూ తీరలేదు. కనీసం పిల్లలనైనా బాగా చదివించాలని అనుకునేది తను. ఇంటి అవసరాలతోపాటు ఇద్దరమ్మాయిల చదువులకు, ఇతరత్రా ఖర్చులు పెరగడం సంసారాన్ని ఆర్థిక ఇబ్బందులోకి నెట్టింది. తమిళనాడులోని సొంతూరు వెళ్లిపోదామన్నాడు భర్త. ఉన్న చోటే ఏదైనా సాధించాలి అనుకుందామె. ఇక తనే రంగంలోకి దిగాలనుకుంది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్‌లో ఇంజినీరింగ్ చదివింది ఆవిడ. అంతకు ముందు ఉద్యోగానికి కానీ వ్యాపారానికి కానీ కుటుంబ సభ్యులు అంగీకరించలేదు. కానీ పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతున్న సమయంలో ఇక ఆ అభ్యంతరాలేవీ లెక్కపెట్ట దలచుకోలేదు ఆవిడ. తను చదివిన ఎలక్ట్రికల్ రంగాన్నే ఎంచుకుంది. వ్యాపారంలో ఓనమాలు తెలియకపోయినా, మొండి ధైర్యంతో 1997లో 'యూనిర్స్ పవర్ సిస్టమ్స్' ప్రారంభించింది. యూపిఎస్ బ్యాటరీలు పంపిణీతో మొదలుపెట్టింది. ప్రయత్నిస్తే తప్పేముంది అనుకుంటూ.. భారీ సంస్థల డీలర్‌షిప్‌ల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది.

**ధైర్యంగానే....** మా సంస్థ సేవల గురించి పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు ధైర్యంగా ఫోన్ చేసే దాన్ని అని గుర్తు చేసుకుంటారు జయలక్ష్మి. 'కేబుల్స్, వైర్లు ఇన్‌స్టాల్ చేస్తామని, బ్యాటరీలు అందిస్తామని అడిగే దాన్ని. వాళ్లు ఓకె అంటే నేను కూడా వెళ్లేదాన్ని. పని అయ్యాక మా సేవలు నచ్చితే వారి అభిప్రాయాన్ని రాసి ఇవ్వమనే దాన్ని. వాటిని మరో సంస్థకు వెళ్లినప్పుడు చూపించే దాన్ని. అలా మా సంస్థపై నమ్మకాన్ని పెంపొందించుకుని, మరిన్ని ఆర్డర్లు సంపాదించడానికి ఆ ప్రశంసా పత్రాలు పనికొచ్చేవి. నాకు రతన్ టాటా అంటే చాలా ఇష్టం. చాలా పెద్దది అని తెలిసి కూడా టాటా గ్రూపు సంస్థ 'వెర్టివ్'కు వెళ్లా. అక్కడ చాలా ప్రశ్నలెదుర్కొన్నా. మీకు పెద్దగా వ్యాపార అనుభవం లేదు. దేన్ని చూసి అవకాశాన్నివ్వాలని ప్రశ్నించారు. నా దగ్గర ఉన్నది ఆత్మవిశ్వాసం. వేరే సంస్థలిచ్చిన ప్రశంసాపత్రాలు మాత్రమే. వాటినే చూపించి మాకు ఒక్క అవకాశం ఇమ్మన్నా. ఆ సంస్థ అంగీకరించదనే అనుకున్నా. ఊహించని విధంగా మమ్మల్ని డీలర్‌గా ఆ సంస్థ ఎంచుకుంది. అదే ఏడాది ఎల్జీ నుంచి కూడా ఆర్డర్లు అందుకోగలిగాం. అలా ఒక్కొక్క సంస్థకు వెళ్లి వాళ్లకు పవర్ సొల్యూషన్స్ సేవలను అందించడానికి ఆర్డర్ల కోసం ప్రయత్నించే దాన్ని. బ్యాటరీలతో ప్రారంభమైన మా సేవలు ఆన్‌లైన్ యూపిఎస్, స్టెబిలైజర్లు, హోం ఇన్‌వెర్టర్లు, డిజిల్ జనరేటర్లు, సర్వర్ ర్యాక్స్, డేటా సెంటర్ ప్రాజెక్ట్స్, ఎయిర్ కండిషనింగ్ సిస్టమ్స్ వరకు విస్తరించుకోగలిగాం. ఎలక్ట్రానిక్ సంస్థల నుంచి మొదలై, ఆసుపత్రులు, హోటళ్లు, కార్పొరేట్ సంస్థలు, అపార్టుమెంట్స్ వరకు సేవలు అందించే స్థాయికెదిగాం. ఇప్పుడు కమ్మిన్స్, కిర్లోస్కర్, అమరాన్, ల్యూమినరస్ ప్రాడక్ట్స్ వంటి బహుళ జాతి సంస్థలకూ డీలర్‌గా ఉన్నాం. టాటా గ్రూపులోని అంతర్జాతీయ సంస్థ వెర్టివ్‌తో బిజినెస్ పార్టనర్‌గా దేశంలో మేం మాత్రమే ఉన్నాం బీఎస్ఎన్ఎల్, ప్రభుత్వ ఆసుపత్రులు, పలు ప్రభుత్వ విభాగాలకూ డీలర్‌గా ఉన్నాం' అని చెప్పుకొచ్చిందామె.

**ప్రపంచవ్యాప్తంగా..** ప్రస్తుతం 'యూనివర్స్' పేరుతో వైఫై రౌటర్లకు యూపిఎస్‌ను విడుదల చేయడానికి 'యూనివర్స్ పవర్ సిస్టమ్స్'గా సిద్ధంగా ఉంది. ఈ తరహా యూపిఎస్ అందిస్తున్న తొలి సంస్థగా ఇది పేటెంట్ తీసుకుంది. దీన్ని అమర్చుకుంటే విద్యుత్‌కు అంతరాయం కలిగినా దీని బ్యాక్‌అప్‌తో మరో మూడు గంటలు వైఫై పనిచేస్తుంది. అలాగే ఒక బటన్‌తోనే ఇంట్లో నీళ్ల లేదా కరెంట్ వినియోగాన్ని తెలిపే ఐఓటి పరికరాన్ని జయలక్ష్మి రూపొందించింది. త్వరలోనే ఇదీ మార్కెట్‌లోకి రానుంది. 'సంస్థ అభివృద్ధిలో ఎన్నో అడ్డంకులు, ఛాలెంజ్‌లను ఎదుర్కొన్నాం. వాటినే అవకాశాలుగా మలచుకుని పెద్దస్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నాం' అనే జయలక్ష్మి ఎంత పని ఒత్తిడిలో ఉన్నా నృత్యాన్ని వదల్లేదు. ఎన్నో నృత్య కార్యక్రమాలకు కొరియోగ్రఫీ చేయడమే కాదు. 'యూనివర్స్ ఆర్ట్ ఫౌండేషన్' పేరుతో కళాకారులకు చేయూతనూ అందిస్తోంది. 'యూనివర్స్ పవర్ సిస్టమ్స్'ను విదేశాలకు విస్తరించడమే లక్ష్యమంటున్న 62 ఏళ్ల జయలక్ష్మి తనలాంటి మరెందరికో స్ఫూర్తిదాయకం. ❑

# ఆరోగ్యానికి నేతి కాఫీ




**బ్లాక్, చాక్లెట్, కోల్డ్.. అంటూ బోలెడు కాఫీలు తాగుంటారు. మరి.. ఘీ కాఫీ? కాఫీలో నెయ్యేంటీ అని ఆశ్చర్యపోకండి. ఆరోగ్యానికి ఇది చాలా మంచిది అంటున్నారు నిపుణులు.**

- అమ్మాయిలు, మహిళల్లో హార్మోనుల్లో అసమతౌల్యత పెద్ద సమస్య. ఘీ కాఫీ ఆ సమస్యను అదుపులోకి తేవడంలో సాయపడుతుంది అంటున్నారు నిపుణులు. ఆరోగ్యం బాగుండాలి, బరువు తగ్గాలి అనుకునే వారికి ఘీ కాఫీ ఉత్తమ ఎంపిక. కప్పు కాఫీలో టేబుల్ స్పూను నెయ్యి కలిపి పరగడుపునే తీసుకోమంటున్నారు. దీనివల్ల తర్వాత ఏం తీసుకున్నా శరీరంలో ఇన్సులిన్ శాతం పెరగకుండా చూసుకుంటుందట. మధు మేహం, మెటబాలిజం సమస్యలున్న వారు దీనిని ప్రయత్నించవచ్చు. కెఫిన్‌తో కొందరిలో ఆందోళన లాంటివి పెరుగుతాయట. అలాంటి వాటిని నెయ్యి తగ్గిస్తుంది.
- . నెయ్యి ఆహారాన్ని తేలిగ్గా జీర్ణం చేయడమే కాదు. త్వరగా శక్తి నిస్తుంది. దీన్నో కొవ్వు పదార్థంగా చూస్తాం కానీ.. జీర్ణక్రియను మెరుగుపరుస్తూ శరీరంలో పేరుకున్న కొవ్వును తగ్గిస్తుంది. అలా బరువును అదుపు చేయడంలోనూ సాయపడుతుంది. పాలు, నెయ్యి పడని వారు మాత్రం డైటీషియన్ సలహా తీసుకోడం మంచిది.
- మెటబాలిజం మెరుగు పడాలంటే ఉదయాలను కొవ్వు, ప్రొటీన్లతో కూడిన ఆహారంతో మొదలు పెట్టాలటారు. అలాంటివారూ ఘీ కాఫీని పరగడుపున ఎంచుకోవచ్చుట. వ్యాయామానికి ముందు దీన్ని తీసుకుంఏట శరీరానికి ఇంధనంగా పనిచేస్తుంది. అయితే రోజులో రెండుసార్లకు మించి మాత్రం ఈ కాఫీ వద్దు. ముఖ్యంగా సాయంత్రం 5 తర్వాత దీన్ని తీసుకోవద్దు. నిద్రలేమికి కారణమవుతుంది. ❑

# అనుమానం ఏర్పడితే..

**దంపతుల మధ్య అనుమానం ఏర్పడితే ఆ బంధం ఎంతోకాలం నిలవదు. ఆత్మన్యూనత చోటు చేసుకున్నప్పుడు ఎదుటి వారిపై అనుమానం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో చెబుతున్నారిలా..**



అన్యోన్యంగా సాగే దాంపత్యాన్ని కూడా బీటలువార్చే శక్తి అనుమానానికి ఉంది. ఏ ఆధారమూ లేకుండా ప్రతీ క్షణం అనుమానించే భాగస్వామితో సంతోషంగా కలిసి జీవించలేరు. అనుమానం ఇరువురి మధ్య దూరాన్ని పెంచి, సాగుతుంది. సమస్య వచ్చినప్పుడు దంపతుల్దిరూ కూర్చొని మాట్లాడుకోవాలి. అవతలి వారితో ఏర్పడుతున్న సమస్యను ధైర్యంగా వారెదుటే చెప్పగలగాలి. అందులో ఎంత నిజం ఉందోఅడిగి తెలుసుకోవాలి. అనుమానానికి గురైన వారు తమపై ఏర్పడిన అభిప్రాయం తప్పు అయితే, దాన్ని వివరంగా చెప్పడానికి ప్రయత్నించాలి.


**మూడోవ్యక్తికి..** ఇతరులను అనుమానించేముందు దానికి కారణాలను ఆలోచించాలి. ఎవరో ఏదో చెబితే అనుమానిస్తున్నామా అనేది గుర్తించాలి. అలాగైతే మూడో వ్యక్తికి మాట్లాడే అవకాశం దంపతులివ్వకూడదు. నిజమేంటో తెలుసుకోకుండా తీవ్ర పదజాలంతో అవతలి వ్యక్తిని బాధ పెట్టకూడదు. ఇది భార్యాభర్తల బంధాన్ని విచ్ఛిన్నం చేస్తుంది. ఏ సమస్య అయినా కలిసి చర్చించుకుంటే చాలు. పరిష్కారం దొరుకుతుంది.

**ఆత్మవిశ్వాసం..** అనుమానానికి గురైనవారు లేదా అనుమానించేవారు.. ఇద్దరూ తమ ఆత్మ విశ్వాసాన్ని పంపొందించుకోవడానికి ప్రయత్నించాలి. అపార్థం చోటు చేసుకున్నప్పుడు ఇరువురి మానసికారోగ్యాన్ని ప్రభావితం చేసి, మనసు, మెదడు సరైనరీతిలో ఆలోచించే గుణాన్ని కోల్పోయేలా చేస్తుంది. అటువంటి సమయంలో తీసుకునే నిర్ణయాలు సరైనవి కావు. అనుమానం పెను భూతమని గ్రహించి, దానికి దూరంగా ఉండటానికి కృషి చేయాలి. మనసు నిడా ఎదుటివారిపై అనుమానాన్ని నింపుకోకుండా, అవతలివారు చెప్పేది పూర్తిగా విని దాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉండాలి. లేదంటే మనసు సానుకూల ఆలోచనలతో నిండిపోయే ప్రమాదం ఉంది. ❑



# ఉండ్రాళ్లు మేకర్

బొజ్జ గణపయ్యకి ఇష్టమైన ఉండ్రాళ్లని రుచిగానే కాదు.. అందంగా కూడా తయారు చేయాల నుకుంటున్నారా? అయితే ఈ మోదక్ మేకర్లు మీ దగ్గరుంటే మీ పని సులవుతుంది. మేకర్ వెలుపలి భాగంలో కాసత్త నూనె రాసి.. సిద్ధం చేసుకున్న ఉండ్రాళ్ల పిండిని మేకర్‌లో ఒత్తితే చాలు.. ముచ్చటైన ఉండ్రాళ్లు సిద్ధం.





## చెలి చిట్కా

బాదంలో విటమిన్-ఇ, మాంసకృతులు సమృద్ధిగా ఉంటాయి. ఇతర పోషకాలు కూడా ఎక్కువే. బరువు తగ్గాలను కు నేవారు రోజుకు నాలుగైదు బాదం నానబెట్టి పొట్టు తీసి తినాలి. ఇవి నాలుగు తిన్నా. పొట్ట నిండిన భావన కలుగుతుంది. శక్తి కూడా అందుతుంది. ❑

# అరటి పూరీ

**కావలసినవి :** అరటిపండ్లు : రెండు, పంచదార: 4 టేబుల్‌స్పూన్లు, జీలకర్రపొడి: అరటీస్పూను, గోధుమపిండి : ఒకటిన్నర కప్పులు, పెరుగు : టేబుల్‌స్పూను, బేకింగ్‌సోడా : పావుటీస్పూను, ఉప్పు : చిటికెడు, నెయ్యి : టేబుల్‌స్పూను, నూనె : వేయించడానికి సరిపడా

**తయారుచేసే విధానం :** ఓ గిన్నెలో అరటిపండ్ల గుజ్జు వేయాలి. అందులోనే పంచదార, జీలకర్రపొడి, ఉప్పువేసి కలపాలి. ఇప్పుడు దీన్ని ఓ గరిటెతో మెత్తగా అయ్యేలా కలపాలి. అందులోనే గోధుమపిండి, పెరుగు, నెయ్యి బేకింగ్‌సోడా వేసి కలపాలి. పిండిముద్ద మరి గట్టిగా ఉంటే మరికాస్త పెరుగువేసి కలపాలి. చేతులకి కాస్త నెయ్యి రాసుకుని పిండిని మెత్తగా కలిపి మూతపెట్టి సుమారు ఎనిమిది గంటలపాటు నాననివ్వాలి. ఇందులో నీళ్లు అసలు పోయకూడదు.




- తరువాత ముద్దను చిన్న ఉండల్లా చేసి మందపాటి పూర్లీల్లా చేసి కాగిన నూనెలో వేయించి తీయాలి. వేడిగానేకాదు, చల్లారినా కూడా బాగుంటాయివి. ❑

# మనసు పెట్టి ఆలోచనలు..

**ఇంటి పనులు, ఆఫీసు పనులు.. ఇవి చాలవన్నట్టుగా బుర్రనిండుగాఏవో ఆలోచనలు. దీంతో మనసు పెట్టి ఏ పనీ చేయలేని పరిస్థితి. దీన్నుంచి తప్పించుకోవడానికి కొన్ని దారులున్నాయట అవేంటో చూద్దాం..**

- చామంతి, లావెండర్, రోజ్‌మేరి.. లాంటి టీలను ఆదరాబాదరాగా కాకుండా మీకు బాగా ఇష్టమైన ఓ మంచి కప్పులో తాగుతూ అస్వాదించి చూడండి. ఓ పదినిమిషాలు కళ్ల మూసుకుని ధ్యానం చేసిన ఫలితం ఉంటుందట. దాంతో అంతవరకూ చికాకు పెట్టిన ఆలోచనలు ఒక్కొక్కటిగా తప్పుకొని మనసుని తేలిక పరుస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి.
- కొన్నిసార్లు ఏదో పనిలో ఉండి స్నేహితురాలి ఫోన్ తీయకపోవచ్చు. లేదా ఎవరైనా అప్పగించిన పనిని పూర్తిచేయలేకపోవచ్చు. ఇక అక్కడనుంచి 'నా గురించి వాళ్లు ఏమనుకుంటారో' అని వాళ్ల కంటే మనమే ఎక్కువగా ఊహించుకుని అపరాధ భావనతో బుర్రంతా పాడు చేసుకుంటాం. బదులుగా ఫోన్ చేసి మీ పరిస్థితి చెప్పేస్తే సరిపోతుంది. ఆ భారం మనసులోంచి తొలగిపోతుంది. కానీ అతలివారికి మీ ఒక్కరి గురించి మాత్రమే ఆలోచించేంత తీరిక ఉంటుందని అనుకోవద్దు.



**ఒక కాగితంలో..** గతంలో మీరు విజయవంతంగా పరిష్కరించుకున్న ఒక పనిని రాసి పెట్టండి. దాని కింద ఇప్పుడు మీరు పరిష్కరించలేక సతమతమవుతున్న సమస్యను గురించి రాయండి. అప్పటికప్పుడు కాకపోయినా ఈ జఠిలమైన సమస్యకు పరిష్కారం సాధించుకోవడానికి కావాల్సిన ఆత్మవిశ్వాసం మీలో పెరుగుతుంది.

- ఆలోచనలతో నిండిన మనసు యథాస్థానానికి రావాలంటే నడకకు మించిన పరిష్కారం లేదంటారు నిపుణులు. నచ్చిన పాడ్‌కాస్టో, పాటలో వింటూ నాలుగు అడుగులు వేయండి. మనసు, మెదడు రెండూ తేలిక పడతాయి.
- సోషల్ మీడియా వార్తలు కూడా మన అకారణ కోపానికీ, చికాకుకి కారణాలే. అందుకే వీలైనంత వరకూ వాటికి దూరంగా ఉన్నప్పుడు కూడా చికాకులు తగ్గుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ❑

# శుభాలందించే వినాయకుడు

**విఘ్నేశ్వరుడు అంటే** విఘ్నాలకు నాయకుడు. విఘ్నగణాలను ఆయన తన ఆధీనంలో వుంచుకొని భక్తుల ఆవిఘ్నాలను తొలగించి శుభాలను ప్రసాదిస్తూ ఉంటాడు. త్రిమూర్తుల తరువాత విశేషంగా పూజా లందుకునే దైవం వినాయకుడు. ఏ కార్యక్రమమైనా, ఏ పూజా అయినా నిర్విఘ్నంగా పూర్తి కావడానికి విఘ్నేశ్వర పూజాతోనే ఆరంభమవుతుంది. ప్రతి శుభకార్యంలో తొలిసారిగా ఆరాధింపబడే దైవమైన వినాయకుడు భాద్రపద శుక్ల పక్షంలోని నాలుగో రోజున చతుర్థినాడు జన్మించినట్లు పురాణాలు చెబుతునడంతో ఆరోజును వినాయక చవితిగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. గణపతి వాహనం మూషికం. ఈ వాహనానికి ఒక ప్రత్యేకత ఉంది. మన ఇళ్లలో వున్న పదార్థాలను ముషికం ఎలా కాజేస్తుందో, అలాగే విఘ్నేశ్వరుడి వాహనమైన ఎలుక జీవుల హృదయంలో వున్న అజ్ఞానాన్ని అపహరిస్తుంది కాబట్టి ముషికాన్ని ఆయన తన వాహనంగా చేసుకున్నటు పురాణాలు చెబుతున్నాయి. గణపతికి సర్వాంతర్యామి అయిన శివుడి మూషికరూపం ధరించాడని చెబుతారు. వినాయకుడుకి గజవదనం, చాటల్లాంటి చెవులు, చిన్న కళ్ళు కల్గిన ఆయన సర్పాలను ఆభరణాలుగా కల్గి ఉంటాడు. గణనాథుని చిరు నేత్రాలు సూక్ష్మబుద్ధికి సూచకంగా చెప్పారు. ఏదిక్కు నుండి పిలిచినా వారి మొరవిని ఆదుకునే వినాయకుడిని పూజిస్తే సర్వవిఘ్నాలు తొలగి సకల విద్యలు, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. దేవతలలో అగ్రగణ్యుడైన గణపతిని అర్చించి నట్లయితే, వారికి ఆస్వామి అనుగ్రహం లభించి ఆత్మజ్ఞానం సిద్ధిస్తుందంటారు. ఇక వినాయక చవితినాడు ప్రతి వీధిలోనూ వినాయక విగ్రహాలను ప్రతిష్టించి, తొమ్మిది రోజులు పాటు పూజించి ఆ తరువాత నిమజ్జన చేస్తారు. ఈ నిమజ్జనానికి ఒక కారణం ఉంది. యంత్ర ప్రతిష్ట జరగనందున తాత్కాలికంగా ప్రతిష్ఠించిన విగ్రహాల రూపురేఖల్లో మార్పులు వచ్చి దోషం ఏర్పడుతుంది. కాబట్టి నిమజ్జన చేయాలని శాస్త్రం చెబుతోంది. అప్పటివరకు తొమ్మిదిరోజులపాటు ఎంతో వైభంగా పూజలందుకున్న వినాయక విగ్రహాలు నీటిలో వదలగానే రూపురేఖలు కోల్పోయి నీటిలో కలిసిపోతాయి.

**- కాయల నాగేంద్ర.**

ఆధ్యాత్మికం



# హాంకాంగ్‌పై గెలుపుతో సూపర్‌ఫోర్‌లోకి భారత్

## 40 పరుగుల తేడాతో హాంకాంగ్ జట్టు ఓటమి

## మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్ యాదవ్

**దుబాయి:** ఆసియాకప్ 2022 సూపర్‌ఫోర్‌లోకి భారత్ ఎంట్రీ ఇచ్చింది. హాంకాంగ్‌తో దుబాయ్‌వేదికగా ముందు రోజు రాత్రిజరిగిన మ్యాచ్‌లో 40 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్ జట్టు గ్రూప్‌ఎలో టాప్‌లో నిలిచింది. తద్వారా సూపర్‌ఫోర్‌లోకి ప్రవేశించింది. ఈ గ్రూప్‌లోనే ఉన్న పాకిస్థాన్, హాంకాంగ్ టీమ్స్ ఇక మిగిలిన ఒక్క సూపర్‌ఫోర్ బెర్త్‌కోసంశుక్రవారం పోటీపడుతున్నాయి. గ్రూప్‌బినుంచి ఆఫ్ఘనిస్తాన్ ఇప్పటికే సూపర్‌ఫోర్‌లో అడుగుపెట్టగా ఆ గ్రూప్‌లో మిగిలిన ఒక బెర్త్‌కోసం శ్రీలంక, బంగ్లాదేశ్‌లు గురువారం ఢీకొడుతున్నాయి. ఈమ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ 68 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 26 బంతుల్లో ఆరుఫోర్లు, ఆరుసిక్స్‌లు సాధించాడు. విరాట్‌కోహ్లీ 59 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 44 బంతుల్లో ఒకఫోర్, మూడుసిక్స్‌లు కూడా సాధించి మెరుపు అర్ధసెంచరీలు సాధించారు. దీనితో సూర్యకుమార్‌యాదవ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. తొలుత టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన టీమిండియా రెండు వికెట్ల నష్టానికి 192 పరుగులు భారీ స్కోరుచేసింది. కోహ్లీ, సూర్య జోడి మూడో వికెట్‌కి అజేయంగా 42 బంతుల్లోనే 98 పసరుగులు భాగస్వామ్యం చేసారు. చివరి ఓవర్‌వేసిన హాంకాంగ్ బౌలర్ హరూన్ బౌలింగ్‌లో సూర్యకుమార్‌యాదవ్ వరుసగా ఆరు, ఆరు, ఆరు, జీరో, ఆరు రెండు బాది 26 పరుగులు సాధించాడు. 193 పరుగుల లక్ష్యఛేదనలో హాంకాంగ్ ఓపెనర్లు నిజాఖత్‌ఖాన్ పది, యాసిమ్ తొమ్మిది, తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. మూడో నెంబరులో వచ్చిన బాబర్ హయత్ 41పరుగులుచేసాడు.
రవీంద్రజడేజా ఔట్‌చేయడంతో హాంకాంగ్ ఒత్తిడికి లోనయింది. కాసేపు క్రీజులో నిలిచినకించిత్షఆ 30 పరుగులు, జీషన్ 26 పరుగులతో నిలిచారు. స్కాట్ నాటౌట్‌గా ఎనిమిది బంతుల్లో రెండుఫోర్లు, ఒక సిక్స్ సాధించాడు. జట్టుస్కోరును అనూహ్యంగా 150 దాటించారు. చివరకు హాంకాంగ్ టీమ్ 152,/5కేపరిమితం అయింది. భారత బౌలర్లలో భువనేశ్వర్, అర్షదీప్‌సింగ్, జడేజా, ఆవేశ్‌ఖాన్‌చొరో వికెట్‌తీసారు. నిజాఖత్‌ని రవీంద్రజడేజా ఫస్ట్‌లోనే రనౌట్‌చేసాడు.




# హిట్‌మ్యాన్ ప్రపంచరికార్డ్

ఇంటర్నేషనల్ టి20ల్లో ఇప్పటికే అత్యధిక పరుగులుచేసిన బ్యాటర్‌గా రోహిత్‌శర్మ 3520 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. 2007నుంచి బుధవారం వరకూ 134 మ్యాచ్‌లు ఆడిన హిట్‌మ్యాన్ 139.84 స్ట్రైకరేట్‌తో 32.00 సగటుతో ఈ రికార్డుసాధించాడు. ఇందులో నాలుగు సెంచరీలు, 27 అర్ధశతకాలున్నాయి.

**దుబాయి:** భారత కెప్టెన్ రోహిత్‌శర్మ అంతర్జాతీయ టి20ల్లో అరుదైన రికార్డుసాధించాడు. ఆసియాకప్‌లోభాగంగా హాంకాంగ్‌తోజరిగిన మ్యాచ్‌లో 13 బంతుల్లోనే 21 పరుగులుచేసిన రోహిత్‌శర్మ అంతర్జాతీయ టి20ల్లో 3500 పరుగుల మార్క్‌ని అందుకున్న తొలిక్రికెటర్‌గా నిలిచాడు. 2007నుంచి అంతర్జాతీయ టి20లకు ప్రాచుర్యం లభించగా ఇప్పటివరకూ ఏక్రికెటర్ ఈమార్కు అందుకోలేదు. రోహిత్‌శర్మ తర్వాత అత్యధికపరుగులుచేసిన బ్యాటర్లుగా మార్టిన్ గప్తిల్ 3497, విరాట్‌కోహ్లీ 3402 టాప్ మూడుస్థానాల్లో ఉన్నారు. 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లో ఎంట్రీ ఇచ్చిన రోహిత్‌శర్మ 45 టెస్టుల్లో 3137 పరుగులు, 233 వన్డేల్లో 9376 పరుగులుచేసాడు. ఇందులో నాలుగు డబుల్‌సెంచరీలు ఉండగా 37 సెంచరీలు, 59 అర్ధశతకాలున్నాయి.




# కిశోర్‌కుమార్ బంగ్లాలో కోహ్లీ రెస్టారెంట్

**ముంబయి:** ఆసియాకప్ 2022లో బిజీగా ఉన్న టీమిండియా స్టార్ విరాట్‌కోహ్లీ త్వరలోనే రెస్టారెంట్ ఒకటి ప్రారంభిస్తున్నాడు. ముంబై ప్రాంతంలో బాలివుడ్ లెజెండరీ సింగర్‌కిశోర్‌కుమార్‌కు చెందిన భవనంలో ఈరెస్టారెంట్ ఏర్పాటుచేస్తున్నాడు. కిశోర్‌కుమార్‌కు చెందిన బంగ్లాలోని గౌరీకుంజ్‌పోర్షన్‌ను విరుష్క దంపతులు ఐదేళ్లపాటు లీజుకు తీసుకుంటున్నారు. విరాట్‌కోహ్లీ తన జెర్సీ నెంబర్18ను వన్8 కమ్యూన్‌పేరిట తన స్వస్థలం ఢిల్లీతోపాటు కోల్‌కత్తా, పూణెల్లో రెస్టోబార్స్ ఏర్పాటుచేసాడు. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో జుహు, ముంబై, కమింగ్‌సూన్ అంటూ హ్యాష్‌ట్యాగ్‌జతచేసాడు. రెస్టారెంట్ ఏర్పాటుకు సంబంధించి లీజు, ఇతర పనులను కోహ్లీ లీగల్ అతారిటీ సెల్ దగ్గరుండి పర్యవేక్షిస్తోంది. కోహ్లీప్రారంభించే రెస్టారెంట్‌పై మరింత అప్‌డేట్ ఇస్తామని చెపుతున్నాడు. వన్8 బ్రాండ్‌పేరిట ఇప్పటికే క్లాత్‌షూస్ ఆతిథ్యరంగాల్లో పెట్టుబడులు పెట్టి మంచి లాభాలు తీస్తున్నాడు. ఇటీవలే వ్రాంగ్ బ్రాండెడ్‌కంపెనీ క్లోతింగ్ యాక్సెసరీలపలు బ్రాండ్లలోకోహ్లీ పెట్టుబడులుపెట్టాడు. కిశోర్‌కుమార్ బంగ్లాలో రెస్టారెంట్‌ప్రారంభించాలన్న కోహ్లీ ఆలోచనను కొందరుప్రశంసించారు. ఇప్పటికే ఈ బంగ్లాకు ఐకానిక్ బంగ్లా అనిపేరుంది.
కిశోర్‌కుమార్ ఇక్కడి చెట్లకు పలుపేర్లుకూడా పెట్టానని ఆయనే స్వయంగా ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. ఆయన వాడిన వింటేజ్ కార్లు, వుస్తువులు ఇక్కడిమ్యూజియంలో ఉన్నాయి. ఆయన కుమారుడు అమిత్‌కుమార్ తన కుటుంబంతో ఇక్కడే ఉంటున్నాడు.



# మళ్లీ బెంచ్‌కే రిషబ్‌పంత్ పరిమితం!

**న్యూఢిల్లీ:** టీమిండియాయువకిశోరం రిషబ్‌పంత్ ఆసియాకప్ 2022 టోర్నీకి రెగ్యులర్ వికెట్‌కీపర్‌గా వచ్చినా జట్టు సమతూకంకోసం షినిషర్‌కోటాలో వెటరన్ వికెట్‌కీపర్ దినేశ్‌కార్తీక్‌కు మేనేజ్‌మెంట్ వరుస ఛాన్స్‌లు ఇస్తోంది. ఈకారణంతోనే పాక్‌తో మ్యాచ్‌కు పంత్‌ను పక్కనపెట్టినట్లు తేలింది. తర్వాత హాంకాంగ్‌మ్యాచ్‌కు ఛాన్స్ ఇచ్చినా ఆతడికి బ్యాటింగ్ అవకాశం రాలేదు. సూపర్‌ఫోర్‌దశ మ్యాచ్‌లకు ముందు హార్దిక్ పాండ్యా గాయాలబారిన పడకూడదనే లక్ష్యంతో హాంకాంగ్‌పై పంత్‌కు అవకాశం ఇచ్చిటన్లు జట్టుకెప్టెన్ రోహిత్‌వర్మ చెప్పాడు. ఈతరుణంలో సూపర్‌ఫోర్ మ్యాచ్‌లకు ముఖ్యంగా పాక్‌లాంటి జట్టుతో మళ్లీ తలపడాల్సి వేస్తే పంత్‌కు ఛాన్స్ ఇస్తారా లేక హార్ధిక్ ఎంట్రీతో ఆతడిని మళ్లీ బెంచ్‌కేపరిమితంచేస్తారా అన్న చర్చ ప్రస్తుతం దుబాయిక్రికెట్‌వర్గాల్లో ఎడతెగనిచర్చగా కొనసాగుతోంది. పంత్‌కు తప్పక ఛాన్స్ ఇవ్వాల్సిందేనని కొందరు వాదిస్తుంటే లేదు డికెను కొనసాగించడమే మంచిదని నెట్‌లో ఇలా పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. సూపర్‌ఫోర్‌లో టీమిండియా దెబ్బతిన్న దాయాది పాక్‌ను మరోసారి ఢీకొట్టాల్సి ఉంటుంది. బంగ్లాదేశ్, శ్రీలంకలాంటిజట్లకు షాకిచ్చిన ఆఫ్ఘనిస్తాన్‌తోకూడా తలపడాలి. ఈపరిస్థితుల్లో డీకెను పక్కనపెట్టి పంత్‌కకు ఛాన్స్ ఇచ్చే సాహసం టీమిండియా మేనేజ్‌మెంట్ చేయబోదని అంచనా. ఇద్దరినీ జట్టులోకి తీసుకుంటే బౌలింగ్‌పై ప్రభావం ఉంటుంది. దీనితో మరోసారి పంత్ బెంచ్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది.

# ఇర్ఫాన్‌పఠాన్ రికార్డు బ్రేక్‌చేసిన జడేజా

దుబాయి: భారత్ జట్టులో స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా అరుదైన ఘనత సాధించాడు. మాజీ పేసర్ ఇర్ఫాన్‌పఠాన్‌రికార్డుబ్రేక్‌చేసాడు. ఆసియాకప్ టోర్నీ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు. ప్రస్తుతం ఆసియాకప్ దుబాయ్‌లో హాంకాంగ్‌తో జరిగిన గ్రూప్ ఎ మ్యాచ్‌లో జడేజా ఈ రికార్డుసాధించాడు.



ఇర్ఫాన్‌పఠాన్ ఆసియాకప్ టోర్నీలో 22 వికెట్లు తీయగా జడేజా 23 వికెట్లు తీసి ఆతడిని దాటేశాడు. ఇకూపోతే జడేజా 2010లో తన తొలి ఆసియాకప్‌టోర్నీ ఆడాడు. ఆ ఎడిషన్‌లో నాలుగు వికెట్లు తీసాడు. 2012లో ఒక వికెట్, 2014 ఎడిషన్‌టోర్నమెంట్‌లో ఏడు వికెట్లుతీసాడు. ఆ తర్వాత 2016 ఎడిషన్‌లో టి20 ఫార్మాట్‌లోజరిగితే అక్కడ కూడా మూడు వికెట్లుతీసాడు. తర్వాత 2018 లో ఏడు వికెట్లుతీసాడు. ప్రస్తుతంజరుగుతున్న ఆసియాకప్‌లో ఆతను ఇప్పటివరకూ ఒక్క వికెట్‌తీసాడు. ఇక వన్డేఫార్మాట్‌లోపఠాన్ వికెట్లు ఎక్కువ ఉంటే జడేజా, వన్డే, టి20 ఫార్మాట్లలో ఆసియాకప్‌టోర్నీలో అత్యధిక వికెట్లు తీయడం గమనార్హం. శ్రీలంకకకు చెందినమత్తయ్య మురధరన్ 30వికెట్లతో ఫస్ట్‌ప్లేస్‌లో ఉన్నాడు. అదేదేశానికి చెందిన లసిత్ మలింగ 29, రెండోస్థానంలోను, అజంతా మెండిస్ 26 వికెట్లతో మూడోస్థానంలో ఉన్నారు. ఇక పాకిస్థాన్‌కు చెందిన సయీద్ అజ్మల్ 25వికెట్లతో నాలుగోస్థానంలో ఉన్నాడు. 2010నుంచి 2022వరకూ జరిగిన ఆరు ఆసియాకప్ టోర్నీల్లో జడేజా 23 వికెట్లు తీసి ఐదో స్థానంలో ఉన్నాడు. ఆసియాకప్‌లో టీమిండియా రెండోమ్యాచ్‌లోకూడా గెలిచిన సంగతి తెలిసిందే.

# సూర్యకుమార్‌కు కోహ్లీ వంగి వంగి సలామ్!

**దుబాయి:** ఆసియాకప్‌లో హాంకాంగ్ భారత్ జట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. సూర్యక్రీజులోకవచ్చే సమయానికి 13 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 94 పరుగులుచేసిన భారత్ 20 ఓవర్లు ముగిసేసమయానికి 192/2గా నిలిచింది. వస్తూనే రెండుఫోర్లతో తన లక్ష్యం చాటిన సూర్య 22 బంతుల్లోనే అర్ధసెంచరీ బాదాడు. చివరి ఓవర్లలో నాలుగుసిక్స్‌లు బాదాడు. దీనితోభారత్ భారీ స్కోరుసాధించింది డెత్ ఓవర్లలో కోహ్లీ, యాదవ్‌లుకలిసి 78 పరుగులు రాబట్టారు. సూర్యబ్యాటింగ్‌ను నాన్‌స్ట్రైకర్ ఎండ్‌నుంచి చూసిన కోహ్లీ ఆతడి ఆటతీరుకు ఫిదా అయ్యాడు. దీనితో ఆతడికి వంగి సలాంచేసాడు. ఇపుడు ఈఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఐపిఎల్ 2021లో మాత్రమే ఇలాంటి సంఘటన ఎదురయింది. ఆ తర్వాత మళ్లీ హాంకాంగ్‌జట్టుతో ఆసియాకప్‌లోనే జరిగింది. హాంకాంగ్‌పై కోహ్లీతోకలిసి 98 పరుగుల అజేయ భాగస్వామ్యం చేసాడు. 44 బంతుల్లో 55 పరగులుచేసిన కోహ్లీని డామినేట్‌చేసి సూర్య ఆడాడు. మంచి ఆట తీరుచూపిన క్రికెటర్లను అభినందించడంలోముందుండే కోహ్లీ సూర్యకు వంగి నమస్కరించాడు. అబ్బా ఏం ఆడాడూ అన్నట్లుగా కోహ్లీ అభినందించాడు మ్యాచ్ తర్వాత కోహ్లీ బౌడౌన్‌పై సూర్యకుమార్ స్పందించాడు.కోహ్లీతోకలిసి బ్యాటింగ్‌చేయడం ఎంతో ఆస్వాదించానని, ఇన్నింగ్స్ ముగిసాక అదే మాటకూడా చెప్పానన్నాడు. ఇద్దరం ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూ గేమ్‌ప్లాన్‌క్లియర్‌గా అమలుచేసామని, నావరకూ అనుభవం ఎంతోముఖ్యమని, కోహ్లీలా నేను ఎక్కువ టి20 మ్యాచ్‌లు కూడా ఆడలేదని, దీనితో ఆతడితో కలిసి ఆడటం ఎంతో సంతోషంగా ఉందన్నాడు.

# యూపిఐ పేమెంట్స్ రూ.10.73 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతోంది. ఈ టెక్నాలజీని ఉపయోగించి ప్రజల జీవన స్థితి గతుల్లో మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వాలు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాయి. దీనిలో భాగంగా ప్రజాధనం వృధాకాకుండా ఉండడానికి డిజిటల్ ఇండియా పేరిట ఓ క్యాంపెయిన్‌కు శ్రీకాం చుట్టింది. దీని ద్వారా దేశంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ధిని నేరుగా లబ్ధిదారుడి ఖాతాలో జమచేస్తుంది. ఈ పథకం విజయవంతం అవ్వడంతో పాటు, దీని ద్వారా ప్రతి రూపాయి పక్కదారి పట్టకుండా నేరుగా లబ్ధిదారుడికి చేరుతుంది. అయితే పక్కా ప్రణాళిక ప్రకారం చేయడం ద్వారానే ఈ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విజయవంతమైంది. ముందుగా దేశంలో ప్రతి ఒక్కరికి ప్రధాన మంత్రి జన్‌ధనన యోజన పేరుతో ఒక రూపాయి కూడా లేకుండా ఆధార్ కార్డుతో బ్యాంకు ఖాతా తెరిచే పథకానికి శ్రీకారం చుట్టింది. దీంతో దేశంలో బ్యాంకు ఖాతాలేని గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా బ్యాంకింగ్ రంగం సేవలకు దగ్గరయ్యారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పథకం విజయవంతమవ్వడానికి ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన ఒక కారణంగా చెప్పుకోవచ్చు. తర్వాత కీలకపాత్ర పోషించింది యునిఫైడ్ పేమెంట్స్ సర్వీసెస్ (యుపిఐ). 130 కోట్ల జనాభా ఉన్న భారత్‌లో ప్రభుత్వ పథకాల లబ్ధిని లబ్ధిదారుల ఖాతాల్లో క్షణాల్లో జమచేస్తుంటే 8 కోట్ల మంది జనాభా ఉన్న జర్మనీలో ఏదైనా ఒక పథకానికి సంబంధించిన లబ్ధిని డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా బదిలీ చేయడానికి 18 నెలల సమయం పడుతుంది. రోజుకు కేవలం లక్ష మందికి మాత్రమే ఈ పథకాన్ని చేరవేయగలుగుతున్నారు. లబ్ధిదారుల అకౌంట్ నంబర్‌ను గుర్తించి దీనిని వెరీఫై చేసుకోవడం వల్ల ఎంతో సమయం వృధా అవుతుంది. కానీ 130 కోట్ల మంది జనాభా ఉన్న భారత్‌లో విజయవంతమైన ఈ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పథకాన్ని ఎన్నో దేశాలు ఎడాప్ట్ చేసుకుంటున్నాయి. నగదు రహిత లావాదేవీల వైపు దేశం పయనిస్తోంది. ఈ విధానాన్ని భారత్ నుంచి ఇతర దేశాలు అలవాటుచేసుకుంటున్నాయి. డిజిటల్‌ఇండియా ద్వారా దేశ బ్యాంకింగ్ వ్యవస్థలో సమూలమార్పు రాగలిగాయి.

# భారత్ ఆర్థిక వృద్ధి 13.5%

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** భారత్ కొత్త ఆర్థిక సంవత్సరం ఆరంభంలోనే 13.5 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే సమయానికి జిడిపి 20.1గా నమోదైంది. అయితే గడచిన జనవరి నుంచి మార్చి త్రైమాసికంతో పోలిస్తే 4.1 శాతం మేర వృద్ధి చెందింది. అయితే ఆర్థికవేత్తలు, విశ్లేషకులు, భారతీయ రిజర్వ్ బ్యాంకు విస్తృతంగా అంచనా వేసిన దానికంటే వాస్తవ గణాంకాలు తక్కువగా నమోదయ్యాయి. దేశ జిడిపిపై అనేక సంస్థలు అందించిన అంచనాల గణాంకాలు ఇలా ఉన్నాయి. రేటింగ్ సంస్థ ఇక్రా వృద్ధిరేటును 13శాతంగా అంచనా వేసింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 15.7 శాతం, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 16.2శాతం, రాయిటర్స్ వార్తా సంస్థ 15.2శాతం, బ్లూమ్‌బెర్గ్ 15.3శాతంగా వృద్ధి ఉండవచ్చని గతంలో అంచనా వేశాయి. ఇదే క్రమంలో పొరుగున ఉన్న చైనా దేశం వృద్ధి కేవలం 0.4శాతంగా ఉంది. కరోనాతో అనేక రంగాలు కొంత నెమ్మదించాయి. అయితే మొదటి త్రైమాసికంలో ముఖ్యంగా సేవల రంగంలో డిమాండ్ పుంజుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. వినియోగం పెరుగుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ప్రజలు ఖర్చు చేసేందుకు బయటకు రావడం, దీనికి తోడు రానున్న మాసాల్లో పండుగులు ఉండడం కారణంగా డిమాండ్ మరింతగా ఊపందుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం దేశంలోని తయారీ రంగంలో వృద్ధి 4.8శాతానికి దిగజారడం ఆందోళన కలిగిస్తోంది. అంతేకాకుండా ఎగుమతుల కంటే దిగుమతులు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. మరోపక్క రూపాయి విలువ పడిపోవడం డాలర్ పుంజుకోవడం దిగుమతులకు మరింత ఖరీదుగా మారుస్తోంది. ఈ క్రమంలో రిజర్వ్ బ్యాంకు వద్ద విదేశీ నిల్వలు క్రమంగా తగ్గుతున్నాయి. జిడిపి మెరుగుపడడంతో రిజర్వ్ బ్యాంకు ద్రవ్యోల్బణ నియంత్రణపై దృష్టిపెట్టగలదు. ప్రస్తుతం దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ సంతృప్తికరమైన స్థాయి ఆరు శాతానికి ఎగువన కొనసాగుతోంది.




# వడ్డీరేట్లు పెంచిన ఐసిఐసిఐ బ్యాంకు

**ముంబై, సెప్టెంబరు 1:** ప్రైవేట్ రంగ బ్యాంకు ఐసిఐసిఐ బ్యాంకు మరోసారి తన ఖాతాదారులకు షాకిచ్చింది. రుణలపై వసూలు చేసే మార్జినల్ కాస్ట్ బేస్ట్ లెండింగ్ రేటు (ఎంసిఎల్ఆర్)ను 10 బేసిస్ పాయింట్లు పెంచింది. ఈ పెంపు వాహన, గృహఅన్ని రకాల రుణాలపై వర్తిస్తుంది. ఈ రేట్లు సెప్టెంబర్ 1 నుంచే అమల్లోకి వచ్చాయని బ్యాంకు తెలిపింది. తాజా వడ్డీరేట్ల సవరణలో రుణ గ్రహీతలపై ఇఎంఐపై భారం మరింత పెరగనుంది. తాజాగా పెంచిన పెంపుతో ఓవర్‌నైట్, ఒక నెల ఎంసిఎల్ఆర్ రేటును 7.65 శాతం నుంచి 7.75శాతానికి పెంచినట్లు బ్యాంకు వెబ్‌సైట్ తెలిపింది. దీని ప్రకారం మూడు నెలల కాల పరిమితి రుణాలపై 7.80శాతం గానూ, ఆరు నెలలకు 7.95 శాతంగా ఉండనుంది. ఇక వార్షికరుణాలపై ఎంసిఎల్ఆర్ రేటు 8.00 శాతంగా ఉంటుంది. ధరలు పెంచడం నాలుగు నెలల్లో వడ్డీరేట్లను పెంచడం ఇది నాలుగోసారి. ఇంతకుముందు జూన్, జులై, ఆగస్టులలో ధరలను సవరించింది. ఆగస్టులో బ్యాంకు తన రేట్లను 15బేసిస్ పాయింట్ల మేర పెంచింది. గతయేడాదిలో ఐసిఐసిఐబ్యాంకు వడ్డీరేట్లను రెండుసార్లు సవరించింది.



# కోకాకోలాకు కాంపాకోలా పోటీ

**ముంబై, సెప్టెంబరు 1:** వ్యాపార విస్తరణలో ముఖేష్ అంబానీ రోజురోజుకు దూసుకుపోతున్నారు. ఎందుకంటే రానున్న రోజుల్లో కోలా మార్కెట్లో ప్రవేశించేందుకు ముఖేష్ సిద్ధమవుతున్నారు. శీతాల పానీయాల బ్రాండ్ కాంపా ఒకప్పుడు దాని కాంపా కోలాతో మార్కెట్లో అగ్రస్థానంలో ఉంది. ఈ యేడాది అక్టోబర్లో ఇది మార్కెట్లోకి మళ్లీ తిరిగి రానుంది. ఎందుకంటే ఢిల్లీకి చెందిన ఫ్యూర్ డ్రింక్ గ్రూప్‌తో సుమారు రూ.22 కోట్లకు రిలయన్స్ ఈ బ్రాండ్‌నలు కొనుగోలు చేసింది. దీంతో 1977లో కోకాకోలా ఇండియా నుంచి వెళ్లిపోవడంతో ఆ కొరతను తీర్చిన కాంపా కోలా ఇప్పుడు మళ్లీ మార్కెట్లోకి వచ్చేందుకు సిద్ధమైంది. 1949లో కోకాకోలాను భారత శీతల పానీయాల మార్కెట్‌కు తీసుకొచ్చిన ఫ్యూర్ డ్రింక్స్ గ్రూప్, 1970లో కాంపా కోలాను ప్రారంభించింది. దీపావళికి దీన్ని భారత మార్కెట్లో తిరిగి లాంచ్ చేసేందుకు రిలయన్స్ సన్నాహాలు చేస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ తన ఎఫ్ఎంసిజి వ్యాపారాన్ని మరింతగా పెంచేందుకు ప్లాన్ చేస్తోంది. ఇందుకోసం రిలయన్స్ ఇండస్ట్రీస్ శీతల పానీయాల బ్రాండ్ కాంపా కోలాను కొనుగోలు చేసింది. బ్రాండ్ ఒకప్పుడు దాని కోతా వేరియంట్ కాంపా కోలాతో మార్కెట్ లీడర్‌గా ఉండేది. ఇప్పుడు రిలయన్స్ దానిని తిరిగి మార్కెట్లోకి తీసుకురావడం ద్వారా మళ్లీ మార్కెట్లో వాటాను హస్తగతం చేసుకోవాలని నిర్ణయించుకుంది. కాంపా కోలా రాకతో మార్కెట్లో పెద్ద మార్పులు రానున్నాయి. రిలయన్స్ ఇప్పుడు ఈ డీల్‌తో కోలా మార్కెట్లోని కోకా-కోలా, పెప్సీకోలకు పోటీ ఇవ్వనుంది. లెమన్, ఆరెంజ్, కోలా అనే మూడు ఫ్లేవర్లలో కాంపా కోలాను విడుదల చేసేందుకు రిలయన్స్ సన్నాహాలు చేస్తోంది.

# జిఎస్‌టి వసూళ్లు రూ.1.40 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశంలో వస్తు సేవల పన్ను వసూళ్లు జిఎస్‌టి మరోసారి రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఆగస్టు నెలకుగానూ రూ.1,42,612 కోట్లు వసూలైనట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. గతేడాదితో పోలిస్తే 28శాతం వృద్ధి నమోదు కాగా, జులై నెలతో పోలిస్తే 4శాతం వృద్ధి కనిపించింది. గతేడాది ఆగస్టులో జిఎస్‌టి వసూళ్లు రూ.1,12,020 కోట్లుగా నమోదయ్యాయి. జిఎస్‌టి వసూళ్లు రూ.1.40లక్షల కోట్లపైన నమోదు అవ్వడం వరుసగా ఇది ఆరోసారి కావడం విశేషం. ఆగస్టు నెల జిఎస్‌టి వసూళ్లలో రూ.24,710 కోట్లు సిజిఎస్‌టి కాగా, రూ.30,951 కోట్లు ఎస్‌జిఎస్‌టి రూపంలో వచ్చాయి. రూ.77,782 కోట్లు ఐజిఎస్‌టి రూపంలో వసూలు కాగా, సెస్సుల రూపంలో మరో రూ.10,168 కోట్లు సమకూరినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి ఐదు నెలల్లో రూ.7.46 లక్షల కోట్ల జిఎస్‌టి వసూలైంది. గతేడాది తొలి ఐదు నెలలతో పోలిస్తే ఈ మొత్తం 33శాతం అధికం. ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకుందని చెప్పడానికి ఈ అంకెలు నిదర్శనంగా కనిపిస్తున్నాయి. జిఎస్‌టి కౌన్సిల్ తీసుకున్న పలు చర్యలు, ఆర్థికవ్యవస్థ పుంజుకోవడం, భారీస్థాయిలో జిఎస్‌టి వసూళ్లకు దోహదం చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.




# డీజిల్, ఎటిఎఫ్ ఎగుమతులపై పెరిగిన టాక్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ఇంధన ఎగుమతులపై విధిస్తున్న 'విండ్‌ఫాల్ ప్రాఫిట్ టాక్స్'ను ప్రభుత్వం వరుసగా నాలుగోసారి సవరించింది. లీటరు డీజిల్‌పై ఎగుమతి పన్నును రూ.7 నుంచి రూ.13.5కు పెంచింది. విమాన ఇంధనం ఎటిఎఫ్ ఎగుమతిపై రూ.2 నుంచి రూ.9కి సవరించింది. దేశీయంగా ఉత్పత్తి చేస్తున్న ముడి చమురుపై విధిస్తున్న ప్రత్యేక పన్నును టన్నుపై రూ.13వేల నుంచి రూ.13,300కు పెంచింది. ఎగుమతులపై లాభాలు పెరిగిన కారణంగానే పన్నును సవరించామని ప్రభుత్వం తెలిపింది. అలాగే ఒపెక్ చమురు ఉత్పత్తి తగ్గించే అవకాశం ఉందన్న సంకేతాల నేపథ్యంలో అంతర్జాతీయంగా ధరలు పెరిగే అవకాశం ఉందని, అందుకే దేశీయ చమురు ఉత్పత్తిపై కూడా పన్నును పెంచామని తెలిపింది. అంతర్జాతీయంగా పెరిగిన ధరల కారణంగా చమురు శుద్ధి కంపెనీలు పొందుతున్న లాభాల నుంచి ఆదాయం సమకూర్చుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం జులై 1న తొలిసారి విండ్‌ఫాల్ ప్రాఫిట్ పన్నును ప్రవేశపెట్టింది. ఆ తర్వాత ధరలు దిగిరావడంతో ప్రతి 15 రోజుల కొకసారి సవరిస్తూ వస్తోంది. గురువారం ఉదయంనాటికి అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ చమురు బ్యారెల్ ధర 105 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



# వాణిజ్యం

## సెన్సెక్స్, నిఫ్టీలకు రోజంతా నష్టాలే

**ముంబై, సెప్టెంబరు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు సెప్టెంబరు నెలను భారీ నష్టాలతో మొదలుపెట్టాయి. అంతర్జాతీయ ప్రతికూల సంకేతాల మధ్య భారీగా క్షీణించిన సూచీలు రోజంతా అదే తీరును కనబరచాయి. దీంతో గురువారం సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను చవిచూశాయి. అయితే ఇన్వెస్టర్లలో వడ్డీరేట్ల పెంపు భయాలు, ద్రవ్యోల్బణం మార్కెట్లను వెంటాడుతూనే ఉన్నాయి. దీంతో ఐరోపా, ఆసియా ప్రాంతంలో తయారీ కార్యకలాపాలు నెమ్మదించాయన్న నివేదికలు జత కావడంతో ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లలో అమ్మకాలు జోరందుకున్నాయి. ఏప్రిల్-జులై త్రైమాసికంలో వృద్ధిరేటు 16.5శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేయగా, అది 13.5 శాతానికి పరిమితమైంది. మరోవైపు ప్రముఖ రేటింగ్స్ సంస్థ మూడీస్ ఈయేడాది భారత వృద్ధిరేటును 8.8శాతం నుంచి 7.7 శాతానికి సవరించింది. ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 58,522.57 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 770.48 పాయింట్లు క్షీణించి 58,766.59 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 216.50 పాయింట్లు నష్టపోయి 17,542.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.58 వద్ద నిలిచింది. బజాజ్ ఫిన్‌సర్వ్, ఏసియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, టిసిఎస్, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 90 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 112 |
| విత్ స్కిన్ | (with skin) | 162 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 185 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.